సాహితీ గతి గమనంపై వీక్షణం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

28-3-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 56 పేజీలు : 10+4 వెల : 6.50



విపక్షాల నిరసనలతో అట్టుడికిన ఉభయ సభలు 5లో

వడ్డీకాసులవాడికే కోట్లలో జరిమానా! 7లో







## తెలంగాణలోనా! మహారాష్ట్రలో ఉన్నామా?

### ఎటూ తేలక సమస్యల్లో మగ్గిపోతున్న 12 సరిహద్దు గ్రామాల ప్రజలు

### ఒకే నియోజకవర్గానికి ఇద్దరు ఎమ్మెల్యేలు

### ఒకే గ్రామ పంచాయతీకి ఇద్దరు సర్పంచ్‌లు

### పట్టించుకోని రెండు ప్రభుత్వాలు

### ఓట్లకోసం మాత్రం క్యూకడుతున్న నేతలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** రెండు రాష్ట్రాలను ఆనుకొని ఉన్న 12 సరిహద్దు గ్రామాలు. రెండు రాష్ట్రాల నిధులు కోట్ల రూపాయలు ఆ గ్రామాలకు వెచ్చించిన కనీసం కనెక్టివిటి దారి ఉండదు, ఆ గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు భూమిపై హక్కు ఉండదు, ఎన్నికలప్పుడు మాత్రం రెండు రాష్ట్రాల నాయకులు ఆ గ్రామాలకు చుట్టూ తిరుగుతూ ఓట్లేయించుకుంటారు. కానీ ఆ గ్రామాలకు స్వయం ప్రతిపత్తి ఉండదు, మాది మహారాష్ట్ర లేక తెలంగాణన అనే సందేహం ఇంకా ఆ ప్రజలను వెంటాడుతూనే ఉంది. ఈ సమస్యకు కారకులెవరు మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దు గ్రామాలు వివాదంతో నలిగిపోతున్న, ఆప్రాంతం ప్రజల స్థితిగతులపై అందిస్తున్న స్పెషల్ రిపోర్టు...

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కేరిమెరి మండల పరిధిలో ఈ 12 వివాదస్పద గ్రామాలు ఉన్నాయి. ఈ 12 గ్రామాలకు కలిపి రెండు ≫7



కవిత పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ

## 3 వారాలు వాయిదా

### లిక్కర్ స్కాంపై సిట్ వేయాలంటూ 'సుప్రీం'కు కవిత మరో పిటిషన్

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభ కోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ (ఇడి) తనను విచారించడాన్ని సవాల్ చేస్తూ బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి, సిఎం కెసిఆర్ తనయ కవిత సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ మూడు వారాలు వాయిదా పడింది. ఇప్పటికే ఈ పిటిషన్ ఒకసారి వాయిదా పడగా దీనిపై సోమవారం జరిగిన విచారణలో అటు కవిత తరపున, ఇటు ఇడి తరపున సుప్రీం కోర్టులో హోరా హోరీ వాదనలు జరిగాయి. కవిత తరపున వాదించిన సుప్రీం కోర్టు సీని ≫2



## ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయండి

### అనర్హత వేటుతో రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ నోటీసు

### రద్దుకానున్న ఇతర సదుపాయాలు

**న్యూఢిల్లీ, మార్చి 27:** లోక్‌సభ ఎంపీ సభ్యత్వంపై అనర్హత వేటు పడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి మరో షాక్ తగిలింది. ఆయన నివాసముంటున్న ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయాలని లోక్‌సభ హౌసింగ్ కమిటి నోటీస్ జారీ చేసింది. ఏప్రిల్ 22లోగా ఖాళీ చేసి వెళ్లిపోవాలని అందులో పేర్కొంది. ఎంపీగా అనర్హత వేటు పడినందున ప్రభుత్వ బంగ్లాలో ఉండేందుకు అర్హత లేదని స్పష్టం చేసింది. 2004 నుంచి లోక్‌సభకు ఎన్నికవుతున్న రాహుల్‌కు ఢిల్లీలోని తుగ్లక్‌మార్గ్‌లోని 12వ నెంబర్ బంగ్లాను కేటాయించారు. ఇటీవల రాహుల్‌కు ఓ కేసులో సూరత్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పు వెల్లడైన మరుసటి రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ జారీ చేసింది. రాహుల్ ఎంపీ సభ్యత్వాన్ని కోల్పోవడంతో ఆయనకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు, ఇతర ప్రయోజనాలు కూడా రద్దు కానున్నాయని తెలుస్తోంది.


దేశంలోని దొంగల ఇంటిపేర్లన్నీ మోడీనే ఉంటున్నాయెందుకు..? అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై గుజరాత్ బిజెపి ఎమ్మెల్యే ఒకరు పరువు నష్టం దావా వేశారు. సూరత్ కోర్టు రాహుల్‌ను దోషిగా తేల్చి రెండేళ్ల శిక్ష విధించింది. అయితే, తీర్పు వెలువడ్డ మరుసటి రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం పట్ల దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే ఆలోచనలో రాహుల్ ఉన్నట్లు సమాచారం. ఏప్రిల్ 22లోగా పై కోర్టులో రాహుల్‌కు అనుకూలంగా తీర్పు వస్తుందా..? లేదా..? అన్నది వేచి చూడాలి. ఈలోగా ఏదైనా అనూహ్య పరిణామం జరిగితే తప్ప, రాహుల్‌కు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయక తప్పని పరిస్థితి.

## అన్ని పార్టీల దృష్టి కర్ణాటక వైపే!

### అక్కడ గెలిస్తేనే తెలంగాణలో కాంగ్రెస్‌కు లైఫ్

### జెడిఎస్ గెలిస్తేనే బిఆర్‌ఎస్ విస్తరణకు చాన్స్

### అక్కడ నిలబెట్టుకుంటేనే ఇక్కడ బిజెపికి ఊపు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి27:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలు సమరానికి సిద్ధమవు తున్నాయి. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ తెలంగాణలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీల దృష్టి పెరుగు తోంది. అయితే అసెంబ్లీ ఎన్నిక లకు కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ ప్రకటించలేదు. ఈ ఏడాది మే నెలతో ప్రస్తుత శాసనసభ గడువు ముగియ నుంది. ఈ క్రమంలో ఏప్రిల్ మొదటి వారంలో అసెంబ్లీ ఎన్ని కల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండగా, మేలో పోలింగ్ జరిగే అవకాశం ఉంది. కర్ణాటకలో ఎన్నికలు దక్షిణ భారత్‌లో కీలకమైన రాజకీయ పరిణామాల అంశంగా మారింది. కర్ణాటకలో ఎన్నికల ఫలితాలు పొరుగునే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర ప్రభావం చూపనుంది. అందుకనే అక్కడి ఫలితాలు తమకు అను కూలంగా ఉండాలని కాంగ్రెస్ భావిస్తుండగా, ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని నిలబెట్టుకుంటే తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత సత్తా పెంచుకో వచ్చని ఆ పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. ఇక బిఆర్‌ఎస్ మాత్రం అక్కడ జనతాదళ్ ఎస్ అధికారం లోకి రావాలని కోరుకుంటోంది. జనతాదళ్ ఎస్‌తో కలిసి పొత్తులు పెట్టుకుని అక్కడ పలుచోట్ల పోటీచేసేందుకు బిఆర్‌ఎస్ వ్యూహంకూడా రూపొందించుకుంది. ఇటీవల బిఆర్‌ఎస్ ఆవిర్భావం రోజు హాజరైన జనతాదళ్ ఎస్ అగ్రనేత, మాజీ ముఖ్య ≫2



## 20లో 19 ఉత్తమ గ్రామాలు మన రాష్ట్రంలోనే


### ● గ్రామ పంచాయతీలకు రూ. 1300 కోట్ల బకాయిలు విడుదల ● గ్రూప్-1 పేపరు లీకేజితో మాకేం సంబంధం? ● హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్‌ను గెలిపిద్దాం : మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** 75 ఏండ్ల స్వతంత్ర భారత చరిత్రలో సిఎం కెసిఆర్ ప్రారంభించిన పల్లె ప్రగతి కార్యక్రమంతో దేశానికే ఆదర్శంగా, దిక్సూచిగా తెలంగాణ పల్లెలు వెలుగొందుతున్నాయని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ 8 యేండ్లలో తెలంగాణలో జరిగిన పనులు దేశంలో ఎక్కడ జరుగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో 20 ఉత్తమ గ్రామ పంచాయితీలను ప్రకటిస్తే అందులో 19 పంచాయతీలు మన రాష్ట్రానికి చెందినవి ఉండడం గర్వకారణమన్నారు. తెలంగాణలో ఉత్తమ గ్రామ పంచాయితీలు ఎక్కడున్నాయని ప్రశ్నిస్తే అంకాపూర్, గంగాదేవిపల్లె గ్రామాలే అనే సమాధానం వస్తుందని అన్నారు.

తెలంగాణలోని గ్రామ పంచాయితీలకు పల్లె ప్రగతి సిడిపి గ్రాంట్‌ల కింద కోటి రూపాయలలోపు ఉన్న బకాయిలు 1300 కోట్లను ఈ నెలాఖరులోగా విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణకు ఉపాధి హామీ పథకంలో రావాల్సిన 1200 కోట్ల రూపాయల బకాయిలను కేంద్రం రాకుండ చేస్తుందని ఆరోపించారు. ప్రధానమంత్రి మోడీ దోస్త్ అదానీకి దోచిపెడుతున్నాడని ఆరోపించారు. మూడు వేల రూపాయలకు దొరికే బొగ్గును కాదనుకుని పది రేట్లు ఎక్కువైన బొగ్గును విదేశాల నుంచి కొనాలని అన్ని రాష్ట్రాలకు తాఖీదులు జారీ చేశారని కెటిఆర్ మండిపడ్డారు. బొగ్గు విషయాన్ని ఉత్తరప్రదేశ్ సిఎం యోగిఆదిత్యానాథ్ కూడ వ్యతిరేకించారని తెలిపారు. మోడీ అదానీ కోసం ఎంతకైనా తెగించి ఆయన ఇచ్చే చందాల కోసం దిగజారుతున్నారని ఆరోపించారు. లాభాలు అదానీకి, చందాలు బిజెపికి, కష్టాలు మాత్రం మనకా అని ప్రశ్నించారు. మోడీ తన దోస్త్‌కోసం బొగ్గుతో పాటు విమానశ్రయాలను రాసిస్తున్నాడని విమర్శించారు. దొంగ డబ్బుతో బిజెపి ప్రభుత్వాలు కూల్చుతూ బిజెపిఒక్కటే బతికుండాలి అన్నిపార్టీలు నాశనంచేయలన్నాదే మోడీ ఆలోచనంటూ మంత్రి తీవ్ర స్థాయిలో ధ్వజమె ≫2

## ఏప్రిల్ 15నుంచి వెంకన్న దర్శన టిక్కెట్ల కోటాకు 'కోత'!

2లో






## 80 మంది చేతుల్లోకి ప్రశ్న పత్రాలు!

### రెండోరోజు కొనసాగిన నలుగురు నిందితుల విచారణ

### 100 మార్కులు దాటిన వారిపై కొనసాగుతున్న దర్యాప్తు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరిన్ని సంచలన విషయాలు వెలు గు చూడసాగాయి. ఈ స్కాంలో ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం 30 మందికి, గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్నా పత్రం 50 మందికి అమ్మినట్లు ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో రెండవసారి కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్న టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితా రామచంద్రన్ పిఎ ప్రవీణ్, సిస్టం అడ్మిని స్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్, వీరి ద్వారా ఏఈ పరీక్ష ప్రశ్న పత్రం పొంది పలువురికి అమ్మిన డాక్యా నాయక్, కేతావత్ రాజేశ్వర్ నాయక్‌లను సిట్ అధికారులు విచారిస్తున్నక్రమంలో ఈ విషయాలు వెలుగు చూసినట్లు తెలిసింది. ఈ నలుగురిని ఆదివారంనుంచి సిట్ అధికారులు విచారిస్తుండడం తెలిసిందే. వీరిని సోమవారం రెండవ రోజు విచారణ పూర్తయ్యింది. వీరిని మూడు రోజుల కస్టడీ ఇస్తూ నాంపల్లి ≫2

## అంతలోనే డిఎస్ వెనక్కి

### ఒక్క రోజులోనే కాంగ్రెస్‌కు మళ్లీ రాజీనామా

### శ్రీనివాస్ నివాసంలో రాజకీయ చిచ్చు

### రాజీనామాపై కుమారుల స్పందన

### డిఎస్‌కు రక్షణ కల్పించండి: నిరంజన్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి27:** కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరిన సీనియర్ నేత డి.శ్రీనివాస్ ఒక్క రోజులోనే ఆ పార్టీకి రాజీనామా చేశారు. తన కుమారుడు సంజయ్ కాంగ్రెస్‌లో చేరాడని, అతనితో కలసి గాంధీభవన్‌కి వెళ్లినట్లు ఆయన వివరించారు. అయితే తనకు కూడా పార్టీ కండువా కప్పిన నేతలు... కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రచారంచేశారని పేర్కొన్నారు. తనని వివాదాల్లోకి లాగవద్దని కోరారు. వయసు రీత్యా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్లు డిఎస్ తెలిపారు. కాంగ్రెస్‌లోచేరానని భావిస్తే రాజీనామా చేస్తున్నా అంటూ... పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు డిఎస్ లేఖ రాశారు. ఆ లేఖలో తన భార్య విజయలక్ష్మిని సాక్షిగా పేర్కొన్నారు. రాజకీయాల కోసం డిఎస్‌ను వాడుకోవద్దని విజయలక్ష్మి సూచించారు. ఆయనకు ఇప్పటికే ఒకసారి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందన్న ఆమె... ప్రశాంతంగా ఉండనివ్వాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె వీడియో విడుదల చేశారు. కాంగ్రెస్ వారికి చేతులు జోడించి దండం పెడుతున్నా, కాంగ్రెస్ వారు ఇటువైపు రావద్దని, డిఎస్‌ను కొంచెం ప్రశాంతంగా బతకనివ్వండి అని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన 24 గంటల్లోనే డిఎస్ వెనక్కు తగ్గుతూ ఒకవేళ నేను కాంగ్రెస్‌లో చేరినట్లు భావిస్తే రాజీనామా చేస్తానని పేర్కొంటూ లేఖ రాయడంపై చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారం డిఎస్ కుటుంబంలో వివాదాన్ని రాజేసింది. డిఎస్ పెద్ద కొడుకు సంజయ్... ధర్మపురి అర్వింద్‌పై ఆరోపణలు చేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది, ఈ లేఖ డిఎస్ రాసే అవకాశం లేదని దీని వెనుక అర్వింద్ హస్తం ఉందని ఆరోపించారు. తన తండ్రి డిఎస్ ఎపిసోడ్‌లో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన కుమారుడు బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ వివరణ ఇచ్చారు. తన తండ్రి పక్కా కాంగ్రెస్ వాది అని, తాను పక్కా బిజెపి వాదిని అని స్పష్టం చేశారు. 2018 నుంచి కాంగ్రెస్‌లో చేరతానని తన తండ్రి చెబుతున్నా ఎందుకు నేర్చుకోలేదని ఆయన ప్రశ్నించారు. తన తండ్రి డిఎస్ మాట్లాడలేని, మాట్లాడినా గుర్తుండని, నడవలేని పరిస్థితిలో ఉంటే పార్టీలో చేర్పించుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు. ధర్మపురి శ్రీనివాస్ ఆరోగ్యంపై సిటిన్యూరో సెంటర్ ఆసుపత్రి హెల్త్ బులిటెన్ విడుదల చేసింది. మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడని, కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత ఒత్తిడి అధికమై రాత్రి తిరిగి ఫిట్స్ కూడా వచ్చినట్లు ఆయన భార్య విజయలక్ష్మీ తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన భర్త డిఎస్‌లో రాజకీయాలు చేయడం సరికాదని ఆమె విజ్ఞప్తి చేశారు. మరోవైపు డిఎస్‌కు రక్షణ కల్పించాలని కాంగ్రెస్ నేత నిరంజన్ డిజిపిని కోరారు. డిఎస్ కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందని ఆయన ఆరోపించారు. వేధింపుల గురించి డిఎస్ స్వయంగా ప్రస్తావించారని ఆయన పేర్కొన్నారు.




సోమవారం న్యూఢిల్లీలో ప్రతిపక్ష ఎంపీల ధర్నాలో సోనియా గాంధీ

## ఏప్రిల్ 15నుంచి వెంకన్న దర్శన టిక్కెట్ల కోటాకు 'కోత'!

### సామాన్య భక్తులకు అధికప్రాధాన్యతకోసమేనన్న టిటిడి

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న వేసవిసెలవులు....కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తరలిరానున్న అశేషసంఖ్య భక్తులను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 15వతేదీ నుంచి జులై 15వరకు మూడునెలలు అన్ని రకాల దర్శన టిక్కెట్ల సంఖ్యను కుదించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. వేసవిసెలవుల్లో దేశవిదేశాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందనేది టిటిడి పెద్దల అభిప్రాయం. ఇప్పటికే కోవిడ్ పూర్తిగా నిర్వీర్యం కావడంతో గత ఏడాది ఏప్రిల్ నుంచి అశేషసంఖ్యలో తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ రద్దీని ముందుగానే అంచనావేస్తున్న టిటిడి అధికారులు ఈ ఏడాది వేసవిసెలవులు మొదలయ్యే ఏప్రిల్ 15నుంచి జులై 15వరకు సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యతకల్పించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా సిఫార్సులేఖలపై జారీచేస్తున్న విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్, పర్యాటకశాఖకు ఇస్తున్న ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, వర్చువల్ సేవలు, ఆన్‌లైన్‌లో,సిఫార్సులపై ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లునుకూడా తగ్గించే దిశగా టిటిడి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 15వతేదీ తిరుమలలో జరగనున్న టిటిడి పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుని అమలుచేస్తామని సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. భక్తుల సూచనలు పరిగణనలోనికి తీసుకుని ఏప్రిల్ 1నుంచి దివ్యదర్శనమ్ టోకెన్లు జారీచేస్తామని , వేసవిసెలవుల్లో సామాన్యభక్తులకు త్వరగా, సంతృప్తికరంగా వెంకన్న దర్శనమ్ కల్పించేందుకు అన్ని రకాల సిఫార్సులకోటా తగ్గిస్తామన్నారు. విఐపిలు కూడా రానున్న మూడునెలలు సిఫార్సులేఖలను తగ్గించాలని కోరారు. దీనివల్ల సామాన్యభక్తులు వెంకన్న దర్శనం కోసం ఎక్కువసమయం వేచివుండకుండా త్వరితగతిన దర్శనం కల్పించడానికి అవకాశం కలుగుతుందన్నారు. తిరుమలలో వసతి కల్పనకు సంబంధించి 7,500 గదులు ఉన్నాయని, ముఖగుర్తింపు సాంకేతికత ఆధారంగా గదులు కేటాయింపు జరుగుతుండటంతో 85శాతం గదులు సామాన్యభక్తులకు కేటాయిస్తున్నామన్నారు. తిరుమలలో భక్తులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. వేసవిసెలవుల్లో భక్తుల రద్దీకి తగ్గట్లు సేవలందించేందుకు మరింతమందిఎక్కువగా శ్రీవారిసేవకుల సహాయం అందుకుంటామన్నారు. భక్తులకు అదనపు లడ్డూలు సిద్ధం చేస్తామన్నారు. వేసవిసెలవుల్లో ఇబ్బందులు లేకుండా సామాన్యభక్తులదర్శనాలకు ప్రాధాన్యతనిస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి , ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, విజిఒ బాలిరెడ్డి, ఏసిఆర్ఒ నీలిమా,కేటరింగ్ అధికారి జిఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు.

# మన రాష్ట్రంలోనే

>> త్తారు. గ్రూప్ వన్ పేపర్ లీకేజీలో తాము ఉన్నామని వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. పేపర్ లీకేజీపై బండి సంజయ్, రేవంత్ రెడ్డిలు కారుకూతలు కూస్తున్నారని జగిత్యాల జిల్లాలోనే ఒక్కరే వంద మార్కులు వచ్చిన వారున్నారని తెలిపారు. మల్యాల మండలంలో వంద మందికి వంద మార్కులు వచ్చాయని రేవంత్ రెడ్డి అన్నారని అక్కడ 35 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారని జిల్లాలోనే వంద మార్కులు వచ్చిన వారు ఒక్కరే ఉన్నారని కెటిఆర్ తెలిపారు. పనికి మాలిన మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి తాను చెప్పింది వాస్తవం కాదని రుజువు చేసే దమ్ముందా అంటూ ప్రశ్నించారు. తాను చెప్పేది అధికారిక లెక్కలని తిరుపతి సొంత గ్రామంలో పరీక్ష రాసిన ముగ్గురు క్వాలిఫై కాలేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎనిమిది ఏండ్లలో 13 పేపర్లు లీకయ్యాయని అక్కడ మంత్రులు, అధికారులు రాజీనామ చేశారా...? ఇక్కడ సంబంధం లేకున్నా ఎలా రాజీనామా చేయమంటారని ప్రతిపక్ష నాయకులపై మంత్రి విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌లు జీవితంలో ఒక్క పరీక్ష అయినా రాశారా అని ప్రశ్నించారు. సిఎంను పట్టుకుని బండి సంజయ్ బ్రోకర్ అంటున్నారని నేను కూడ ప్రధానమంత్రి మోడీని బ్రోకర్ అని అనలేనా...నాకు సంస్కారం ఉందన్నారు. తెలంగాణలో ఆర్థిక రంగంలో దళితుల పాత్ర పెరగాలని, దళితుల్లో కూడ సమర్థత ఉన్న సోదరులు చాల మంది ఉన్నారన్నారు. దళిత బందులో 10 లక్షలు ఇస్తే దాన్ని పదింతలు చేసే సత్తా ఉండాలన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిరిసిల్లకు నాలుగు సంవత్సరాలలో బండి సంజయ్ ఏం చేశాడో తెలపాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. తాను నేతన్నలకు వేల కోట్ల బతుకమ్మ చీరల ఆర్డర్లు, అపెరల్ పార్క్ ఏర్పాటు, వర్కర్ టూ ఓనర్ పథకం తెచ్చామని కెటిఆర్ అన్నారు. ఈ సారి నవంబర్, డిసెంబర్‌లో కానీ ఎప్పుడు ఎన్నికలు జరిగినా కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా గెలిపించడమే మన లక్ష్యమని కెటిఆర్ పిలుపునిచ్చారు. దక్షిణ భారతదేశంలో ఏ నాయకుడు కూడ సాధించని ఒక రికార్డ్ సిఎంగా కెసిఆర్ మూడోసారి ఢంకా బజాయించి 100 స్థానాలకు మించి రావాలన్నారు. ఎన్‌టిఆర్, జయలలిత, చంద్రబాబునాయుడులు ముఖ్యమంత్రిగా పని చేశారని కానీ వరుసగా మూడు సార్లు గెలిచిన సిఎంలు లేరని ఈసారి ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిఎంగా కెసిఆర్ గెలిచి చరిత్ర సృష్టించనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, చెన్నమనేని రమేష్‌బాబు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ ఎమ్మెల్సీ రమణ, బసవరాజు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## దర్యాప్తు ఇంకా ఎంతకాలం?

### వివేకా హత్యకేసులో సిబిఐని ప్రశ్నించిన 'సుప్రీం'

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త ప్రతినిధి:**మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకేసులో భారత అత్యున్నత న్యాయస్థానం సిబిఐపై అసహనం వ్యక్తం చేసింది. కేసును ఎంత కాలం దర్యాప్తు చేస్తారంటూ సిబిఐని ప్రశ్నించింది.మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో దర్యాప్తు అధికారిని మార్చాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.ఈ హత్య కేసులో ఏ5 నిందితునిగా ఉన్న శివశంకర్‌రెడ్డి భార్య తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ విచారణను చేపట్టింది.తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై గత విచారణ సందర్భంలో దర్యాప్తు పురోగతిపై సీల్డ్ కవర్‌లో నివేదిక అందించాలని సీబీఐని ధర్మాసనం ఆదేశించింది.ఈ క్రమంలో సీబీఐ ఈ కేసును విచారణ చేపట్టింది.సీబిఐ దర్యాప్తు తీరు చాలా అభ్యంతరకరంగా మారిందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. హత్యకు గల ప్రధాన కారణాలు,ఉద్దేశాలు ముందు సిబిఐ బయట పెట్టాలని ఆదేశించింది.ఎన్నాళ్ళు నుంచి విచారిస్తున్నారు.హత్యకు కారణాలు గురించి ఏమీ తెలుసుకున్నారో వెల్లడించండని ప్రశ్నించింది.ఈ కేసులో సిబిఐ దర్యాప్తు అధికారి ఎంచేస్తున్నారు.ఆయనను వెంటనే మార్చండి.ఇంకో అధికారిని నియమించండంటూ ఆదేశించండి.కాదు ఇప్పుడున్న అధికారినే విచారణ అధికారిగా కొనసాగించాలనుకుంటే అలానే చేయండి,కేసు దర్యాప్తు ఎందుకు జాప్యం అవుతుందో వెల్లడించాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఈ కేసులో సిబిఐ డైరెక్టర్ నుంచి ఒక కీలక నిర్ణయం తీసుకోవాలని కోరింది.సీబీఐ దాఖలు చేసిన సీల్డ్ కవర్ నివేదిక ఆసాంతం చదివామని ధర్మాసనం పేర్కొంది. కేసు అంతా రిపోర్టులో రాజకీయ శత్రుత్వంతో జరిగిందని రాసారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.మేరిట్స్ మీద ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వడం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ కేసు విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.



సోమవారం పశ్చిమబెంగాల్‌లో నేతాజీ భవన్‌ను సందర్శించిన రాష్ట్రపతి ముర్ము

## ప్రశ్న పత్రాలు!

>> కోర్టు శనివారం నాడు ఉత్తర్వులు ఇవ్వడం తెలిసిందే. నలు గురు నిందితులను ఆదివారం నాడు ఎనిమిది గంటలపాటు విచారించగా సోమవారం కూడా దాదాపు అన్ని గంటలే విచారించి అనేక అంశాలపై సమాచారం రాబట్టారు. వీరిని విచారించిన క్రమంలోనే ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీలో మహబూబ్‌నగర్‌కు చెందిన రాజేందర్‌ను ఆదివారం నాడు అరెస్టు చేసిన సిట్ అధికారులు అతన్ని సోమవారం నాడు రిమాండుకు తరలించారు. కాగా రాజేందర్ అరెస్టు తరువాత మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మరికొందరు ఏఈ పరీక్షలతో పాటు గ్రూప్ వ న్ ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్నా పత్రాలను అక్రమంగా పొంది, వీటి ఆధారంగా పరీక్షలు రాసి మంచి మార్కులు పొందినట్లు సిట్ అధికారులు గుర్తించారని సమాచారం. మొ దట తాము కేవలం ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రాన్నే ఇద్దరికే లీక్ చేశామని నమ్మబలికిన రాజశేఖర్, ప్రవీణ్, రేణుక, ఆమె భర్త డాక్యా నాయక్‌లు ఆ తరువాత పోలీసుల వి చారణలో తాము ఒక్క ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రమే కాకుండా గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షా ప్రశ్నా పత్రం కూడా అక్రమంగా సేకరించి వాటిని తమకు తెలిసిన అనేక మం దికి అమ్ముకున్నట్లు చెప్పడంతో సిట్ అధికారులు విస్తుపోయారు. ఈ క్రమంలో మొదట ఆరు రోజుల పాటు తొమ్మిది మంది నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారి ంచగా ఆ తరువాత రాజశేఖర్, ప్రవీణ్, డాక్యానాయక్, రాజేశ్వర్ నాయక్‌లను మాత్రమే కస్టడీకి తీసుకున్నారు. తాజాగా నలుగురిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తుండగా అనేక కొత్తవిషయాలు వెలుగుచూడ సాగాయి. ఈ నేపథ్యంలోనే ఏఈ పరీక్షా ప్రశ్నా పత్రం ఇద్దరికి అమ్మినట్లుగా నిందితులు మొదట చెప్పిన విషయం అబద్ధమని తేలింది. తాజాగా వెలుగుచూసిన సమాచారం ప్రకారం ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం 30 మందికి పైగా వీరు అమ్మినట్లుగా సిట్ అధికారులు భావిస్తున్నారు. ఇందులో మొదట ఇద్దరు అరెస్టవగా తాజాగా మరో ఇద్దరు దొరికిపోయారు.కాగా ఇదే సమయంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని కూడా రాజశేఖర్, ప్రవీణ్‌లు 50 మంది వరకు అమ్మి వుంటారని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఓవైపు గ్రూప్ 1 ప్రి లిమ్స్‌లో వంద మార్కులు దాటిన వారిని సిట్ అధికారులు విచారించసాగారు. గ్రూప్ 1 ప్రి లిమ్స్‌లో వంద మార్కులు దాటిన అభ్యర్థులను వరుసగా సిట్ అధికారు లు విచారిస్తున్నారు. ఇప్పటి వరకు 60 మందిని విచారించిన సిట్ అధికారులు మరికొందరిని వారం రోజుల పాటు విచారించనున్నారు. వంద మార్కులు దాటిన అందరికి విచారించడం కష్టం అయినందున, అనుమానంగా వున్న వారిని ప్రవీణ్, రాజశేఖర్, రేణుక, డాక్యా నాయక్‌లతో మంతనాలు జరిపినట్లుగా అనుమానం వున్న వా రిని, వారి సెల్ నంబర్లలో వున్న వారిని సిట్ అధికారులు ఎంచుకుని విచారించసాగారు. కాగా టిఎస్‌పిఎస్‌సిలో పనిచేస్తూ గ్రూప్ 1 ప్రిలిమ్స్ రాసిన 20 మందిలో 12 మంది క్వాలిఫై అవడం తెలిసిందే. వీరందరికి వంద మార్కులకు పైగానే రావడం గమనార్హం.

ఇందులో సెక్షన్ ఆఫీసర్‌గా వున్న షమీం, డాటా ఎంట్రీ ఆపరేటర్ గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రమేష్, ఇక్కడ గతంలో పనిచేసి మానేసిన సురేష్‌లు ఈ స్కాంలో నిందితులుగా తేలడంతో సిట్ అధికారులు అరెస్టు చేశారు. మిగతా తొమ్మిదిమంది పాత్రమే విచారించ సాగారు. ఇదే సమయంలో వీరి ద్వారా గ్రూప్ 1 ప్రిలిమ్స్ ప్రశ్న పత్రం మరికొందరికి చేరి వుండ వచ్చని సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై నాంపల్లి కోర్టులో సోమవారం జరిగిన విచారణ మంగళవారానికి వాయిదా పడింది. ఒకవేళ ఈ ముగ్గురిని కస్టడీకి ఇచ్చే విషయమై నాంపల్లి కోర్టు తీర్పు ఇచ్చిన పక్షంలో బుధవారం నుంచి వీరిని సిట్ అధికారులు విచారించే వీలుంది. అయితే ఇదే సమయంలో ప్రస్తుతం సిట్‌కస్టడీలో వున్న రాజశేఖర్, ప్రవీణ్, డాక్యానాయక్, రాజేశ్వర్ నాయక్‌లను మంగళవారం సాయంత్రం చంచల్ గూడ జైలుకు తరలించాల్సి వుంటుంది. వీరి కస్టడీ గడువుమంగళవారంతో ముగియనుండడంతో వీరితో పాటు షమీం, రమేష్, సురేష్‌లను ఏకకాలంలో విచారించాలన్న సిట్ అధికారుల ఆలోచర కార్య రూపం దాల్చే అవకాశం కనిపించడం లేదు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:27/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 925118
2nd Prize Rs.7000/- 27125
3rd Prize Rs.3500/-
18818 29506 42229 44503 47484
59212 69448 75319 89862 92546
4th Prize Rs.200/-
1352 2088 3260 3336 4500 6288 7242
7477 8385 9101
5th Prize Rs.100/-
0387 1309 3928 3956 4266 5362 7064
7640 8209 9209
6th Prize Rs.50/-
0014 1647 3559 4792 6168 7286 8871
0104 1659 3579 4828 6226 7455 8949
0113 1751 3611 4837 6254 7520 8990
0138 1808 3767 4900 6320 7602 9308
0254 2090 3912 4957 6363 7709 9463
0255 2177 3943 5035 6430 7781 9479
0279 2260 3955 5131 6532 8014 9507
0284 2836 4024 5157 6644 8185 9795
0302 2920 4179 5346 6771 8280 9842
0360 2962 4388 5498 6873 8436 9930
0726 2998 4517 5520 6906 8473
0940 3346 4640 5566 7005 8491
1130 3480 4657 5763 7021 8602
1250 3484 4720 5764 7129 8831
1504 3507 4752 5939 7168 8868

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 726529
2nd Prize Rs.7000/- 34792
3rd Prize Rs.3500/-
08946 10067 20573 35545 51161
52135 58833 61256 77040 80811
4th Prize Rs.200/-
0574 1601 1865 3247 3340 6972 7042
7265 9233 9723
5th Prize Rs.100/-
0725 0870 0899 1362 3094 5331 5465
6856 8605 9730
6th Prize Rs.50/-
0006 1640 3183 4983 6328 7382 9424
0070 1645 3208 5125 6338 7401 9485
0105 1715 3322 5141 6383 7443 9560
0188 1885 3396 5264 6486 7578 9700
0330 1992 3501 5349 6501 7853 9721
0348 2111 3670 5627 6534 7977 9722
0549 2480 3875 5750 6660 8229 9799
0754 2517 3892 5857 6757 8278 9869
0785 2802 4007 5863 6834 8316 9963
0893 2884 4024 5953 6896 8432 9977
0955 2953 4107 6051 6912 8560
1053 2974 4169 6115 7056 8750
1337 3026 4597 6146 7127 8883
1591 3043 4738 6162 7177 8985
1594 3057 4776 6295 7213 9091

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:27/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 213247
2nd Prize Rs.7000/- 70125
3rd Prize Rs.3500/-
02480 08159 17013 38621 51528
67133 68033 73460 75356 80738
4th Prize Rs.200/-
1175 1182 1702 3829 3900 4035 5045
5168 5790 8498
5th Prize Rs.100/-
0173 1689 2627 3749 4868 7237 8256
8681 8723 8938
6th Prize Rs.50/-
0161 1692 2778 3704 5473 6813 8829
0359 1696 2817 3727 5521 7050 8892
0480 1801 2871 3754 5531 7369 8978
0497 1868 3025 3780 5669 7435 9112
0539 1887 3179 4073 5696 7573 9116
0611 1906 3225 4202 5714 7768 9117
0661 1913 3228 4314 5800 7789 9446
0716 2002 3230 4548 5815 7812 9776
0732 2006 3312 4664 6075 8049 9837
0788 2284 3422 4673 6188 8499 9947
0875 2314 3446 4965 6192 8540
1025 2343 3544 5153 6481 8666
1139 2576 3627 5200 6717 8731
1242 2603 3630 5227 6792 8798
1378 2714 3674 5426 6808 8824

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 578964
2nd Prize Rs.7000/- 69847
3rd Prize Rs.3500/-
10145 14517 24739 45662 48615
56954 58425 59235 87853 94632
4th Prize Rs.200/-
1583 2091 2350 2419 5650 6237 6630
6824 9699 9719
5th Prize Rs.100/-
0096 0593 0832 3130 3600 3829 5596
7907 8101 9182
6th Prize Rs.50/-
0051 1393 2604 4874 6526 7870 9121
0108 1711 2632 5507 6585 7905 9189
0138 1853 2849 5549 6781 8088 9295
0202 1854 2944 5666 6834 8148 9509
0350 1957 3393 5745 6869 8178 9553
0370 2049 3606 5755 6981 8198 9583
0401 2093 3804 5817 7025 8254 9629
0402 2193 3873 5849 7038 8260 9640
0406 2214 4080 5873 7107 8548 9647
0817 2294 4171 5927 7316 8653 9995
0835 2306 4229 6004 7399 8723
0999 2428 4684 6163 7717 8797
1154 2491 4751 6248 7811 8893
1155 2529 4756 6265 7815 9034
1205 2543 4837 6384 7855 9100

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:27/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 664395
2nd Prize Rs.7000/- 11470
3rd Prize Rs.3500/-
03244 17759 36865 57579 58688
60639 67701 72465 82590 86069
4th Prize Rs.200/-
2480 2601 3163 4393 5534 5739 6792
7161 7303 7747
5th Prize Rs.100/-
0331 3154 3866 5084 6968 7328 8830
8840 9070 9806
6th Prize Rs.50/-
0014 1616 3104 4058 5580 7447 9218
0044 1662 3120 4081 5617 7728 9388
0064 1696 3234 4101 5764 7830 9423
0091 1872 3264 4257 5906 7883 9534
0113 1933 3273 4335 6010 7954 9554
0138 1959 3315 4456 6019 8325 9618
0277 2109 3397 4722 6086 8459 9624
0439 2111 3548 4812 6330 8568 9639
0459 2244 3618 4851 6524 8581 9785
0663 2353 3694 5034 6706 8648 9894
0670 2404 3776 5173 6730 8816
0865 2502 3803 5437 6764 8918
0868 2600 3889 5456 7243 8968
1013 2948 4023 5462 7266 9008
1200 3101 4050 5496 7402 9091

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 512986
2nd Prize Rs.7000/- 91990
3rd Prize Rs.3500/-
01923 18804 20395 20872 37575
42994 44693 66453 93707 95035
4th Prize Rs.200/-
2057 2136 3483 3612 3930 4287 7452
7533 7583 7833
5th Prize Rs.100/-
1337 1495 3857 4129 4453 6869 6903
7772 9121 9136
6th Prize Rs.50/-
0021 1319 2910 5058 6671 7863 9192
0111 1595 3176 5151 6688 7888 9285
0131 1633 3213 5215 6819 7974 9397
0173 1667 3412 5328 6870 8048 9431
0235 1693 3477 5353 6904 8118 9449
0236 1713 3913 5549 6991 8179 9452
0248 2010 4122 5564 7051 8279 9499
0303 2085 4139 5649 7054 8726 9691
0325 2132 4231 5687 7080 8727 9807
0333 2453 4434 5781 7127 8802 9909
0412 2498 4490 5960 7183 8821
0891 2678 4575 6018 7266 8853
0946 2733 4807 6174 7297 9110
1039 2751 4810 6297 7629 9179
1219 2908 5043 6327 7745 9181

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:27/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 223157
2nd Prize Rs.7000/- 49822
3rd Prize Rs.3500/-
16843 18945 20259 31454 41199
48001 51823 92484 93123 99060
4th Prize Rs.200/-
0209 1894 2518 4636 5398 6005 6935
7640 9373 9587
5th Prize Rs.100/-
1346 1533 1877 3205 6566 6931 7487
7934 9265 9789
6th Prize Rs.50/-
0344 1408 2930 4532 5376 8010 9013
0391 1515 3138 4671 5469 8066 9241
0418 1536 3606 4906 5711 8090 9286
0680 1696 3622 4930 5879 8202 9308
0711 1861 3725 4956 5884 8355 9537
0730 1881 3763 5039 5982 8356 9543
0745 1943 3796 5046 6010 8406 9569
0747 1966 3952 5091 6361 8455 9708
0956 2021 4032 5105 6526 8494 9787
0961 2217 4041 5116 6552 8593 9868
1020 2514 4118 5181 6586 8606
1073 2724 4150 5202 6856 8685
1221 2767 4233 5229 7040 8955
1304 2773 4325 5266 7757 8957
1336 2880 4516 5277 8009 8958

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 437582
2nd Prize Rs.7000/- 07730
3rd Prize Rs.3500/-
05833 07550 27319 29302 32188
50980 52728 56017 63914 84771
4th Prize Rs.200/-
1854 2124 3988 3997 4505 4830 4861
7748 7942 9207
5th Prize Rs.100/-
0196 1337 2426 2901 3065 3377 3523
7673 9372 9898
6th Prize Rs.50/-
0344 1758 2956 3928 5654 7452 9275
0381 1761 2996 4302 5665 7461 9291
0498 1836 3067 4303 5821 7488 9399
0683 1877 3112 4317 6213 7515 9435
0800 1906 3390 4342 6326 7692 9464
0820 1953 3432 4372 6370 8481 9532
0839 2102 3492 4532 6419 8585 9626
0859 2104 3625 4562 6485 8587 9807
0925 2327 3684 4594 6560 8670 9867
1103 2334 3722 4671 6661 8826 9913
1152 2449 3737 5027 6937 8883
1301 2477 3773 5235 6954 8910
1320 2541 3865 5273 7067 8958
1573 2794 3885 5339 7098 8988
1682 2830 3897 5448 7162 9106

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:27/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 375914
2nd Prize Rs.7000/- 37587
3rd Prize Rs.3500/-
09154 24698 47528 47622 56767
60328 67718 77590 78532 95418
4th Prize Rs.200/-
4245 4470 5707 6388 6515 7309 7828
7956 9139 9683
5th Prize Rs.100/-
1759 1767 3383 3444 4550 5553 5633
6813 8108 9953
6th Prize Rs.50/-
0030 0977 3361 4743 6211 7412 9065
0097 1037 3516 5002 6324 7467 9142
0113 1125 3570 5286 6325 7565 9224
0223 1131 3647 5417 6423 7709 9283
0265 1959 3721 5587 6505 7889 9359
0327 2048 3804 5670 6657 8095 9376
0401 2354 3837 5671 6685 8131 9435
0435 2395 3892 5700 6720 8432 9688
0466 2746 3990 5846 6915 8555 9909
0513 2795 3999 5937 7060 8649 9934
0526 2800 4063 5954 7074 8699
0536 2817 4076 5957 7151 8807
0607 2842 4268 5965 7208 8848
0672 3063 4359 6088 7238 8886
0871 3282 4495 6152 7345 8932

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 968593
2nd Prize Rs.7000/- 46735
3rd Prize Rs.3500/-
00791 14862 21862 29702 35567
41676 82719 90219 92775 96857
4th Prize Rs.200/-
0651 2761 4101 4276 4439 8160 9068
9422 9539 9569
5th Prize Rs.100/-
0382 0805 0918 1416 4518 5820 7145
7209 7808 7860
6th Prize Rs.50/-
0019 1219 2368 3771 5475 6984 9024
0030 1302 2400 3803 5503 7005 9034
0033 1311 2431 3891 5524 7190 9043
0149 1315 2474 3965 5939 7351 9081
0153 1393 2574 4115 5969 7584 9263
0249 1406 2661 4142 6085 7612 9691
0270 1717 2832 4262 6178 7657 9700
0430 1817 2833 4843 6391 7836 9756
0456 1845 2967 4857 6409 7926 9872
0547 1965 3112 5126 6558 7930 9957
0686 2000 3152 5220 6567 8063
0711 2009 3339 5276 6652 8141
0736 2125 3472 5305 6672 8641
0828 2150 3516 5317 6674 8725
0879 2338 3647 5324 6909 9017

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:27/03/23

DAY - SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 126542
2nd Prize Rs.7000/- 17594
3rd Prize Rs.3500/-
18509 25567 28564 39675 47290
59375 74938 85742 90453 97323
4th Prize Rs.200/-
0068 0237 1392 1599 4238 4555 4580
5055 5374 9107
5th Prize Rs.100/-
0060 1670 2326 4342 6461 6551 7920
8710 9678 9875
6th Prize Rs.50/-
0009 1528 3003 4922 6083 7535 8782
0028 1643 3036 5068 6090 7536 8852
0057 2012 3056 5223 6356 7797 8953
0106 2021 3109 5289 6479 7907 9054
0403 2064 3200 5295 6502 7919 9144
0503 2310 3511 5300 6531 7921 9269
0589 2322 3590 5522 6673 7993 9279
0659 2379 3976 5536 6819 8110 9603
0883 2446 4304 5559 6821 8127 9736
0898 2737 4400 5598 6881 8160 9741
0976 2780 4438 5687 7070 8473
0994 2825 4443 5772 7273 8495
1005 2880 4520 5800 7413 8558
1173 2934 4587 5943 7471 8682
1433 2964 4813 5961 7521 8737

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 745845
2nd Prize Rs.7000/- 59632
3rd Prize Rs.3500/-
12247 14684 24783 35063 35478
58341 63280 73509 84342 96361
4th Prize Rs.200/-
1566 1715 4899 5804 6256 7166 7271
7731 8320 9471
5th Prize Rs.100/-
0104 0808 2465 2723 3922 5079 6884
8539 8970 9162
6th Prize Rs.50/-
0008 1160 2940 3651 5750 7434 8470
0268 1261 2983 3683 5842 7463 8623
0466 1517 2987 3972 5955 7469 8839
0483 1738 3128 4089 6022 7479 8938
0517 1909 3146 4254 6172 7511 8954
0539 1970 3278 4324 6183 7745 8988
0556 2000 3302 4446 6571 7883 9179
0587 2019 3345 4648 6592 7947 9230
0653 2158 3371 4781 6823 7979 9462
0658 2385 3525 4951 6961 8159 9964
0703 2430 3602 4992 7052 8285
1041 2464 3613 5065 7090 8332
1052 2485 3620 5174 7204 8348
1122 2558 3642 5185 7244 8390
1128 2699 3646 5604 7395 8464

# కర్ణాటక వైపే!

>>మంత్రి కుమారస్వామితో బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చర్చలు కూడా చేశారు. ఏయే స్థానాల్లో పోటీ చేస్తామో కుమారస్వామికి నివేదిక కూడా కెటిఆర్ ఇచ్చారని ప్రచారం. బిజెపి,కాంగ్రెస్‌లను అధికారంలోకి రానీయకుండా చేయడంతో పాటు ప్రజా చైతన్యంతో జనతాదళ్ ఎస్ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రధానంగా కర్ణాటక ఎన్నికల ఫలితాలపై ఆధారపడ్డారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తేనే తెలంగాణలో కాంగ్రెస్ పూర్వ వైభావానికి చాన్స్ ఉంటుందని ఆ వర్గాలు భావిస్తున్నాయి. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య కర్ణాటక రాష్ట్రంలోఅధికారంలోకి వచ్చిన బిజెపి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా మెజారిటీ సాధించాలని కృత నిశ్చయంతో ఉంది. దక్షిణ కర్ణాటకలో కమలం పార్టీ బలహీనంగాఉంది. 2018లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 104 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 80, జెడిఎస్ 37 సీట్లు దక్కించుకున్నాయి. కాంగ్రెస్,జెడిఎస్ కలిసి అధికారం ఏర్పాటు చేశాయి. అయితే 2019లో కాంగ్రెస్-జెడీఎస్‌కు చెందిన 18 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి బిజెపిలో చేరిపోయారు. అనూహ్య పరిణామాల అనంతరం కర్ణాటకలో బిజెపి అధికారంలోకి వచ్చింది. ఈ అనుభవం దృష్ట్యా ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను అందరికంటే ముందుగా ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నిలకు 124 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించింది. తాజాగా ప్రకటించిన తొలి జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత సిద్దరామయ్య, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు డికె శివకుమార్ పేర్లు ఉన్నాయి. డికె శివకుమార్ కనకపుర స్థానం నుంచి పోటీ చేస్తుండగా, సిద్దరామయ్య ఈసారి కోలార్ స్థానం నుంచి కాకుండా వరుణ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇందుకోసం ఆయన కుమారుడు యతీంద్ర తన సీటును త్యాగం చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే... చీతాపూర్‌నుంచి, మాజీ ఉపముఖ్యమంత్రి జి.పరమేశ్వర కోరటగెరె స్థానంనుంచి బరిలోకి దిగుతున్నట్లు పార్టీ ప్రకటిం చింది. కాంగ్రెస్ తొలి జాబితాలో 30 ఏళ్ల లోపు ఒకరు, 40 ఏళ్లు లేదా అంతకంటే తక్కువ 12 మంది, 50 ఏళ్ల లోపు 22 మంది, 55ఏళ్లలోపు 26 మంది, 60 ఏళ్ల లోపు19మంది అభ్యర్థులఉన్నారు. కాంగ్రెస్ తొలిజాబితాలో 20శాతం లింగాయత్‌లకు కేటాయించారు. అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ తరహాలో అభ్యర్థుల జాబితాను ప్రకటించకపోయినా, అంతర్గతంగా అభ్యర్థుల జాబితాలపై కసరత్తులు చేస్తోంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కర్ణాటకపై బిజెపి అధిష్ఠానం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ప్రధాని మోడీ ఏకంగా ఆరు సార్లు కర్ణాటకలో పర్యటన చేశారు. ఇటీవల బిజెపి చేపట్టిన విజయ సంకల్ప యాత్ర ముగింపు సభలో పాల్గొన్నారు కూడా. కాగా, రిజర్వేషన్లపై కర్ణాటక బిజెపి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ముస్లిం మైనారిటీలకు ఉన్న 4శాతం ప్రత్యేక రిజర్వేషన్లను రద్దు చేయాలని నిర్ణయించింది. ఈ నాలుగు శాతం రిజర్వేషన్లను ఈడబ్ల్యూఎస్‌కు జోడించనుంది. ఇది వరకు ఒబిసి కేటగిరిలో 2బీ అనే కోటా ఉండేది. దానిలో భాగంగా 4శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కేటాయించారు. ఇప్పుడు వాటిని వొక్కలిగ,లింగాయత్‌లకు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# 3 వారాలు వాయిదా

>>యర్ న్యాయవాదులు కపిల్ సిబల్, విక్రం చౌదురి మధ్యం కుంభకోణం కేసులో కవిత నిందితురాలు కాదని అటువంటప్పుడు విచారణకు పిలవాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. కవిత విషయంలో ఎవరో నిందితులు ఏమో చెప్పినందున ఆమెను మూడుసార్లు గంటల తరబడి విచారించడం, విచారణ సమయంలో కవితను సంబంధంలేని ప్రశ్నలతో ఇబ్బందులకు గురిచేయడం, ఒకరకంగా మానసికంగా వేధించడంలాంటిదేనని వారు సుప్రీం కోర్టుకు తెలిపారు. గతంలో నళిని చిదంబరం కేసులో జరిగిన ఉదంతాన్ని వారు ఈ సందర్భంగా సుప్రీం కోర్టుకు వివరిస్తూ కవితను ఇడి కార్యాలయానికి పిలిపించి గంటల తరబడి విచారించే బదులు, ఆమె ఇంటికి వెళ్లి విచారించాలని, అలాకాకుంటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాలని కపిల్ సిబల్, విక్రం చౌదరిలు కోరారు. ఒక మహిళకు రాజ్యాంగ పరంగా వున్న హక్కులను ఇడి కాల రాస్తోందని వారు వాదించారు. ఇప్పటికే మూడుసార్లు కవితను ఇడి విచారించిందని, ఇంకెన్నిసార్లు విచారిస్తారనేది తెలియకుండా వుందని వారు వాదించారు. అయితే వీరి వాదనలతో ఇడి తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజులు ఏకీభవించలేదు. పిఎంఎల్‌ఎ సెక్షన్ 160 కేసుల్లో ఇలాంటి నిబంధనలు వర్తించవని వారు తెలిపారు. కవితను పిఎంఎల్‌ఎ కేసులో భాగంగా ఇడి విచారిస్తోందని, ఇక విచారణ సమయంలో రాజ్యాంగ పరంగా ఆమె హక్కులకు ఎక్కడా భంగం కలిగించే విధంగా వ్యవహరించలేదని సొలిసిటర్ జనరల్, అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీం కోర్టుకు తెలిపారు. సాధారణ కేసుల్లో నళిని చిదంబరం కేసును పరిగణలోకి తీసుకునే వీలుందని, పిఎంఎల్‌ఎ తరహా కేసుల్లో ఇది ఎంతమాత్రం వర్తించదని వారు తెలిపారు. ఇదే సమయంలో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసును విచారించేందుకు సిట్ ఏర్పాటు చేయాలని కవిత సుప్రీం కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేశారు. ఇడి విచారణ, సిబిఐ విచారణ ఎంతకాలం సాగుతుందో తెలియడంలేదని, దీనిబదులు సిట్ ఏర్పాటు చేస్తే మంచిదని ఆమె తన పిటిషన్‌లో కోరారు. ఇదే సమయంలో తనను ఇడి అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కవిత తన పిటిషన్ కోరగా అందుకు సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలాదేవి ధర్మాసనం దీనిపై ఇడితో పాటు కవిత కూడా లిఖిత పూర్వకంగా అఫిడవిట్లు సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసు తరహాలోనే వున్న నళిని చిదంబరం కేసును ఉటంకించిన సుప్రీం కోర్టు తదుపరి విచారణను మూడు వారాల పాటు వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

**28-3-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
సప్తమి రా.08-24; మృగశిర సా.06-59
వర్జ్యం తె.04-05 ల 05-49
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రముఖులను సందర్శిస్తారు. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**వృషభం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థానచలనం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**సింహం:** వ్యాపారులకు బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** సామాన్య ధన లాభం. మానసిక అలసటకు లోనవుతారు.

**తుల:** శుభ కార్య ఆలోచనలు ఫలిస్తాయి. సంతాన ప్రాప్తి. ఆర్థికంగా బాగుంటుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు శ్రమ అధికం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలుసుకుంటారు.

**మకరం:** సామాన్య ధన లాభం. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** వృథా కాలక్షేపం చేస్తారు. కుటుంబ సౌఖ్యం. చర్చలు ఫలిస్తాయి.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తెలంగాణ కళలు, కళాఖండాలకు ప్రపంచస్థాయి గుర్తింపు

- రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి
- ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవం.. రంగస్థల కళాకారులకు సత్కారం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత అన్ని కళలు, కళాఖండాలకు అత్యధిక ప్రాధాన్య తనిస్తూ ఆయా కళాకారులను ఇతోధికంగా ప్రోత్సహిస్తూ వస్తోందని, తద్వారా తెలంగాణ కళలకు, రామప్ప దేవాలయ కళాఖండాలకు ప్రపంచస్థాయి గుర్తింపు రావడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి అన్నారు. పూర్వకాలం నుండి వస్తున్న మన సంస్కృతి సంప్రదాయాలు, కళలను మరువకుండా నూతన టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ తగువిధంగా అనుసంధానం చేసుకొంటూ మరింత ముందుకుపోవాలని ఆమె సూచించారు.

నాటకరంగంలో యువతను ప్రోత్సహించేందుకు ఏప్రిల్‌లో అకాడమీ ఆధ్వర్యంలో రంగస్థల ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆమె ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ రసరంజని 30వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 3రోజులపాటు జరుగుతున్న రసరంజని నాటకోత్సవాల్లో భాగంగా ఈ రోజు ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా రంగస్థల నటుడు, దర్శకుడు శివరామిరెడ్డి గోలికి రసరంజని రంగస్థల యువ పురస్కారం, నగదు బహుమతి ప్రదానం; నాటక రంగానికి చెందిన నటుడు, దర్శకుడు బి.ఎం.రెడ్డి దర్శకత్వంలో; రంగస్థల నటుడు, ఆహార్య నిపుణుడు మల్లాది గోపాలకృష్ణకు ఆహార్యంలో రసరంజని పురస్కారాలను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి విశిష్ట అతిథులు రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయ లలితకళాపీఠం డీన్ డా. కోట్ల హనుమంతరావు తదితర అతిథులతో కలిసి ఘనంగా సత్కరించి ప్రదానం చేశారు. సభానంతరం జె.బి.ప్రీస్ట్‌లి రచన, ఎస్.ఎం.బాషా దర్శకత్వంలో ఒంటరి జీవితాన్ని సాగించే పదిమంది కోసం ప్రశ్నించడం అలవాటు చేసుకున్న ఒక మామూలు ఆడపిల్ల జీవితంలోకి ధనవంతుల క్రౌర్యం, వంచన, హింస ఎలా ప్రవేశిస్తాయో, వాటి ప్రభావంగా ఆ ఆడపిల్ల జీవితం ఎలా ముగిసిపోయిందో తెలియజేసే విషాదగాథ కథాంశంగా మనిషి ఎంత ధనవంతుడైనా, బలవంతుడైనా, అహంకారైనా ఆత్మసాక్షికి సమాధానం చెప్పలేదని, తన అధికారంతో అందరి తలలు తన పాదాలవద్దకు తెచ్చుకొంటాడేమోగానీ తనుమాత్రం ఆత్మసాక్షిముందు తల వంచవలసిందేనన్న ఇతివృత్తంతో మిత్రా క్రియేషన్స్ హైదరాబాద్ వారి ద ఇంపోస్టర్స్ (అంతా నిజమే చెబుతారు) నాటక ప్రదర్శన ఆహుతులను ఆలోచింపజేసింది. రసరంజని నాటకోత్సవాల ఆఖరిరోజు 28న ఫణీశ్వర్నాథ్ 'రేణు' కథామూలం, డా. వెంకట్ గోవాడ నాటకీకరణ, సంతోష్ సురభి దర్శకత్వంలో కర్టెన్‌కాల్ థియేటర్ వారి సందేశాత్మక నాటకం పెట్రోమాక్స్ పంచాయతీ ప్రదర్శింపబడుతుందని నిర్వాహకులు తెలిపారు.



రసరంజని పురస్కారగ్రహీతలతో దీపికారెడ్డి, రమణాచారి, మామిడి హరికృష్ణ, కోట్ల హనుమంతరావు తదితరులు

## లాల్‌గడి మలక్‌పేట్‌లో సెక్యూరిటీ గార్డ్ దారుణహత్య

ఇద్దరు గార్డ్‌ల మధ్య జరిగిన గొడవే కారణం

కత్తితో గొంతు కోసి మృతదేహాన్ని బావిలో పడేసిన వైనం

**శామీర్‌పేట, మార్చి 27, ప్రభాతవార్త:** లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ పరిధిలో ఓ సెక్యూరిటీ గార్డ్ దారుణ హత్యకు గురయ్యారు. సోమవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శామీర్‌పేట మండలం లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలోని ఆ కంపెనీలో ఇద్దరు సెక్యూరిటీగార్డులుగా పనిచేయటం, ఆ ఇద్దరి మధ్యనే గొడవ జరగటంతో తోటి సెక్యూరిటీనే హత్య చేయటం చర్చనీయాంశంగ మారింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం అస్సాం రాష్ట్రంకు చెందిన ప్రాబిన్ బోరా (41), ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంకు చెందిన అచల గుప్త (42) వీరు ఇద్దరు కూడ లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ పరిధిలోని హైటెక్ సీడ్ కంపెనీలో గత ఏడాదిగ సెక్యూరిటీగార్డ్స్‌గా పనిచేస్తున్నారు. అయితే వీరిలో ఒకరు డేషిఫ్టులో, మరొకరు నైట్‌షిఫ్టులో సెక్యూరిటీ గార్డ్స్‌గ పనిచేస్తున్నారు. అయితే ఆదివారం రాత్రి 11నుంచి12గంటల మధ్య వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు తెలిపారు. అస్సాంకు చెందిన ప్రాబిన్ బోరా మద్యం మత్తులో ఉండి తరుచూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని,తనతో గొడవ పడుతున్నారని గమనించిన తోటి సెక్యూరిటీగార్డ్ యుపికి చెందిన అచల గుప్త కోపోద్రిక్తుడై కత్తితో ప్రాబిన్ బోరాపై దాడి చేసి గొంతు కోసి, పలు చోట్ల కత్తితో పొడిచి హత్య చేశారని, పలు చోట్ల రక్తగాయాలు ఉన్నట్లు ఆ తరువాత ప్రాబిన్ బోరా మృతదేహాన్ని సమీపంలో ఉన్న పాడుపడిన బావిలో హత్యచేసిన వ్యక్తినే పడేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ విషయాన్ని హత్య చేసిన సెక్యూరిటీ గార్డ్‌నే శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించినట్లు వెంటనే శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్,సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టటం జరిగిందన్నారు. సంఘటన స్థలానికి పోలీస్ క్లూస్‌టీమ్ కూడ రప్పించి విచారణ చేపట్టారు. అయితే పాడుపడిన బావిలో మృతదేహం పడేసినట్లు హత్యచేసిన వ్యక్తినే ఒప్పుకుని చెప్పటంతో పోలీసులు, ఫైర్‌ఇంజన్ అధికారులకు,సిబ్బందికి సమాచారం అందించి రప్పించి పాడుపడిన బావిలో అన్వేషించి హత్యకు గురైన వ్యక్తి మృతదేహాన్ని వెలికితీశారు. అయితే పోలీసులు హత్యకు గల కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. అయితే హత్య చేసిన తోటి సెక్యూరిటీగార్డ్ అచల గుప్త పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. కత్తితో గొంతు కోసి హత్య చేసినందున ఈ కేసు విషయంలో సమగ్ర విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని శామీర్‌పేట పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు మార్చురికి తరలించారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కరుడుగట్టిన నేరగాడిపై పిడి అమలు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** దక్షిణ మండల పరిధిలో మరో కరుడుగట్టిన నేరగాడిపై పిడి అమలు చేస్తూ కమిషనర్ ఆనంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గోల్కొండలోని టోలిచౌకి ప్రాంతానికి చెందిన సల్మాన్ ఖాన్ (33) పాతబస్తీలోని పలుచోట్ల అనేక నేరాలకు పాల్పడి పలుమార్లు జైలుకు కూడా వెళ్లాడు. ఇతని పై ఫలక్‌నుమా పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ కూడా వుంది. ఇతని ప్రవర్తనను మార్చుకోవాలని పోలీసులు పలుమార్లు సూచించినా ఎలాంటి ప్రయోజనం లేక పోవడం తో సల్మాన్ ఖాన్‌పై పిడి అమలు చేయాలని ఫలక్‌నుమా పోలీసులు ని ర్ణయించి దీనిపై కొత్వాల్‌కు నివేదిక ఇవ్వగా దానికా ఆయన ఆమోదం తెలిపారు. దీంతో స ల్మాన్ ఖాన్‌పై పిడి అమలు చేయడంతో పాటు సోమవారం నాడు ఇతన్ని అరెస్టు చేసి నేరుగా చంచల్‌గూడ జైలుకు తరలించారు. పిడి అమలుతో ఇతను ఏడాది పాటు జైల్లో మగ్గాల్సి వుంటుంది.



సల్మాన్ ఖాన్ (ఫైల్)

## ఏప్రిల్ 24 నుంచి 29 వరకు ఎంపిహెచ్‌డబ్ల్యు(ఫిమేల్) ట్రెయినింగ్ కోర్సు పరీక్షలు

ఏప్రిల్ 13 వరకు దరఖాస్తుల స్వీకరణ

ఆరోగ్య, కులుంబ సంక్షేమ శాఖ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** మల్టీపర్పస్ హెల్త్ వర్కర్(ఫిమేల్) ట్రెయినంగ్ కోర్సుకు సంబంధించిన పరీక్షలను ఏప్రిల్ 24 నుంచి 29 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఇందుకు సంబంధించిన పరీక్ష ఫీజు చెల్లింపు, దరఖాస్తులను ఏప్రిల్ 13 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నట్టు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి సమాచారం అమ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచామని.. అభ్యర్థులు వాటిని పరిశీలించుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## బాక్సింగ్ చాంఫియన్ నిఖత్ జరీన్‌కు సిపిఎం అభినందనలు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రత్యర్థులతో ధీటైనా పోటీని ఎదుర్కొని పంచ్‌పవర్‌తో అద్భుత ప్రతిభను కనబరిచి పసిడి(గోల్డ్‌మెడల్) పతకాన్ని సాధించిన నిఖత్ జరీన్‌కు సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ హృదయపూర్వక అభినందనలు తెలిపింది.

నిజాబాద్‌కు చెందిన నిఖత్ జరీన్ విజయం తెలంగాణ క్రీడాకారులకే కాకుండా భారతదేశానికే గర్వకారణమమని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు.నిఖత్ భవిష్యత్‌లో ఇంకా ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసి.. వారికి అవసరమైన శిక్షణనిచ్చి క్రీడారంగంలో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని కోరారు.

## రేపు హైదరాబాద్‌కు చేరుకోనున్న సిపిఎం బస్సు యాత్రలు

ఉదయం ఇందిరాపార్క్ దగ్గర భారీ బహిరంగ సభ

పాల్గొననున్న మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ(బీజేపీ) అవలంభిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ చేపట్టిన బస్సు యాత్రలు రేపు(బుధవారం) హైదరాబాద్‌కు చేరుకోనున్నాయి. హైదరాబాద్‌కు చేరుకున్న అనంతరం ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. బహిరంగ సభలో సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరత్ ప్రసంగించనున్నారు. సీపీఎం నేతలతోపాటు సీపీఐ జాతీయ, రాష్ట్ర నాయకులు కూడా ఈ బహిరంగ సభలో పాల్గొంటారని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్, రాష్ట్ర నాయకులు బాబురావు తెలిపారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా .. సంక్షేమం, మత సామరస్యం, లౌకిక ప్రజాస్వామ్యం, సామాజికన్యాయం, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా రాజ్యాగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం సీపీఐఎం అఖిల భారత కమిటీ ప్రచార కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో.. బీజేపీ విధానాలను ఎండగడుతూ సీపీఐఎం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17 నుంచి జన చైతన్య యాత్ర పేరుతో బస్సు యాత్రలను ప్రారంభించింది.

ఈ నెల 17న వరంగల్ నుంచి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ నాయకత్వంలో మొదటి బస్సు యాత్ర ప్రారంభం అయింది. ఈ బస్సు యాత్రను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి ప్రారంభించారు. ఈ జాతా మొత్తం 10 జిల్లాలను కవర్ చేస్తూ ఈ నెల 29న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటుంది. రెండవ బస్సు యాత్రం ఈ నెల 23న ఆదిలాబాద్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య నాయకత్వంలో యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రను పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ప్రారంభించారు. ఈ బస్సు యాత్ర మొత్తం 12 జిల్లాలను కవర్ చేసి 28 రాత్రికి హైదరాబాద్ చేరుకుంటుంది. ఇక మూడవ బస్సు యాత్ర ఈ నెల 24న నిజామాబాద్ నుంచి ప్రారంభమైంది. ఈ యాత్రకు పార్టీ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ నాయకత్వం వహిస్తుండగా.. యాత్రను పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్ ప్రారంభించారు. ఈ యాత్ర మొత్తం 10 జిల్లాలను చేస్తూ ఈ నెల 29 ఉదయం హైదరాబాద్‌కు చేరుకుంటుంది. ఇలా మూడు బస్సు యాత్రలు పూర్తి చేసుకొని ఈ నెల 29న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ముగింపు చేయనున్నారు. ముగింపు సభలో సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరత్ ముఖ్య అతిధిగా పాల్గొంటున్నారు.

## లక్షా 60వేలు దాటిన ఎంసెట్ దరఖాస్తులు

ఇంజినీరింగ్‌కు 1.04 లక్షల మంది దరఖాస్తు

ఏప్రిల్ 10 వరకు దరఖాస్తు ప్రక్రియ

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023కి దరఖాస్తులు లక్ష 60వేలు దాటాయి. ఇప్పటి వరకు 1,63,552 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంజనీరింగ్‌కు లక్షకుపైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 3 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. సోమవారం సాయంత్రం వరకు ఎంసెట్-2023 ఇంజనీరింగ్‌కి 1,04,560 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, పార్మసీకి 58,807 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ తెలిపారు. ఇంజనీరింగ్‌తోపాటు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలకు రెండింటికి 185 మంది దరఖాస్తు చేసినట్టు తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 2 వరకు స్వీకరించనున్నారు. ఎంసెట్ పరీక్షకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రూ. 500గా నిర్ణయించగా.. ఇతరులకు రూ. 900గా నిర్ణయించారు. ఇంజనీరింగ్ పరీక్షలను మే 7 నుంచి 9 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

## మైనింగ్ ఇంజినీరింగ్ నిర్వహణకు కోల్ ఇండియా భారీ వితరణ

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** ఉస్మానియాలో మైనింగ్ ఇంజనీరింగ్ నిర్వహణకు కోల్ ఇండియా తన వంతు సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. బోధకుల జీతాల కోసం మూడు కోట్ల రూపాయల డిపాజిట్‌కు సంబంధించిన ఎంవోయూపై సోమవారం కోల్ ఇండియా ఛైర్మన్ ప్రమోద్ మహాజన్, ఉస్మానియా వైస్ ఛాన్సలర్ డి రవీందర్‌లు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మహాజన్ మాట్లాడుతూ ఉస్మానియాలో మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం తిరిగి ప్రారంభం అవుతోందన్నారు. దేశానికి అవసరమైన మైనింగ్ కార్యకలాపాలకు యువ మైనింగ్ విద్యార్థుల అవసరం ఎంతో ఉందని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో తిరిగి మైనింగ్ ఇంజనీరింగ్ విభాగాన్ని పునరుద్ధరించడంలో ప్రత్యేక చొరవ చూపిన పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు, సింగరేణి మాజీ డైరెక్టర్ రమేశ్‌కుమార్, నాయకులు బి మహేశ్, అమర్‌నాథ్ తదితరులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రైవేటుకు దీటుగా ఆర్టీసి బస్సులు

ఎసి స్లీపర్ బస్సులను ప్రారంభించిన మంత్రి అజయ్‌కుమార్



**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** ప్రైవేటుకు ధీటుగా ఆర్టీసీ బస్సులను నడుపుతోందని, ఇందులో భాగంగానే అందు బాటులోకి ఎసి స్లీపర్ బస్సులను తీసుకొచ్చినట్లు రవాణా శాఖ మంత్రి పి అజయ్‌కుమార్ వెల్లడిం చారు. పేదల ప్రయాణ అవసరాలను తీర్చడంలో ప్రజా రవాణా వ్యవస్థ ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. హైదరాబాద్ ఎల్బీనగర్‌లో సోమవారం లహరి ఎసి స్లీపర్ బస్సులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ అత్యాధునిక హంగులతో కొత్త బస్సులను తీసుకు వస్తోందన్నారు. సురక్షి తంగా గమ్య స్థానాలకు చేరవేస్తుం డటంతో ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. సంస్థను లాభాల బాట పట్టించేందుకు యాజమా న్యం వినూత్న నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. త్వరలోనే విద్యుత్ బస్సులను సమ కూర్చు కుంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఒఆర్ 69 శాతంగా ఉందని, దాన్ని 75కు పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ బి గోవర్ధన్, ఎండి సజ్జనర్ తదితరులు పాల్గొన్నారు.

**యాక్సిటెండ్ ఫ్రీగా ఆర్టీసి: సజ్జనార్**

త్వరలోనే ఆర్టీసీ యాక్సిటెండ్ ఫ్రీ కార్పొరేషన్‌గా మారబోతోందని సంస్థ ఎండి సజ్జనర్ తెలిపారు. సిబ్బంది శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం సంస్థ ప్రమాదాల రేటు 0.07 శాతంగా ఉందని, ఇది దేశంలోనే అతి తక్కువ అన్నారు. మరింత భద్రతా నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల రేటును జీరో స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. సిబ్బంది నైపుణ్యం పెపొందించేందుకు వ్యూహాత్మకంగా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.

## నాసిరకం గన్నీ సంచులతో లెవీ బియ్యం తిరస్కరిస్తున్న ఎఫ్‌సిఐ

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** గన్నీ సంచులు నాసిరకంగా ఉన్నాయనే కారణంతో లెవీ బియ్యాన్ని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) తిరస్కరిస్తోంది.

గన్నీ సంచులు గట్టిగా లేకుండా పేలికల్లా ఉంటూ నాసిరకంగా ఉన్నాయని అందువల్ల లెవీగా పంపిన బియ్యం లీకవుతు న్నాయని ఎఫ్‌సిఐ తిప్పి పంపుతోంది. ఇలా తెలంగాణ వ్యాప్తంగా గిడ్డంగులకు వచ్చిన వేలాది టన్నుల బియ్యం బస్తాలు వెనక్కి వస్తు న్నాయని మిల్లర్లు చెబుతున్నారు. ఇటీవల హన్మకొండ, జనగామ జిల్లాలకు సరఫరా చేసిన గన్నీ సంచుల్లో 90 శాతం నాసిరకం ఉండ టంతో ఆ బియ్యం బస్తాను కాజీపేట్ ఎఫ్‌సిఐలో తిరస్కరించారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-21

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 27:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 21పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,416పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4778మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,86,12,297 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,153 మంది కోలుకోగా (99.49శాతం) సోమవారం 21 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 152కు చేరింది. సోమవారం జిహెచ్ఎంసి పరిధిలో 7 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్సు, అమీర్‌పేట, హైదరాబాద్.
HMDA యాక్టు, 2008 విభాగము 15(4) క్రింది జారీ చేయదగు బహిరంగ ప్రకటన
(G.O.Ms.No.13 MA & UD విభాగము, తేది: 04.02.2023)
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2008 (2008 యొక్క చట్టం నెం.8) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ G.O.Ms.No.288 MA & UD తేది: 03.04.2008 ప్రకారం ఘట్‌కేసర్ జోన్ సెగ్మెంట్ యొక్క పూర్వపు HUDA-2021 యొక్క ప్రకటించబడిన మాస్టర్ ప్లాన్‌లో నిర్దేశించబడిన భూమి వినియోగానికి ప్రభుత్వం ఇందుమూలముగా ఈ దిగువ పేర్కొన్న మార్పు చేస్తోంది. అన్నోజిగూడ-ORRGC గ్రామం, ఘట్‌కేసర్-ORRGC మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో సర్వే నెం.2/A లోని 9199.36 చ.మీటర్ల స్థలం G.O.Ms.No.288 MA & UD తేది: 03.04.2008 ప్రకారం ఘట్‌కేసర్ జోన్ సెగ్మెంట్ యొక్క పూర్వపు HUDA-2021 యొక్క ప్రకటించబడిన మాస్టర్ ప్లాన్ ప్రకారం, ప్రస్తుతం ఏదైతే పారిశ్రామిక/ఉత్పత్తి వినియోగ జోన్‌గా నిర్దేశింపబడినదో అది ఇప్పుడు బహుళార్థ సాధక వినియోగ జోన్‌గా అధికారయుతమైనది. పై దాని యొక్క వివరాలు వెబ్‌సైట్లు: http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో అందుబాటులో ఉంచడమైనది.
సం/- మెట్రోపాలిటన్ కమిషనరు, HMDA
DIPR.No.13867-PP/CL/Advt/1/2022-23, తేది: 27.03.2023

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
స్వర్ణ జయంతి కాంప్లెక్సు, అమీర్‌పేట, హైదరాబాద్-500038.
బహిరంగ ప్రకటన - (ప్లానింగ్ విభాగము)
No.36329/ZOC/R1/U6/HMDA/2020
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా M/S. సాకేత్ ఇంజనీర్స్ ప్రై. లిమిటెడ్ వారు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలము, గౌడవెల్లి గ్రామంలోని సర్వే నెం.లు 425/P యందు 22867.00 చ॥మీటర్లు విస్తీర్ణంలో గల ఆమోదిత నివాస అపార్ట్‌మెంట్ల BUA ను 12060.03 చ॥మీటర్ల విస్తీర్ణం నుండి 12472.85 మీటర్లకు పెంచేందుకుగాను దరఖాస్తును ఇచ్చియున్నారు. అందుచేత, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, గౌడవెల్లి గ్రామంలో గల సర్వే నెం.425/P యందు మొత్తం తొలుత ఆమోదింపబడిన విధంగా గల నివాసగృహ అపార్ట్‌మెంట్‌ను 12060 చ॥మీటర్ల నుండి 12472.85 మీటర్లకు పెంచే విషయంలో ప్లాట్ల యజమానులు/ కొనుగోలుదారులు/ ఒప్పందదారులకు ఎటువంటి అభ్యంతరములు/సలహాలు ఉన్నట్లయితే వాటిని ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపుగా వ్రాతపూర్వకంగా BUA పెంపును 12060.03 చ॥మీటర్ల నుండి 12472.85 చ॥మీలకు పెంచుతూ ఈ కార్యాలయంలో సమర్పించవచ్చును. ఒకవేళ నిర్దేశిత సమయంలోగా ఎటువంటి అభ్యంతరములు/సూచనలు స్వీకరించబడనట్లయితే, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, గౌడవెల్లి గ్రామంలో ఉన్న సర్వే నెం.425/P యందలి 22867.00 చ॥మీ॥ విస్తీర్ణంలో గల నివాసగృహ అపార్ట్‌మెంట్ల విషయంలో దరఖాస్తుదారు యొక్క అభ్యర్థన ఈ కార్యాలయంలో అందుబాటులో గల పత్రాల ఆధారంగా పరిశీలింపబడును.
DIPR.No.13814-PP/CL/Advt/1/2022-23, తేది: 27.03.2023 సం/- మెట్రోపాలిటన్ కమిషనరు తరపున

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము నర్సాపూర్, మెదక్ జిల్లా
Lr.No.377/MCN/వేలములు/2023-24 తైబజారు బహిరంగ వేలము ప్రకటన తేది: 25.03.2023
ఇందుమూలముగా సమస్త నర్సాపూర్ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ! 2023-24 ఆర్థిక సంవత్సరమునకు అనగా 01.04.2023 నుండి 31.03.2024 వరకు అయ్యే ఒక సంవత్సరమునకు, పురపాలక సంఘం నర్సాపూర్ పరిధి యందు తై బజార్ వసూలు చేయుటకు తేది: 29.03.2023 బుధవారము నాడు ఉ.11.00గం.లకు, పురపాలక సంఘ కార్యాలయము యందు వేలము జరుపబడును. వేలము యందు పాల్గొనువారు ఈ క్రింది నిబంధనలు పాటించవలెను. **వేలము యొక్క నిబంధనలు :** 1. వేలము యందు పాల్గొనువారు పురపాలక సంఘము (గతములో గ్రామ పంచాయతీకి)నకు ఎలాంటి బకాయిలు వుండరాదు. 2. బకాయిలు వున్నవారు వేలము యందు పాల్గొనుటకు అనర్హులు. వారి యొక్క వేలము పాట స్వీకరించబడదు. 3. వేలము యందు పాల్గొనువారు ముందుగా రూ.2,00,000.00 (రెండు లక్షల రూపాయలు) నగదు డిపాజిట్ చేయవలెను. ఇట్టి డిపాజిట్లు తేది: 29.03.2023 బుధవారము నాడు ఉ.9.00 నుండి ఉ.10.30 గం.ల వరకు స్వీకరించబడును. 4. డిపాజిట్ చేసినవారు మాత్రమే తై బజార్ వేలము యందు పాల్గొని పాట పాడుటకు అర్హులు. 5. వేలము యందు ఎక్కువగా పాట పాడిన వారిపేర శాబారా చేయబడును. శాబారా దారుడు వేలము అయిన 24 గంటల వ్యవధిలో 1/2 వంతు డబ్బు చెల్లించి ఆజ్ఞ పత్రము పొందవలెను. వెంటనే స్టాంపు చట్టము ప్రకారము 03 శాతము స్టాంపు పేపరుపై ఒప్పందము చేసుకోవలెను. మిగతా మొత్తము 02 సమాన కిస్తీలుగా, అనగా జూలై 2023 మరియు అక్టోబర్ 2023 మాసములలో చెల్లించవలెను. లేనిచో డిపాజిట్ మొత్తము ఏప్రిల్ 2023 మాసము 15వ తారీఖులోపల సంబంధిత డిపాజిట్ జప్తు గావించి, దుబారాపై వున్న వ్యక్తికి ఇవ్వబడును. 6) తైబజార్ రుసుము పురపాలక సంఘము నిర్ణయించిన రేట్ల ప్రకారముగా వసూలు చేయబడును. ఒకవేళ ఇందుకు విరుద్ధముగా సూచించిన రేట్ల కంటే అధికముగా వసూలు చేసినా, ప్రజలు మరియు వ్యాపారస్తుల నుండి ఆక్షేపణలు వచ్చినా ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా మీయొక్క గుత్తా రద్దు పర్చబడును. ఇందులో పురపాలక సంఘానికి ఏ విధమయిన నష్టము మీ నుండి వసూలు చేయబడును. అంటు వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాలు లేదా ఏదయినా ఇతరముల వలనను కాంట్రాక్టరుకు నష్టము వాటిల్లినచో, పురపాలక సంఘమునకు బాధ్యత వుండదు. గుత్తేదారుడు మాత్రమే భరించవలెను. 7. వేలము నిబంధనల ప్రకారముగా నిర్ణీత డబ్బు చెల్లించి, ఒప్పందము వ్రాసి ఇచ్చిన పిదప పురపాలక సంఘం నుండి అనుమతి పత్రము పొంది, తై బజార్ ఫీజు వసూలు చేయవలెను. 8. వేలము శాబారా చేయుటకు మరియు "దుబారా" పై ఉంచుటకు, వేలము రద్దు పర్చుట మరియు తిరిగి నిర్వహించుటకు మున్సిపల్ కమిషనర్ గారికి సర్వ హక్కులు కలవు.
సం/-. కమిషనర్, పురపాలక సంఘము, నర్సాపూర్.
DIPR.No.13797-PP/CL/Advt/1/2022-23 తేదీ: 27.03.2023

# రైతుకు బ్యాంకుల గుండె కోత

అంతంత మాత్రంగా రుణాల మంజూరు

వానాకాలం, యాసంగిలో రూ.67,864 కోట్ల లక్ష్యం

ఇచ్చింది రూ.42,499 కోట్లు

పెట్టుబడి కోసం అన్నదాతల అవస్థలు

యేటా మారని బ్యాంకుల తీరు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** వ్యవసాయం పంట రుణాల విషయంలో బ్యాంకులు ఉదాసీన వైఖరి అవలం బిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల మేరకు ప్రధానంగా సన్న, చిన్నకారు రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకులు లక్ష్యాలను చేరుకోవడం లేదు. ఫలితంగా బ్యాంకుల నుండి అన్నదాతలకు సహకారం నామమాత్రంగానే ఉంటోంది. తెలంగాణలో 2022-23 సంవత్సరంలో వానాకాలం, యాసంగి సీజన్లలో రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు మొండి చెయ్యి చూపించాయి. లక్ష్యాలు ఘనంగా ఉన్నా, వాటి ఆచరణలో మాత్రం ఘోరంగా వైఫల్యం చెందుతున్నాయి. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ లక్ష్యాల మేరకు వానాకాలం, యాసంగి సీజన్లలో 67.864.39 కోట్ల రూపాయల మేర పంట రుణాలు ఇవ్వాలని నిర్ణయించగా, ఇందులో వానాకాలంలో 40,718 కోట్ల రూపాయలు, యాసంగిలో 27,146.39 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. అయితే ఈ రెండు సీజన్లకు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 62.62 శాతం మాత్రమే పంట రుణాలను మంజూరు చేశాయి. వానాకాలం, ప్రస్తుత యాసంగి సీజన్లకు కలిపి 42,499.10 కోట్ల రూపాయల చొప్పున మంజూరు చేయగా, ఇందులో వానాకాలానికి సంబంధించి 58.68 శాతం మేర 23,892.82 కోట్ల రూపాయలు, ఈ యాసంగిలో 68.54 శాతం చొప్పున 18,606.28 కోట్ల రూపాయలను మాత్రమే పంపిణీ చేశాయి. కాగా రాష్ట్రంలో పట్టాదారుల సంఖ్య సుమారు 65 లక్షలు ఉండగా, బ్యాంకులు మాత్రం దాదాపు 33.85 లక్షల మంది రైతులకు మాత్రమే పంట రుణాలు అందచేస్తు న్నాయి. ఇంకా 31 లక్షల మంది రైతుల పంట రుణాలు దూరంగా ఉంటున్నారు. అయితే రుణ మాఫీ పూర్తి కాకపోవడం వల్లే పంట రుణాల పంపిణీ జాప్యం జరుగుతోందని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. కాగా రుణ మాఫీ పథకాన్ని మూడున్నరేళ్లుగా వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వస్తోంది. జనవరి చివరి నాటికే జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను విడుదల చేస్తోంది. అయితే బ్యాంకర్ల కమిటీ రుణ ప్రణాళికలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అలాగే రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ ఏటా రాష్ట్ర రుణ ప్రణాళికను ఆలస్యంగా విడుదల చేస్తున్నా, జిల్లాల్లో లీడ్ బ్యాంకుల ఆధ్వర్యంలో జిల్లా రుణ ప్రణాళికలునఆమోదించడంలో మరింత తీవ్ర జాప్యమవుతోంది. దీంతో రుణాలు ఇవ్వడం ఆలస్యంగా ప్రారంభమవడమే కాకుండా నిర్దేశించిన లక్ష్యాలను చేరక వెనుకబడి పోతున్నాయి. దీనికి తగినట్లుగా యాసంగి సీజనులో కూడా రుణాలను మంజూరు చేయకుండా బ్యాంకులు తాస్సారం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు చేయక తప్పడం లేదు. వరి, పత్తి లాంటి ఏ పంటలు సాగు చేయాలన్నా ఎకరానికి 40 వేల రూపాయలకు మించిన పెట్టుబడి అవుతోందని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంతో సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వద్ద అప్పులు చేస్తున్నారు. ఫలితంగా మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నట్లు రైతులు వాపోతున్నారు.



వార్త

పోరాటం ద్వారానే ప్రగతి లభిస్తుంది. ప్రపంచంలోని తుఫానులు, ఒత్తిళ్ల ద్వారానే సత్ఫలం ఏర్పడుతుంది.

-విల్‌డ్యూరాంట్

# రాబడికోసం భద్రతకు నీళ్లు!

దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. 'ఏ నిమిషానికి ఏమి జరుగునోనన్నట్లు' ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలు పోతాయేమోననే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో యేటా సగటున ఐదులక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా 2021లో మొత్తం నాలుగు లక్షల పన్నెండువేలకుపైగా రహదారి ప్రమాదాలు చోటుచేసుకోగా వీటిలో లక్షయాభైనాలుగువేల మంది మరణించారు. మరో మూడులక్షల ఎనభైనాలుగు వేల మందికిపైగా గాయపడినట్లు జాతీయ నేరగణాంక సంస్థ (ఎన్‌సీఆర్బీ)స్పష్టం చేసింది. మృతుల్లో దాదాపు డెబ్బైవేల మందికిపైగా ద్విచక్ర వాహనదారులేనని వివరించింది. కారు ప్రమాదాల్లో ఇరవైమూడువేల ఐదువందల మందికిపైగా మరణించగా, లారీ, భారీ వాహనాల ప్రమాదాల్లో పధ్నాలుగువేల ఆరువందల మంది మృత్యువాత పడినట్లు ఎన్‌సీఆర్బీ నివేదిక వెల్లడించింది. ఆ యేడాది ద్విచక్రవాహనాల ప్రమాదాల్లో అత్యధికంగా తమిళనాడులో ఎనిమిదివేల రెండువందల యాభైమందికిపైగా మరణించారు. దేశంలో జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ, శరవేగంగా సాగుతున్నది. కొన్ని ప్రాంతాల్లో ఆరు, ఎనిమిది వరుస రహదారులు కూడా నిర్మిస్తున్నారు. మరొకపక్క అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో మెరుపు వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉన్న వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయి. దీంతో వాహనాలపై వేగం నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారనే ఆ నివేదిక వెల్లడించింది. రహదారిప్రయాణం అత్యంత ప్రమాదకరంగా పరిణమించిన దేశాల జాబితాలో ప్రస్తుతం ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. రెండు, మూడు స్థానాల్లో నిలిచి చైనా, బ్రెజిల్ దేశాల్లో రోడ్డుప్రమాదాల మృతులను కలిపి లెక్కించినా వాటి సంఖ్య లక్షలోపేఉంది. గత పదేళ్లలో దాదాపు పదిహేను లక్షల మందికిపైగా కేవలం ప్రమాదాల్లోనే మృతిచెందారు. ఇక క్షతగాత్రుల సంఖ్యకు అంతేలేదు. యేటా నాలుగైదు లక్షలమంది ఈ ప్రమాదాల్లో క్షతగాత్రులవుతున్నారు. గాయపడిన వారు కొందరు శాశ్వతంగా అంగవికలురై మంచానికే పరిమితమై కుటుంబానికి భారమవుతున్నారు. అభివృద్ధికి సోపానాలైన రోడ్లే మృత్యువుమార్గాలై మానవాళిని కబళిస్తుంటే ప్రమాదాలను నివారించలేమా? ఇందుకు ఎవరు బాధ్యులు? లోపం ఎక్కడున్నది? అనే ప్రశ్నలకుజవాబులు అందరికితెలిసినా ఆకోణంలో చర్యలు తీసుకోలేకపోతున్నారు. ప్రమాదాల నివారణకు అడపాదడప ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. అధ్యయనాలు జరిగాయి. నివేదికలు తెప్పించుకున్నారు. కారణాలు ఏమిటో, కారకులు ఎవరో కూడా నిపుణులు అధ్యయనం చేసి రిపోర్టులు ఇచ్చారు. కానీ ఆ నివేదికలు అటకెక్కించారనే చెప్పొచ్చు. ఎవరైన ముఖ్యులు చనిపోయినప్పుడు పెద్దసంఖ్యలో పేద ప్రజలు, కూలీనాలి జనాలు రహదారి ప్రమాదాల్లో మరణించినప్పుడు వీటి గురించి చర్చించడం, చర్యలు తీసుకుంటున్నట్లు పునరావృతం కాకుండా చేస్తామని హామీలు ఇవ్వడం ఆనవాయితీగా మారిపోయింది. ఇది ఇప్పటినుంచి కాదు మూడు, నాలుగు దశాబ్దాలుగా జరుగుతూనే ఉంది. సమీక్షల మీద సమీక్షలు చేస్తున్నారు. ఆదేశాలు ఇస్తున్నారు. అవేమీ అమలుకు నోచుకోవడం లేదనే చెప్పొచ్చు. ప్రమాదాలనివారణ విషయంలో చిత్తశుద్ధి ఉన్నట్లు కన్పించడం లేదు. ఎవరు ఎలాపోయినా, ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా, ఎన్నిలక్షల కుటుంబాలు వీధిన పడినా ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఎన్నిసార్లు నిబంధనలను ఉల్లంఘించినా, కాలంచెల్లిన వాహనాలతోకాసులు దండుకుంటున్నా తమకు డబ్బుకడితే చాలునని అధికారులు వ్యవహరిస్తుంటే మహా అయితే జరిమానా చెల్లిస్తే చాలు అనే ధీమాతో వాహనచోదకులు బరితెగిస్తున్నారు. ఖజానాకు డబ్బువస్తే చాలునన్నట్లు పాలకులు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాల నివారణకు నిర్దిష్ట శాశ్వత చర్యలు చేపట్టని పాలకులు నిబంధనలను అతిక్రమించి, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారి నుండి జరిమానా వసూలు చేయాలనే అధికారులకు లక్ష్యాలను నిర్దేశిస్తున్నది. ప్రమాదాలు జరగకుండా చూడడంకంటే నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడి ఇబ్బడిముబ్బడిగా పెంచడమే ఉద్దేశ్యంగా ప్రభుత్వాలు ఆదేశాలు ఇస్తున్నాయి. నెలనెలా ఎన్ని కేసులు పెట్టాలో, ఎంత వసూలు చేయాలో లక్ష్యాలు నిర్ణయిస్తున్నది. గత నాలుగైదు యేళ్లుగా చలాన్ల రూపంలో వసూలు చేస్తున్న డబ్బు ఎన్ని రెట్లు పెరిగిందో మరెన్ని కోట్ల రూపాయలకు చేరుకున్నదో రికార్డులు చూస్తే విస్తుపోవాల్సి వస్తున్నది. ఇదే సమయంలో సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు. దీంతో ప్రమాదాల నివారణ అందుకుకారణమయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోతుంది. మద్యం, మాదకద్రవ్యాలు కూడా మరొక ప్రధానకారణంగా చెప్పొచ్చు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. మద్యం సేవించో, లేక అలక్ష్యం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోగొట్టాలి. అమెరికాతోపాటు కొన్ని దేశాల్లో లాగా మొదటితప్పుకు హెచ్చరిక, రెండోతప్పుకు మూడు నెలల లైసెన్సు సస్పెన్షన్ ఆ తర్వాత కూడా అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలు చేయాలి. అందుకు అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.

# రాహుల్ అనర్హతలో రాజకీయ కోణం!

**నేర నిర్ధారణనుకాక, శిక్ష అమలును మాత్రం నెల రోజులు వాయిదావేసి అప్పీలుకు వీలు కల్పించారు. ఆ వెనువెంటనే ఆగమేఘాలమీద పరిణామాలు సంభవించి, మరునాడే రాహుల్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా లోక్‌సభసచివాలయం ప్రకటించింది. మొత్తం విషయంలో న్యాయ పరమైన వివాదాంశాలు అనేకం ఉన్నాయి. కానీ అంతా సజావుగానే జరిగిందనుకున్నప్పటికీ, రాహుల్‌ను ఎంపిగా తప్పించడానికి వ్యవస్థ లో ఎంతో ఆతృత, శ్రద్ధ, పట్టింపు, వేగం కనిపించాయి. రాజకీయ దృష్టితోనే ఇంత హడావిడి అనర్హత జరిగిందన్న అభిప్రాయం కలుగుతోందంటే అందులో అసహజం ఏమీలేదు. దీనికి బిజెపికిఉండే కారణం దానికి ఉందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి.**



మన్నారం నాగరాజు

రాజకీయాల్లో హత్యలుండవు, ఆత్మహత్యలే ఉంటాయ్! అనే బలమైన నానుడి ఒకటి ఉంది. ప్రస్తుతం రాహుల్ గాంధీ ఉదంతంలో బిజెపి చర్యలు కూడా అందుకు నిదర్శనమని చెప్పవచ్చు. ఇలా సూరత్ కోర్టు తీర్పు రాగానే అలా ఆగమేఘాల మీద రాహుల్‌ను చట్టసభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించడంలో మోడీ ప్రభుత్వానికి ఉన్న ఆతృత అందరికి తెలిసిందే. గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చేసిన ఒక వ్యాఖ్యలో కొందరు మోడీల మీద విమర్శ ఉన్నదా, అందరు మోడీల మీద నింద ఉన్నదా, నిజానికి మోడీలకు అంటూ ఒక గుంపు, కులం, కోవ ఉన్నాయా? ఈ ప్రశ్నల మీద రాజకీయ విశ్లేషకులు ఇంకా చర్చిస్తూనే ఉన్నారు. నేర నిర్ధారణనుకాక, శిక్ష అమలును మాత్రం నెల రోజులు వాయిదావేసి అప్పీలుకు వీలు కల్పించారు. ఆ వెనువెంటనే ఆగమేఘాలమీద పరిణామాలు సంభవించి, మరునాడే రాహుల్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా లోక్‌సభసచివాలయం ప్రకటించింది. మొత్తం విషయంలో న్యాయ పరమైన వివాదాంశాలు అనేకం ఉన్నాయి. కానీ అంతా సజావుగానే జరిగిందనుకున్నప్పటికీ, రాహుల్‌ను ఎంపిగా తప్పించడానికి వ్యవస్థలో ఎంతో ఆతృత, శ్రద్ధ, పట్టింపు, వేగం కనిపించాయి. రాజకీయ దృష్టితోనే ఇంత హడావిడి అనర్హత జరిగిందన్న అభిప్రాయం కలుగుతోందంటే అందులో అసహజం ఏమీలేదు. దీనికి బిజెపికిఉండే కారణం దానికి ఉందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ఆయన్ను పార్లమెంట్ నుంచి బయటికి పంపిస్తే ఇక లోక్‌సభలో గౌతమ్ అదానీ గురించి గట్టిగా నిలదీసే ఒక పెద్ద నాయకుడు ఉండడు. వేరే పార్టీ నాయకులు ఎవరూ అంత సాహసం చేయరు. చేసినా ఇటువంటి గతి పట్టిస్తామని మోడీసర్కారు ఈ వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చిందో తెలియదు. ఈ పరిణామం మాత్రం రాజకీయంగా బిజెపికి లబ్ధి చేకూరుస్తుందని ఎవరూ చెప్పలేరు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ ప్రధానిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలుఉన్నాయి. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 499,500ల కింద రాహుల్‌పై కేసు నమోదైంది. ఈ సెక్షన్ల ప్రకారం సూరత్ దిగువ కోర్టులో నేరం రుజువైనట్టు తీర్పువచ్చింది. ఆ వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనకు రెండేళ్ల జైలు శిక్షపడింది. రాహుల్‌ను దోషిగా గుర్తించి, తీర్పు ప్రకటించిన తర్వాత కోర్టు ఆయనకు బెయిలు ఇచ్చింది. పై కోర్టులో అప్పీలు చేసుకొనేందుకు 30 రోజుల గడువు ఇచ్చింది. రాహుల్‌పై ఫిర్యాదు దాఖలు చేసింది. బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ అని అందరికి తెలిసిందే. నాలుగేళ్ల క్రితం నాటి ఒక క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునివ్వడంతో, దాన్ని కారణంగా చూపిస్తూ ఎంపిగా ఆయనపై అనర్హత వేటు వేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 102(1), ప్రజాప్రాతినిధ్యం చట్టం 1951ప్రకారం రాహుల్ గాంధీని అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ నోటీసులు జారీ చేయడంతో వివాదం షురూ అయింది. కేరళలోని వాయనాడ్ నుంచి ఎంపిగా గెలుపొందిన రాహుల్‌తాజా పరిణామాల నేపథ్యంలో లోక్‌సభలో తన ప్రాతినిధ్యాన్ని కోల్పోవలసి ఉంటుంది. ప్రతిపక్ష పార్టీనేతలు, ఎంపిలు ఈ విషయంలో ఐక్యంగా పోరాడితేనే రేపు బిజెపియేతర పక్షాలు రాజకీయంగా బతికి బట్టకడతాయని చెప్పకతప్పదు. రాహుల్‌గాంధీ వంటి నేతనే సాంప్రదాయాలకు భిన్నంగా అనర్హుడిని బిజెపి ప్రభుత్వం చేసిందంటే ప్రాంతీయ పార్టీలు చిన్నాచితక పార్టీల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. సుమారు నాలుగు నెలల పాటు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్‌జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్రకు దేశంలోనేకాదు అంతర్జాతీయంగా మంచి పేరులభించింది. ఈ పాద యాత్రపైముఖ్యంగావిదేశీ మీడియా కూడా ఆసక్తి కనబరిచింది. జర్మనీకి చెందినప్రభుత్వ మీడియా ఛానల్ డిడబ్ల్యు గత డిసెంబర్ రెండోవారంలో ఒక అద్భుత కథనం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఈ యాత్ర ద్వారా



రాహుల్ గాంధీ

ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, మతపరమైన సమస్యలను లేవనెత్తుతూ కోల్పోయిన రాజకీయ ప్రాబల్యాన్ని తిరిగి పొందాలని కోరుకుంటోంది. రాహుల్ గాంధీని మాస్‌లీడర్‌గా నిలబెట్టాలని కూడా అనుకుంటోంది. తన 100సంవత్సరాల సుదీర్ఘచరిత్రలో చాలావరకు భారత రాజకీయాలకు మార్గనిర్దేశం చేసిన రాజకీయపార్టీ ఇప్పుడు 2024 సాధారణ ఎన్నికలకు ముందు ఏదోఒక విధంగా పునరుజ్జీవం పొందడానికి ప్రయత్నిస్తోంది. ఒకప్పుడు భారత రాజకీయాలను శాసించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం భారతదేశంలోని మొత్తం31రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కేవలం మూడింటిలో మాత్రమే ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ హిమాచల్‌ప్రదేశ్‌లలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉంది. అదే సమయంలో తమిళనాడు, బీహార్, జార్ఖండ్‌లలో ప్రాంతీయ భాగస్వామ్య పార్టీలతో అధికారం పంచుకుంటోంది. గతంలో కూడా కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించింది. అయితే ప్రతిపక్ష నేత కావడానికి కూడా కాంగ్రెస్‌కు ఎంపిలు లేకపోవడం, ఇదే తొలిసారి అని రాసింది. దాంతోపాటు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు జోయాహాసన్ ఇటీవల ప్రచురించిన తన పుస్తకం 'ఐడియాలజీ అండ్ ఆర్గనైజేషన్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్'లో కాంగ్రెస్ పతనాన్ని గత దశాబ్దంలో భారత రాజకీయాల్లో వచ్చిన విస్తృత మార్పులతో ముడిపెట్టారు. డిడబ్ల్యుతో హాసన్ మాట్లాడుతూ భారతదేశం గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచనకు హిందూ జాతీయవాదం ఒక ముఖ్యమైన సవాలుగా మారింది. గ్రౌండ్ రియాలిటీ గాని, వ్యూహాత్మకంగా చూసినా మతతత్వంతో కూడిన రాజకీయాల కలయిక కాంగ్రెస్ పార్టీకి ప్రయోజనాలు ఇవ్వదు. అటువంటి పరిస్థితుల్లో రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సృష్టించాలి అని అభిప్రాయపడ్డారు. ఇండియాలో ఈ ఏడాది చాలా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వాటిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్ వంటి ముఖ్యమైన రాష్ట్రాలు కూడా ఉన్నాయి. గతంలో ఈ మూడు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ బిజెపి రాజకీయ వ్యూహం, కాంగ్రెస్ అంతర్గత విభేదాల కారణంగా కాంగ్రెస్ రెండు రాష్ట్రాల్లో మాత్రమే తన ప్రభుత్వాన్ని కాపాడుకోగలిగింది. ఈ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలల అనంతరం 2024లో భారత్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఏదో విధంగాతమ పార్టీ పట్ల సామాన్య ఓటర్లలో ఉత్సాహం నింపాలని ప్రయత్నిస్తున్నారు. భారతదేశ 75 ఏళ్ల సుదీర్ఘ ప్రజాస్వామ్య రాజకీయ ప్రయాణంలో మూడింట రెండొంతులవరకు కాంగ్రెస్ పార్టీ దేశానికి నాయకత్వం వహించింది. దాదాపు 40 యేళ్ల పాటు భారతదేశాన్ని పాలించిన గాంధీ, నెహ్రూ కుటుంబం ఈ దేశానికి ముగ్గురు ప్రధానులను అందించింది. అయితే రాహుల్ నాయకత్వంలో అదేపార్టీ అసెంబ్లీ ఎన్నికల నుంచి సార్వత్రిక ఎన్నికల వరకు నిరంతర ఓటమిని చవిచూస్తోంది. ప్రస్తుతం భారత పార్లమెంటులో కాంగ్రెస్‌పార్టీ ఎంపిల సంఖ్య 53 మాత్రమే. అయితే బిజెపి ఎంపిల సంఖ్య 303గా ఉంది. వివిధ వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో గాంధీ కుటుంబం విఫలమైన తీరు స్థానికస్థాయిలో స్తబ్దతతోపాటు పెద్ద నాయకులు పార్టీని వీడేందుకు కారణమైందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అని కథనంలోరాశారు. ఇలాంటి పరిస్థితుల్లో తక్షణం అనర్హత వేటుపడకుండా తనను కాపాడగలిగే ఒక ఆర్డినెన్స్‌ను గతంలో రాహుల్‌గాంధీ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈరోజు లోక్‌సభ సభ్యత్వం విషయంలో తాను ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి రక్షించగలిగే ఒక ఆర్డినెన్స్‌ను పదేళ్లకిందట రాహుల్ గాంధీ వ్యతిరేకించారు. అసంబద్ధమైనదిగా రాహుల్ గాంధీ 2013 సెప్టెంబర్‌లో అభివర్ణించారు. ఈ ఆర్డినెన్స్‌లోనికొన్ని షరతుల ప్రకారం కోర్టులో దోషులుగా తేలిన తర్వాత కూడా ఎంపిలు, ఎమ్మెల్యేలపై తక్షణమే అనర్హత వేటు వేయరాదని ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు. ఆ సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా రాహుల్‌గాంధీఉన్నారు. కళంకిత ఎంపిలు, ఎమ్మెల్యేలపై యూపిఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను అసంబద్ధమైనదిగా అభివర్ణించిన రాహుల్‌గాంధీ దాన్ని చింపి పారేయాలని అన్నారు. ఆర్డినెన్స్ గురించి రాహుల్ మాట్లాడుతూ ఈ దేశంలోని ప్రజలు నిజంగా అవినీతిపై పోరాడాలనుకుంటే ఇలాంటి చిన్నచిన్న రాజీలను చేయకూడదు. ఇప్పుడు ఒక చిన్న రాజీకి తలొంచితే ముందుముందు అన్నిరకాల ఒత్తిడిలకు తలొగ్గాల్సి ఉంటుంది. ఆ తర్వాత యూపిఏ ప్రభుత్వం ఆ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఈ ఆర్డినెన్స్‌కు ఆమోదం దక్కి ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో సూరత్‌కోర్టు తీర్పుకారణంగా రాహుల్ గాంధీ ఈ అనర్హత వేటు నుంచి బయటపడి ఉండేవారు. ●



ఒక జెండా ఉంటే చాలు, జనాన్ని ఎక్కడకు కావాలంటే అక్కడకు తీసుకుపోవచ్చు.

థియోడర్ హెర్జల్



ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.

థామస్ జఫర్సన్

# ప్రజావాక్కు



## ఇసుక అక్రమాలు!

రాష్ట్రంలో ఇసుకసరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలకుల ఆర్భాటప్రచారం శృతిమించిపోయింది. అంతా పారదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా ఇసుక డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ లవలుకూలేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్థరాత్రి అక్రమతవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలకపార్టీలోనే ఈ అక్రమదందాల్లో కొట్లాటలు నిత్యంపత్రికల్లో చూస్తున్నాం. ఇసుక అక్రమ లావాదేవీల్లో చిక్కుకొని ఆత్మహత్యలకుసైతం పాల్పడుతున్నవార్తలు వెలుగు చూస్తున్నాయి. గత ప్రభుత్వంపైఅసత్యఆరోపణలు చేసిబడాయి కబుర్లు చెప్పిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రజల సౌలభ్యంకోసం రాష్ట్ర లోకాయుక్త కర్నూల్‌తో పాటువిజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 15నెలలు గడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాల ఏర్పాటు చేయలేదు. ఆ దిశగా ప్రయత్నాలు కూడా లేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయంలో దాదాపు 70 పోస్టులు భర్తీ చేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళీనగర్, విశాఖపట్నం

## రాజధాని భూములు

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పుని ఉల్లంఘిస్తూ అమరావతి ప్రాంతంలో భూముల ఇళ్లస్థలాలకు అమ్మకానికి పెట్టడం వివాదాస్పదం అవుతోంది. ప్రభుత్వం ఈ మేరకు ఇచ్చిన జి.ఓ. లు చెల్లుబాటు కావు. ఈ ప్రభుత్వం ఉండేది ఒక సంవత్సర కాలం మాత్రమే. కొత్త ప్రభుత్వం కోర్టు తీర్పుని గౌరవిస్తూ మాస్టర్ ప్లాన్‌ను అమలుపరిచే చర్యలు చేపడితే స్థలాలు కొన్నవారు చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు న్యాయపరమైన వివాదాలతో కోర్టుల సమీక్షకు వెళ్లడం చూస్తున్నాం. ప్రజలు ఇలాంటి వాటిలో అప్రమత్తంగా ఉండాలి

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## రైతులను ఆదుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గత రెండురోజులుగా కురుస్తున్న భారీవర్షాలు, వడగళ్ల వానవల్ల అన్నిగ్రామాలలో వడగళ్లవానతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కోతకి వచ్చిన మామిడి, మిర్చి, పత్తి, అరటిపండ్లతోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలవల్లఅపారనష్టాన్నికలిగించింది. మిరప, వరి, మొక్కజొన్న, మామిడి, టమాటో, వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు సుమారు 13 దుక్కిటెద్దులు మరణించాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అధిక నష్టం జరిగింది. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అధికారులు పంట నష్టాల అంచనా వేయాలి. వ్యవసాయ, రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహించి, పంటనష్టాలు అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యేల కోటానుంచి రాష్ట్ర శాసనమండలికి సభ్యులను ఎన్నుకోవడానికి ఈ నెల 23వ తేదీన జరిగిన ఎన్నికల్లో నాలుగు అధికార పార్టీ సభ్యులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేశారని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అన్ని ఆధారాలతో రుజువైన తర్వాతే చర్య తీసుకున్నామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. అయితేరాజ్యాంగ, చట్ట నిబంధనల మేరకు ఓటింగ్ రహస్యంగాజరగాలి. ఎవరుఎవరికి ఓటు వేశారు అనేది బహిర్గతం కాకూడదు. అందుకు విరుద్ధంగా అధికార పార్టీ కోడింగ్ అమలు చేసి నిబంధనలకు వ్యతిరేకంగా అధికార దుర్వినియోగానికి పాల్పడింది. ఇందుకు బాధ్యులైన వారిపై ఎన్నికల సంఘం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఫీజుల జులుం

కార్పొరేట్ పాఠశాలలు ఇప్పుడు కొత్తగా నెలవారి ఫీజులపై కూడా ఫైన్‌లువిధిస్తుండడం దారుణం. నెలవారీ ఫీజుల చెల్లింపులు కొంత ఆలస్యమైతే ఫైన్ వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఫైన్‌తోపాటు పూర్తి ఫీజు చెల్లించకుంటే విద్యార్థిని పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వబోమని హెచ్చరిస్తున్నాయి. కొన్ని ప్రైవేట్‌విద్యాసంస్థల అక్రమాలపై జిల్లా విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఫీజులపై పెనాల్టీలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

# ఆర్థిక అసమానతలు తొలగేదెలా?


ఐ.ప్రసాదరావు

భారతదేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. దేశజాతీయ స్థూల ఉత్పత్తి రోజురోజుకు పెరుగుతూ, జిఎస్టీ రాబడి నెలకు దాదాపు లక్షాయాభైవేల కోట్ల రూపాయలకు చేరుతూ ఇన్‌కంటాక్స్ రిటర్న్స్ పెరుగుతూ సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్న తరుణంలో మరోవైపు సెన్సెక్స్, నిఫ్టీ సూచి పెరుగుతున్నాయి. అయినా దేశంలో పేదరికం, ఆకలికేకలు, నిరుద్యోగం, అనారోగ్యం వెంటాడుతూ ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. నేటికీ ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం నిర్వహించే మానవ అభివృద్ధి సూచికలో 2021-22లో 132 స్థానంలో భారత్ నిలుచుట గమనార్హం. దీనికి కారణాలు నేటి ప్రభుత్వాలు విశ్లేషణ చేయాలి. అధికార పక్షం క్రాస్ ఓటింగ్ ద్వారా తన బలాన్ని పోగొట్టుకున్న వానివలే, అంకెలు చూసుకొని అభివృద్ధి చెందినామని ప్రభుత్వాలు భావిస్తే బోర్లా పడ్డట్టే. కావున ఇకనైనా ప్రజల వాస్తవ జీవితాల్లో మార్పులు వచ్చే విధంగా ప్రభుత్వాలు కంకణం కట్టుకోవాలి. మానవ అభివృద్ధి సూచికలో ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి నార్డిక్ దేశాలు ముందంజలో ఎలా ఉంటున్నాయో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయో గ్రహించాలి. ఒకదేశం అభివృద్ధి విద్య, వైద్య రంగాలపై ఆధారపడి ఉంటుందనే విషయం మరువరాదు. గత రెండు సంవత్సరాలుగా వివిధ దేశాల్లో భారత్ ప్రపంచంలో చాలా వెనుకబడి ఉన్నట్లు అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి. పేదరికంలో 66వ స్థానం, ఆకలి సూచి 107, మహిళాభద్రతలో 133, నిరుద్యోగ రేటు 23.01 శాతం, అవినీతిలో 85వ స్థానం, సంతోషంలో 139, లింగ వివక్షతలో 140వస్థానంలో ఉండుట గమనార్హం. మానవుడు సగౌరవంగా జీవించడానికి మూడుపుటలా తిండి, కనీస అవసరాలతో జీవించాలి అని అనేక అంతర్జాతీయ చట్టాలు, ఆ మాటకు వస్తే భారత రాజ్యాంగం సమానంగా జీవించేందుకు హక్కు ఇచ్చింది. అయినప్పటికీ ఈ డెబ్బైఐదు సంవత్సరాలపాటు దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు, పార్టీలు, నాయకులు, ప్రజలకు కావలసిన కూడు, గూడు గుడ్డ నేటికీ అందించలేకపోవడం దురదృష్టకరం. ఎన్నికలవేళ అనేక వాగ్దానాలు ఇస్తూప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ ఓట్లు దండుకునే పథకాలే అమలు చేస్తూ గద్దెనెక్కుతూ పాలన అందిస్తున్నారు. ఇంకా ఓట్లు అధిక సంఖ్యలో రాబట్టుకునే క్రమంలో ప్రజల మధ్య కుల, మత, జాతి, లింగ, ప్రాంతీయ భాషాచిచ్చులు పెడుతూ లాభం పొందుట పరిపాటిగా మారుతుంది. అంతేగాని దేశ ప్రజలు అందరూ సమానంగా జీవించేందుకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు. కనీసం అందరికీ మంచినీటి సౌకర్యం అందించలేకపోవడం బాధాకరం. అందరికీ సమానమైన నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు కృషి చేయడం లేదు. విద్యావైద్య రంగాలను ప్రైవేటీకరణ చేయడానికి రకరకాల మార్గాలు ప్రవేశపెట్టారు. బడ్జెట్లో నిధుల కేటాయింపులు అరకొరగా ఉండుట గమనార్హం. దీనికిఅంతటికి కారణం దేశంలోని సంపద కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైఉంది. 77శాతం సంపద కేవలం పదిశాతం జనాభా వద్ద ఉండుట గమనార్హం. పబ్లిక్ బ్యాంకులు, ప్రభుత్వాలునిధులు రకరకాల పేర్లతో కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు. ధనికులు భూస్వాములు తీసుకున్న రుణాలు మాఫీ చేయడం, వైండప్, రైట్ చేయడం ద్వారా ప్రజలసొమ్మును కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం జరుగుతుంది. అందరికీ విద్య అందని ద్రాక్షగా ఉండుట వలన చాలామంది అనేక రంగాల్లో వెనుకబడుట జరుగుతుంది. బడుగు బలహీనవర్గాల ప్రజలు, గిరిజనులు అభివృద్ధి నేటికీ ఆమడదూరంలో ఉండుట గమనార్హం. అందరికీ నాణ్యమైన విద్యవైద్యం అందించేందుకు ప్రభుత్వాలు నేటికీ కృషి చేయడం లేదు. హెల్త్‌కేర్, శానిటేషన్, క్లీన్‌వాటర్, ఎనర్జీ, క్వాలిటీ ఎడ్యుకేషన్, మంచి పర్యావరణం, మహిళాభద్రత, అవినీతి రహిత సమాజం, ఉద్యోగఉపాధి అవకాశాలు, లింగవివక్షత లేని సమాజం ఏర్పాటు చేసే విధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా పాటుపడాలి. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రజల కనీస అవసరాలు తీర్చే అంశాలపై దృష్టి సారించాలి. బడ్జెట్లో నిధులు కేటాయింపులు పెంచాలి. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ సంస్థలకు నాయకత్వం వహిస్తున్న భారతదేశం భవిష్యత్తులో వివక్షతలు, అసమానతలు లేని దేశంగా భారత్‌ను నిలుపగలుగుతారని ఆశిద్దాం. ●

# ఆహారాన్ని వృధా చేయడమూ పెద్ద నేరమే

బి.మధుసూదన్ రెడ్డి

అన్నం పరబ్రహ్మస్వరూపం అన్న వేద భూమి భారతం. మెతుకు విలువ తెలిసిన నేల మన దేశం. పళ్లెంలో ఒక్క మెతుకు కూడా మిగల్చకుండా దేవుడి ప్రసాదంలా భావించే రైతు శ్రమ ఫలం ఆదర్శప్రాయం. ఇలాంటి దేశంలో నిరుపేదలకు రెండుపూటల ఆహారం దొరక్క ఆకలి కేకలు పెడుతున్న ఇండియాలో కూడా ఆహారాన్ని వ్యర్థ పదార్థ రూపంలో డస్ట్‌బిన్ పాలు కావడం శోచనీయం. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా 931 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థ పదార్థాంగా, ఇందులో 569 మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు (61శాతం), 244 మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26శాతం), 118 మిలియన్ టన్నుల రిటేల్ ఆహార వ్యర్థాలు (13శాతం) ఉన్నాయని విశ్లేషించబడింది. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121 కేజీలు ఉండగా అందులో 74 కేజీలు గృహవ్యర్థాలు, 32 కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15 కేజీల ఆహారం వ్యర్థం అవుతున్నది. ఇండియాలో 68.7 మిలియన్ టన్నుల (వార్షిక తలసరి ఫుడ్‌వేస్ట్ 50 కేజీలు) ఆహారాన్ని వ్యర్థ పదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పల్లో వేస్తున్నారని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ ఆహార వ్యర్థాల సూచిక-2021 నివేదిక కూడా బహిర్గతపరిచింది. ఏడాదికి 690 మిలియన్ల ప్రజలు ఆకలి కోరల్లో ముఖ్యంగా కొవిడ్-19 కల్లోలం అనంతరం మూడు బిలియన్ల ప్రజలు పోషకాహారానికి దూరంగా ఉన్న వేళ ప్రపంచ ఆహార ఉత్పత్తిలో 17 శాతం ఫుడ్‌వేస్టేజ్ జరగడం విచారకరం. ప్రపంచ ఆకలి సూచీ (గ్లోబల్ హంగర్ ఇండెక్స్) 2022 వివరాల ప్రకారం 121 దేశాల్లో 107వ స్థానంలో భారత్ ఉన్నదని తెలుస్తున్నది. ఇండియాలో వార్షిక తలసరి 50 కేజీల (దేశ ప్రజలు యేడాదికి 68.8 మిలియన్ టన్నులు) ఆహారాన్ని వ్యర్థం చేస్తున్నారని నివేదిక తెలిపింది. అతి తక్కువ ఫుడ్‌వేస్ట్ ఆస్ట్రియాలో వార్షిక తలసరి వ్యర్థాలు 39 కేజీలు ఉండగా, అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలుగా నిర్ణయించబడింది. అమెరికాలో తలసరి ఫుడ్‌వేస్ట్ 9 కేజీలు (19.4 మిలియన్ టన్నులు) చైనాలో యేడాదికి తలసరి ఫుడ్‌వేస్ట్ 64 కేజీలు (91.6మిలియన్ టన్నులు)ఉందని తేల్చింది. గృహాలు, హోటల్స్, రిటేల్ ఔట్‌లెట్స్ ద్వారా ఆహారం వ్యర్థం కావడం జరుగుతోంది. భోజనం తరువాత మిగిలిన ఎముకలు, పీచుపదార్థాలు లాంటి తినడానికి వీలుకాని వ్యర్థాలను బయట వేయడం సర్వసాధారణంగా జరుగుతుంది. కానీ కొన్ని సంపన్న



గృహాలు, శుభకార్యాలు, విందుభోజనాల అనంతరం మిగిలిన శుద్ధ ఆహారాన్ని డస్ట్‌బిన్ లేదా పెంటపాలు చేయడం నేరసమానమని గమనించాలి. ఆహార ఉత్పత్తిలో అపార రైతు శ్రమ, నీటి వినియోగం, ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఆర్థికవనరులు, వ్యవసాయ వనరులు వినియోగించబడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఫుడ్‌వేస్టేజ్‌తో వాతావరణ మార్పులు, ప్రకృతి విధ్వంసం, జీవి వైవిధ్యం, కాలుష్యం, వ్యాపారం, నీటి కొరత, భూసారం ఆర్థిక దుష్ప్రభావం, ప్రభుత్వ యంత్రాంగం, నిధుల వినియోగం, పౌర రైతు సేవలు సంబంధాన్ని కలిగి ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఆహార వ్యర్థాల ఫలితంగా 8-10 శాతం హరితగృహ వాయువులు విడుదలు అవుతున్నాయని విశ్లేషించారు. విపత్తు రివకరీ ప్రణాళికల్లో ఆహార వ్యర్థాలను తగ్గించడం ప్రధాన అంశమని వివరించారు. ఆహారవ్యర్థాలను తగ్గించే యజ్ఞంలో ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు, రైతులు, పౌర సమాజం, దాతృత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయవలసి ఉంటుంది. ఆహార పదార్థాలను ఆలోచించి పరిమితంగా కొనడం, తయారు చేసుకోవడం, అవసరం మేరకే వాడడం, సమతుల పోషకాహారాన్ని ఆస్వాదించడం వంటి చర్యలతో ఆహార వ్యర్థాలు తగ్గించబడటంతోపాటు ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ రక్షణ, ఆర్థిక నష్టనివారణ సిద్ధిస్తాయి. ఆహార పదార్థాల వ్యర్థాలను కట్టడిచేయడం ద్వారా మానవాళికి కాకుండా భూగ్రహానికి కూడా ఎంతో మేలు కలుగడంతోపాటుగా ఆహారభద్రత, వాతావరణ సకారాత్మక మార్పులు, డబ్బు ఆదాయ, నీటి లభ్యత, నేల నాణ్యత, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య స్థాపన, వ్యర్థాల నిర్వహణ లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. అభివృద్ధిచెందిన ధనిక దేశాలతో(తలసరి వార్షిక వ్యర్థాలు 79కేజీలు)పాటు, అభివృద్ధి చెందుతున్న మధ్య ఆదాయ (తలసరి 76 కేజీలు) అల్ప ఆదాయ పేద దేశాల్లో (తలసరి 91 కేజీలు) కూడా గృహ ఆహార పదార్థాలు అతిగా వ్యర్థం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచదేశాల్లో తలసరి వార్షిక గృహ ఆహార వ్యర్థాలు అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలు, రువాండలో 164 కేజీలు, గ్రీస్‌లో 142 కేజీలు, దక్షిణ ఆఫ్రికాలో 134 కేజీలు, బెహారెన్‌లో 132 కేజీలు, టాంజానియాలో 119 కేజీలు, ఇజ్రాయిల్ 105 కేజీలు, ఆస్ట్రేలియాలో 102 కేజీలు, కెన్యాలో 100 కేజీలుగా నమోదు అయ్యాయి. దక్షిణ ఆసియా దేశాల్లో ఇండియాలో గృహ తలసరి వార్షిక వ్యర్థాలు 50 కేజీలు ఉండగా, ఆఫ్ఘనిస్థాన్‌లో 82 కేజీలు, భూటాన్‌లో 79 కేజీలు, శ్రీలంకలో 76 కేజీలు, పాకిస్థాన్‌లో 74 కేజీలు, బంగ్లాదేశ్‌లో 65 కేజీలు రికార్డు అయ్యాయి. అన్నాన్ని జీవ ఇంధనంగా భావించి ఒక్కొక్క మెతుకులో దాగిన కర్షక శ్రమను గౌరవించి, ముద్ద ముద్దలో అన్నదాతకు కృతజ్ఞతలు తెలిపి, ఆకలి లేని లోకాన్ని స్వప్నిస్తూ, ఆహార పదార్థాలను వ్యర్థం కాకుండా జాగ్రత్తపడుతూ, ఆరోగ్య మానవాళిని నిర్మించుకుందాం. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశవ్యాప్తంగా రజకులకు ఎస్సీ హోదా కల్పించాలి




## -జంతర్‌మంతర్ వద్ద నేషనల్ ధోబీ మహాసంఘ్ ఆధ్వర్యంలో మహాధర్నా

**న్యూఢిల్లీ, మార్చి 27:** నేషనల్ ధోబీ మహాసంఘ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఇక్కడి జంతర్ మంతర్ వద్ద మహాధర్నా చేపట్టారు.. ఈ కార్యక్రమానికి నేషనల్ ధోబీ మహా సంఘ్ జాతీయ కన్వీనర్ డాక్టర్ అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఎపి బిసి సంక్షేమం సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావుతోపాటు 11 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ, రజకులు 18 రాష్ట్రాలు, 3కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్సీలు ఉన్నారని అన్నారు. దేశమంతా ఒకే వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తూ వివిధ రాష్ట్రాల్లో ఎస్సీలుగా, ఎస్టీలుగా, ఓబిసిలుగా ఉన్నారన్నారు.. బ్రిటీష్ కాలం నాటి 1931 జనాభా లెక్కల్లోనూ, అస్పృశ్యకుల జాబితాలో ఉన్నామన్నారు. 1950 కేంద్ర ఆర్డినెంట్ ప్రకారం, ఉమ్మడి మద్రాసు రాష్ట్రాల్లోనూ ఎస్సీలుగా ఉన్నామన్నారు. 1953లో ఎటువంటి కమిషన్ లేకుండా నిరాధారంగా ఓబిసిలుగా మార్చారన్నారు.. 1985 లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు కేంద్రానికి సిఫార్సు పంపినారని తెలిపారు. 2008లో హైదరాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని వైఎస్సార్ హామీనిచ్చారన్నారు.. 2014లో ఒరిస్సాలో రజకులను ఎస్సీలో చేర్చటం జరిగిందని, 2014లో తెదేపా ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి, 2018లో త్రిసభ్య కమిటీని వేయటం కూడ జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా తమది ఒకే నినాదమని,' ఒకే కులం ఒకే వృత్తి ఒకే దేశం ఒకే రిజర్వేషన్' మా నినాదమని పేర్కొన్నారు. కొంత కాలంగా రజకులపై దాడులు, హత్యలు, గ్రామబహిష్కరణలు, మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, కులదూషణ ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల జనాభా ఉండి కూడ సామాజిక అణచివేతకు గురవ్వా, విద్య,ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడిన రజకులకు ఎస్సీ హోదా కల్పించాలన్నారు.కార్యక్రమంలో తెదేపా ఎంపి కె.రామోహ్మన్‌నాయుడు, రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రబాబు, ఎపి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, కాంగ్రెస్ మాజీ ఎంపి కమెండో, మహారాష్ట్ర నుంచి షిండే, కర్ణాటక నుంచి హనుమంతప్ప, హర్యానా నుంచి కొలవెరి, ఢిల్లీ రాజు దివాకర్, బిసి నేతలు క్రాంతికుమార్, ప్రజీలాల్, పూర్ణ, ముప్పన, బాలయ్య, డాక్టర్ జాన్‌బాబు, తిరుపతి మక్కెనరాజు,విజయలక్ష్మి, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, పలు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆయన్ను అవమానిస్తే ఊరుకోం



## రాహుల్‌కు ఉద్ధవ్ థాకరే వార్నింగ్!

**ముంబై, మార్చి 27:** నా పేరు సావర్కర్ కాదు..నేను క్షమాపణ చెప్పను అంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీగా అనర్హత వేటు పడిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేసిన సంగతి విదితమే. తమ దేవుడిని అవమానించడం మానుకోకపోతే తమ కూటమిలో పగుళ్లు వస్తాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మేం కలిసివస్తున్నామని రాహుల్‌తో చెప్పాలను కుంటున్నాను. మన బంధానికి బీటలు వారేలా ఎలాంటి ప్రకటనలు చేయొద్దు. వారు రెచ్చగొడుతూనే ఉంటారు. కానీ మన అదుపుతప్పితే, మన దేశం నియంతృత్వ పాలనలోకి జారిపోతుంది అని ఉద్ధవ్ వ్యాఖ్యానించారు. మేం సావర్కర్‌ను దేవుడిలా పరిగణిస్తాం. ఆయన్ను అవమానించడం మానుకోవాలి. భారత్ జోడో యాత్రలో భాగంగా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన సమయంలో మీ వెంట సంజయ్ రౌత్ ఉన్నారు. మేం మీతో ఉన్నాం.

మనం చేస్తోన్న పోరాటం ప్రజాస్వామ్య పరిరక్షణకే. సావర్కర్ మా దేవుడు. ఆయన్ను అవమానిస్తే సహించమని స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను అని ఉద్ధవ్ ఘాటుగానే స్పందించారు. మహారాష్ట్రలో కాంగ్రెస్, ఉద్ధవ్ వర్గం శివసేన, ఎన్సీపీ కూటమిగా ఉన్నాయి.

# బిల్కిస్‌బానో కేసును విచారించిన సుప్రీంకోర్టు

### కేంద్రం, గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు

### దోషులకు రెమిషన్ ఎలా ఇచ్చారో తెలపాలన్న కోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 27:** తనపై అత్యాచారానికి పాల్పడ్డ దోషులను శిక్ష పూర్తి కాకుండానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బాధితురాలు బిల్కిస్‌బానో వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. దీనిపై స్పందన తెలియజేయాలని కేంద్రం, గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసు అనేక సున్నితాంశాలతో ముడిపడి ఉన్నందున సవివరంగా విచారించాల్సిన అవసరమున్నదని జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. దోషులకు రెమిషన్ చట్టప్రకారం జరిగిందా..? అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ' హత్యా నేరాలకు సంబంధించి ఎంతోమంది దోషులు రెమిషన్ లేక యేళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న కేసులున్నాయి. ఇతర కేసుల మాదిరిగానే ఈ కేసులో దోషులకు రెమిషన్ మంజూరు చేసేందుకు ఉన్న నిబంధనలను పాటించారా..? అని కోర్టు ప్రశ్నించింది. దీనిపై తదుపరి విచారణను ఏప్రిల్ 18కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. దోషులకు రెమిషన్ మంజూరుకు సంబంధించిన ఫైళ్లతో సిద్ధంగా ఉండాలని కేంద్రంతోపాటు గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసులో భావోద్వేగాలకు లోబడి తీర్పు ఇవ్వలేం. చట్ట ప్రకారమే ముందుకు వెళ్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2002లో గోద్రా రైలు బోగీలను తగులబెట్టిన ఘటన అనంతరం గుజరాత్‌లో మతకలహాలు జరిగాయి. ఆ సమయంలో బిల్కిస్‌బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్యగావించారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11మందిని దోషులుగా తేలుస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న తీర్పు వెల్లడించింది. దోషులకు జీవిత ఖైదు విధించింది. అయితే, 14 యేళ్లపాటు జైలుశిక్ష అనుభవించిన ఆ 11మందికి గతేడాది ఆగస్టు 15న గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దాంతో, వారు జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో దోషులను రెమిషన్ మీద విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బిల్కిస్‌బానోసహా పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.






# ఇప్పటి వరకు 96 లీటర్ల రక్తం దానం

## 80యేళ్ల మహిళ గిన్నిస్ రికార్డు

**కెనడా, మార్చి 27:** గత ఆరు దశాబ్దాలుగా రక్తం దానం చేస్తున్న ఓ కెనడా మహిళ అరుదైన రికార్డు సృష్టించారు. ఇప్పటివరకూ మొత్తం 96 లీటర్ల రక్తాన్ని దానం చేసిన జోసెఫీన్ మిచాలుక్ (80) తాజాగా గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్నారు. సోసెఫీన్‌పై గిన్నిస్ రికార్డ్స్ వారు పొగడ్తల వర్షం కురిపించారు. ఆమె ఇప్పటివరకూ లెక్కకు మిక్కిలి బాధితుల ప్రాణాలు కాపాడారని చెప్పుకొచ్చారు. 1995లో జోసెఫీన్ తనకు 22 యేళ్ల వయసున్నప్పుడు తొలిసారిగా రక్తదానం చేశారు. తన సోదరి ప్రోత్సాహంతో ఈ నిస్వార్థ చర్యకు పూనుకున్నారు. నాటి నుంచి క్రమంగా తప్పకుండా ఆమె రక్తదానం చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకూ సుమారు 203 యూనిట్ల రక్తాన్ని ఇచ్చారు. ఇది సుమారు 96 లీటర్లకు సమానం. ఎనభయ్యో పడిలో ఉన్నప్పటికీ ఆమె రక్తదానాన్ని కొనసాగిస్తున్నారు. రక్తదానానికి వయోపరిమితి లేకపోవడంతో పాటూ జోసెఫీన్ ఆరోగ్యం కూడా సహకరించడంతో ఆమె సమాజసేవను కొనసాగిస్తున్నారు. నా పేరిట ఓ రికార్డు ఉంటుందని నేనెప్పుడూ ఊహించలేదు. అసలు రికార్డుల కోసం నేను రక్తదానం చేయట్లేదు. అయితే ఇక ముందు కూడా ఇదే మార్గంలో పయనిస్తా' అని ఆమె చెప్పుకొచ్చారు. జోసెఫీన్ బ్లడ్ గ్రూప్ "ఎ" పాజిటివ్. అమెరికా ఆసుపత్రుల్లో ఈ బ్లడ్ గ్రూప్‌కు బాగా డిమాండ్ ఉంది. అమెరికా రెడ్ క్రాస్ నివేదిక ప్రకారం, అమెరికా జనాభాలో 37శాతం మంది బ్లడ్ గ్రూప్ ఇదే.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1803, మృతి నలుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,05,952

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1803 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,05,952కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,64,815 మంది కోలుకోగా 10,300 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,837కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,41,854కి చేరగా,79,91,302 మంది వరకు కోలుకున్నారు.1,48,435మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,33,904కి చేరింది.అందులో 67,59,831మంది కోలుకున్నారు. 71,602మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,76,348కి చేరింది.అందులో 40,35,235 మంది కోలుకున్నారు. 40,321మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,209కి చేరింది.అందులో 35,57,551 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# ఇజ్రాయెల్‌లోనూ కొలీజియం తరహా పోరు

## వెనక్కి తగ్గాలని ప్రధానికి అధ్యక్షుడి ఆదేశం

**జెరూసలేం, మార్చి 27:** యూదు దేశం ఇజ్రాయెల్‌లోనూ భారత్ తరహాలోనే న్యాయనియామకాలు వివాదాస్పంద అవుతున్నాయి. దీంతో అక్కడి బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం న్యాయ సంస్కరణలకు తెరదీసింది. దీన్ని నిరసిస్తూ జనం భారీగా రోడ్లపైకి వచ్చారు. ఈ నేపథ్యంలో న్యాయసంస్కరణలపై వెనక్కి తగ్గాలని ప్రధాని నెతన్యాహును అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్ కోరారు. గత కొంతకాలంగా ఇజ్రాయెల్‌లో భారీ నిరసనలకు దారితీసిన న్యాయవ్యవస్థ వివాదాస్పద సవరణను వెంటనే ఆపాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ సోమవారం ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును కోరారు. ' ఇజ్రాయెల్ ప్రజల ఐక్యత కొరకు, బాధ్యత కొరకు, శాసన ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని మిమ్మల్ని కోరుతున్నాను" అని ట్విట్టర్‌లో అధ్యక్షుడు హెర్జోగ్ తెలిపారు. ఇజ్రాయెల్ చరిత్రలోనే అతిపెద్ద నిరసన తర్వాత హెర్జోగ్ ట్విట్టర్‌లో ఈ ట్వీట్ చేశారు. ప్రభుత్వం తీరు వల్ల భద్రత, ఆర్థిక వ్యవస్థ, సమాజం ముప్పుకు గురవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇజ్రాయెల్ ప్రజలందరికి కళ్లూ నీ మీద ఉన్నాయని, యూదు ప్రజలందరి దృష్టి నీపైనే ఉందని, ప్రపంచం మొత్తం మీపైనే ఉందని ప్రధాని నెతన్యాహును ఉద్దేశించి అధ్యక్షుడు హెర్జోగ్ వ్యాఖ్యానించారు. మితవాద ప్రభుత్వ ప్రణాళికకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్‌లో ఈ వారాంతంలో రికార్డుస్థాయిలో 6,30,000 మంది ప్రజలు వీధుల్లోకి వచ్చారు. న్యాయ సంస్కరణలకు వ్యతిరేకంగా మాట్లాడిన తన కేబినెట్ మంత్రి గాలంట్‌ను కూడా నెతన్యాహు తప్పించారు. సుప్రీంకోర్టు నిర్ణయాలను తోసిపుచ్చడానికి, రాజకీయ నాయకులకు న్యాయ నియామకాలపై సమర్థవంతమైన నియంత్రణను ఇవ్వడానికి ఇజ్రాయెల్ పార్లమెంటు నెస్సెట్‌లో సాధారణ మెజారిటీని అనుమతించే బిల్లుపై పాలక కూటమిలో చీలక తలెత్తింది. ప్రస్తుతం ఇజ్రాయెల్ రాజ్యాంగాన్ని రూపొందించే ప్రాథమిక చట్టాలను ఉల్లంఘించినట్లు భావించే చట్టాన్ని కొట్టేసే అధికారం హైకోర్టుకు ఉంది. న్యాయనిపుణులు, చట్టసభ సభ్యుల మధ్య ఏకాభిప్రాయం తర్వాత న్యాయమూర్తులను నియమిస్తున్నారు. దీన్ని సవరించేందుకు నెతన్యాహు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు నిరసనలకు దారితీశాయి.

# ఇమ్రాన్‌ను సాగనంపాలి, లేకపోతే మేం పోవాలి: పాక్ మంత్రి



**ఇస్లామాబాద్, మార్చి 27:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఉద్దేశించి ఆ దేశ మంత్రి రాణా సనావుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇమ్రాన్ అధికార పార్టీకి శత్రువుగా మారారన్నారు. ఆయనైనా లేక తామైనా రాజకీయ రంగానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ' ఇమ్రాన్ ఖాన్‌ను అయినా రాజకీయాలకు దూరం చేయాలి. లేదా మేమైనా దూరం కావాలి. పిటిఐ లేదా పిఎంఎల్ఎన్ పార్టీ, ఈ రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే ఉండే స్థితికి ఇమ్రాన్ దేశ రాజకీయాలను దిగజార్చారు. పిఎంఎల్ఎన్ ఉనికి ప్రమాదంలో ఉంది. మా పార్టీని రక్షించుకునేందుకు మేం ఎంతవరకైనా వెళ్తాం. ఇమ్రాన్ రాజకీయాలను శత్రుత్వంగా మార్చారు. ఆయనే ఇప్పుడు మా శత్రువు. మేం ఆయన్ను అలాగే చూస్తాం' అని అన్నారు. కాగా ఈ వ్యాఖ్యలపై పిటిఐ పార్టీ ఘాటుగా స్పందించింది. ' అధికార సంకీర్ణ ప్రభుత్వం నుంచి ఇమ్రాన్‌ఖాన్‌కు ప్రాణాపాయం ఉంది. వారు నేరుగా హత్య బెదిరింపులకు దిగారు. ఇమ్రాన్‌పై హత్యకు కుట్ర గురించి ఎవరికైనా అనుమానం ఉంటే, సనావుల్లా చేసిన బెదిరింపులు గమనించాలి. ఒక అధికార పార్టీ ఇలా బహిరంగ బెదిరింపులకు దిగడం గతంలో ఎన్నడూ చూడలేదు' అని పిటిఐ పార్టీ నేతలు మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కొద్ది నెలల క్రితం ఇమ్రాన్ ఖాన్ చేపట్టిన ర్యాలీలో కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. దేశంలో ముందస్తు ఎన్నికలు జరపాలన్న డిమాండ్‌తో లాంగ్‌మార్చ్ చేస్తోన్న సమయంలో ఇమ్రాన్‌ఖాన్ కంటెయినర్‌పై దుండగుడు కాల్పులు జరిపాడు. ర్యాలీలో ప్రజలనుద్దేశించి మాట్లాడేందుకు ఇమ్రాన్ కంటెయినర్ పైకి ఎక్కి నిలబడిన సమయంలో జరిపిన ఈ కాల్పుల్లో ఆయన కాలికి గాయాలయ్యాయి. తనపై జరిగిన హత్యాయత్నం వెనక రాణా సనావుల్లా ఉన్నట్లు ఇమ్రాన్ ఆరోపించారు.

# అనర్హతపై సుప్రీంకు లక్షద్వీప్ మాజీ ఎంపి

**న్యూఢిల్లీ, మార్చి 27:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు నిలబడుతుందా అఏదా అన్నదానిపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఓ కేసులో జైలు శిక్షపడి అనర్హతకు గురైన లక్షద్వీప్ మాజీ ఎంపీ మహమ్మద్ ఫైజల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై ముందస్తు విచారణ చేపట్టాలని కోరగా, సర్వోన్నత న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఫైజల్ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. ఓ హత్యాయత్నం కేసులో ఈ యేడాది జనవరి 11వ తేదీన కవరత్తి సెషన్స్ కోర్టు ఫైజల్‌కు 10 యేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో అదే నెల 13వ తేదీన ఆయనపై లోక్ సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. ఆ తర్వాత ఆయన తన జైలు శిక్షను కేరళ హైకోర్టులో సవాల్ చేయగా, అక్కడ ఆయనకు ఊరట లభించింది. దీంతో అనర్హత వేటుపై ఆయన ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు విధించిన శిక్షపై కేరళ హైకోర్టు స్టే విధించినా, లోక్‌సభ సెక్రటేరియట్ తనపై అనర్హతను ఎత్తివేయలేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతి రోజు పార్లమెంట్‌కు వచ్చినా, తనను భద్రతా సిబ్బంది సభ లోపలికి అనుమతించట్లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. తనపై లోక్‌సభ సచివాలయం విధించిన అనర్హతను తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. కాగా తన పిటిషన్‌పై వెంటనే విచారణ జరపాలని ఫైజల్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ధర్మాసనం వద్ద ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అభ్యర్థనను సుప్రీంకోర్టు అంగీకరించింది.

# అమెరికాలోని గురుద్వారాలో కాల్పులు పలువురికి గాయాలు



**కాలిఫోర్నియా, మార్చి 27:** అగ్రరాజ్యం అమెరికాలో మళ్లీ తుపాకీ మోత మోగింది. ఓ గురుద్వారాలో కాల్పుల కలకలం చోటు చేసుకుంది. కాలిఫోర్నియాలోని శాక్రమెంటో కౌంటీలో జరిగింది. దుండగులు ఇద్దరిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రగాయాలైన వారిద్దరిని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ముగ్గురు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు అనుమానిస్తున్నారు. అయితే జాతి విద్వేష ఆరోపణలను పోలీసులు కొట్టిపారేశారు. ఇదిలా ఉండగా, ఖలిస్థానీ సానుభూతిపరుడు అమృత్‌పాల్‌ను అరెస్టు చేసేందుకు భారత్‌లో ముమ్మర ప్రయత్నాలు జరుగుతుండగా, పలు దేశాల్లో ఖలిస్థానీ అనుకూలవాదులు ఆందోళనలకు దిగుతున్న విషయం విదితమే. అమెరికాలనూ ఈ ఆందోళనకారులు వీరంగం సృష్టించారు. వాషింగ్టన్‌లో భారత రాయబార కార్యాలయంపై దాడి చేసేందుకు ఖలిస్థానీ అనుకూలవాదులు విఫలయత్నం చేసిన విషయం విదితమే. ఈ పరిణామాల వేళ, ఇప్పుడు గురుద్వారాలో కాల్పులు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది.

# యెడియూరప్ప ఇంటిపై రాళ్ల దాడి

### ఆందోళనకారులపై లాఠీచార్జి

### ఎస్‌సి అంతర్గత రిజర్వేషన్లకు నిరసనగా ఆందోళన

### నిరసనకారులపై కఠిన చర్యలొద్దని ఎస్‌పికి యెడియూరప్ప సూచన



శివమొగ్గ, మార్చి 27: కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప నివాసం, కార్యాలయంపై రాళ్లదాడి జరిగింది. భారీ సంఖ్యలో ఆందోళనకారులు ఆయన నివాసం వద్దకు చేరుకొని రాళ్లు విసిరారు. సోమవారం మధ్యాహ్నం శివమొగ్గజిల్లా షికారిపురలోని ఆయన నివాసం వద్ద ఈ ఘటన జరిగింది. కర్నాటకలోని బిజెపి ప్రభుత్వం 17 శాతం ఉన్న ఎస్‌సి కోటాలో అంతర్గత రిజర్వేషన్లు తీసుకు రావడాన్ని వ్యతిరేకిస్తూ బంజారా, భోవి సామాజిక వర్గాలకు చెందినవారు ఈ ఆందోళన చేపట్టారు. ఇంటిపైకి రాళ్లు విసరడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు నిరసనకారుల్ని చెదరగొట్టేందుకు లాఠీచార్జ్ చేశారు. ఆ ప్రాంతంలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు. ఎస్‌సిలకు విద్య, ఉద్యోగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను వర్గీకరించాలని కర్నాటక ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి సిఫారసు చేసింది. దాని ప్రకారం ఎస్సీలకు కల్పిస్తున్న 17 శాతం రిజర్వేషన్లను జాబితాలోని ఆయా కులాలకు విభజించి వర్గీకరిస్తారు. దీనికి సంబంధించి ఎజె సదాశివ కమిషన్‌ను బసవరాజ్‌బొమ్మై ప్రభుత్వం నియమించింది. కమిషన్ నివేదిక ఆధారంగానే వర్గీకరణ చేపట్టినట్లు భావిస్తుండగా.. అందులో కొన్ని మార్పులు చేశామని ప్రభుత్వం చెబుతోంది. కేబినెట్ సబ్‌కమిటీ సూచించిన ప్రకారం మార్పులు చేశామని అంటోంది. ఆ ప్రకారం బంజారా, భోవి వర్గాలకు నష్టం జరగదని చెబుతోంది. ఎస్‌సి రిజర్వేషన్లు 15 శాతం ఉండగా, 17 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం పేర్కొంది. ఆందోళనకారులపై కఠిన చర్యలు తీసుకోవద్దని జిల్లా ఎస్పీతోపాటు కలెక్టర్‌కు తాను సూచించానని యడియూరప్ప తెలిపారు. బంజారా నేతలతో మాట్లాడ్తానని, సమాచార లోపం వల్లే వారు ఆందోళనకు దిగారని ఆయన అన్నారు. ఒకటి, రెండు రోజుల్లోనే వారి బాధల్ని తెలుసుకొని పరిష్కరిస్తానని, బంజారా నేతల్ని ముఖ్యమంత్రి వద్ద మాట్లాడిస్తానని యడియూరప్ప తెలిపారు.



# ప్రతిపక్షాల నిరసనలతో అట్టుడికిన ఉభయసభలు

- ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వాయిదా
- నల్లదుస్తులతో హాజరైన కాంగ్రెస్ ఎంపీలు
- ఖర్గే చాంబర్‌లో ప్రతిపక్షాల భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 27:** పార్లమెంట్ ఉభయసభల్లో సోమవారం కూడా వాయిదాల పర్వం కొనసాగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన లోక్‌సభ ప్రతిపక్షాల ఆందోళనల మధ్య కొన్ని నిమిషాలకే వాయిదా పడింది. సాయంత్రం 4 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా, ప్రతిపక్ష సభ్యులు నిరసనకు దిగడంతో స్పీకర్ ఓంబిర్లా సభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాజ్యసభలోనూ ప్రతిపక్షాల నిరసనలు కొనసాగాయి. దాంతో, మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభమైనా, ప్రతిపక్షాల ఆందోళనలు ఆగకపోవడంతో మంగళవారం ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దుకు నిరసనగా పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఆందోళనలను ఉధృతం చేశాయి. అదానీ వ్యవహారంపైనా ప్రతిపక్ష సభ్యులు గట్టిగా నినాదాలు చేశారు. ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనకు దిగారు. కొందరు సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. పరిస్థితి గందరగోళంగా మారడంతో ఉభయసభలు ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వాయిదా పడ్డాయి. రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా కాంగ్రెస్ సభ్యులు నల్లదుస్తుల్లో పార్లమెంట్‌కు హాజరయ్యారు. ' ప్రజాస్వామ్యాన్ని రక్షించండ్హి అంటూ ప్రతిపక్షాల ఎంపీలు కూడా కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు. అదానీకి మోడీతో ఉన్న సంబంధాలపై రాహుల్‌గాంధీని మాట్లాడకుండా చేనయడానికే అధికార బిజెపి కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ సభ్యులు ఆరోపిస్తున్నారు. పార్లమెంట్‌లోని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్‌ఖర్గే కార్యాలయంలో ప్రతిపక్షాల ఎంపీలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు కూడా పాల్గొన్నారు. రాహుల్ అనర్హతపై ఉమ్మడి వ్యూహం అనుసరించడంపై ప్రతిపక్షాలు చర్చించాయి. ఖర్గే కార్యాలయంలో సమావేశమైనవారిలో డిఎంకె, సమాజ్‌వాదీపార్టీ, ఆర్‌జెడి, జెడియు, సిపిఐ(ఎం), సిపిఐ, ఆమ్ ఆద్మీపార్టీ, ఎన్‌సిపి, శివసేన(ఉద్ధవ్ వర్గం), బిఆర్‌ఎస్ ఎంపీలున్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమికి దూరంగా ఉంటూ వచ్చిన టిఎంసితోపాటు బిఆర్‌ఎస్ ఎంపీలు ఈసారి కలిసి రావడం గమనార్హం. ఈ రెండు పార్టీలు కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అంతా మీ దయ వల్లే! - ఢిల్లీ అభివృద్ధిపై బిజెపి ఎమ్మెల్యేలనుద్దేశించి కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు



**న్యూఢిల్లీ, మార్చి 27:** ఢిల్లీలో 65 యేళ్లలో జరగని అభివృద్ధిని ఆప్ ప్రభుత్వం 8 యేళ్లలో చేసి చూపించిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ప్రపంచంలోని పెద్ద నగరాల్లోని రవాణా వ్యవస్థ తరహాలో ఢిల్లీ రవాణా వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ మెట్రో ఏర్పాటులో కేంద్రం సహకారం గురించి బిజెపి ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. వారికి కేజ్రీవాల్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ' మీకో నమస్కారం..అంతా మీ దయ వల్లే జరిగింది. 2014 తర్వాతే ఆకాశం, భూమి, చంద్రుడు, నక్షత్రాలు, ఈ ప్రపంచం ఏర్పడ్డాయి..అంతా మీద్లే అని కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ అధికారం చేపట్టిన (2014) తర్వాతే దేశం వేగంగా పురోగతి సాధించిందంటూ బిజెపి సాగిస్తున్న ప్రచారాన్ని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. ఢిల్లీలో 8 యేళ్లలో కొత్తగా 28 ఫ్లైఓవర్లతోపాటు మెట్రోను 390 కిలోమీటర్లమేర విస్తరించామని కేజ్రీవాల్ తెలిపారు. 1998 నుంచి 2015 వరకు 143 స్టేషన్లతో 198 కిలోమటర్లు మెట్రో నిర్మాణం జరిగితే..2015 నుంచి 2023 వరకు 286 స్టేషన్లతో 390 కిలోమీటర్ల మెట్రో విస్తరణ జరిగిందని వివరించారు. 747 కాలనీల్లో పారిశుధ్యం కోసం స్యూయేజ్ ట్రీట్‌మెంట్ సామర్థ్యాన్ని రెండింతలు చేశామని తెలిపారు. 8 యేళ్లలో 5138 కిలోమీటర్లమేర వాటర్ పైప్‌లైన్స్ ఏర్పాటు చేశామన్నారు.

# నమీబియా నుంచి తెచ్చిన ఆడ చీతా సాశా మృతి



**భోపాల్, మార్చి 27:** గతేడాది సెప్టెంబర్‌లో నమీబియా నుంచి మన దేశానికి తీసుకొచ్చిన 8 చీతాల్లో ఒకటి మరణించింది. ' సాశా అనే ఆడ చీతా సోమవారం అనారోగ్యంతో మరణించిందని అటవీశాఖ అధికారి ఒకరు వెల్లడించారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో అది ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన తెలిపారు. జనవరి 22న సాశా అస్వస్థతతో కనిపించింది. దాంతో, ఆరోగ్య పరీక్షల నిమిత్తం క్వారంటైన్‌లోకి తరలించాం. మూత్ర పిండాల సమస్య ఉన్నట్లు తేలింది.

భారత్‌కు తీసుకురావడానికి ముందే ఈ సమస్య ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందని ఆ అధికారి పేర్కొన్నారు. నమీబియా నుంచి 4..6 యేళ్ల వయసున్న ఐదు ఆడ, మూడు మగ చీతాలను తీసుకొచ్చారు.

# పుదుచ్చేరిలో బిజెపి స్థానికనేత హత్య

**పుదుచ్చేరి, మార్చి 27:** పుదుచ్చేరిలో బిజెపి స్థానిక నేత ఒకరు దారుణ హత్యకు గురయ్యారు. మంగళం నియోజకవర్గంలో బిజెపి పార్టీ వ్యవహారాలు చూసే సెంథిల్‌కుమారన్ ఆదివారం రాత్రి 9 గంటల 34 నిమిషాల సమయంలో హత్యకు గురైనట్లు సిసిటివి ఫుటేజ్‌లో రికార్డయింది. మూడు బైక్‌లపై వచ్చిన ఏడుగురు వ్యక్తులు మొదట పొగ బాంబుల్ని అతనిపైకి విసిరి, ఆ తర్వాత మారణాయుధాలతో హత్యగావించారు. పుదుచ్చేరిలోని విల్లియనూర్ సమీపంలో ఈ ఘటన జరిగింది. కన్నగి హైస్కూల్ సమీపంలోని శ్రీహరిహరన్ స్వీట్స్ దుకాణం ముందు దుండగులు సెంథిల్‌పై దాడికి పాల్పడ్డారు.



డిజిపి కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో అదనపు డిజిపి అభిలాష్‌బిస్త్, డిఐజి రమేష్ తదితరులు

## డిజిపి కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** డిజిపి కార్యాలయంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటయ్యింది. వాసవి ఆసుపత్రి యాజమాన్యం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని డిజిపి అంజనీకుమార్ ప్రారంభించారు. డిజిపి కార్యాలయ సిబ్బందితో పాటు సిఐడి, ఇంటెలిజెన్స్, పోలీసు హౌసింగ్ బోర్డు, కమ్యూనికేషన్స్ విభాగాలకు చెందిన సిబ్బంది ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి అంజనీకుమార్ మాట్లాడుతూ పోలీసులు నిత్యం విధి నిర్వహణలో అనేక రకాల ఒత్తిళ్లతో సతమతమవుతున్నారని, ఈ క్రమంలో అందరు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని కోరారు. ఈ క్రమంలో పోలీసులు విధిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యం విషయంలో పోలీసులు జాగ్రత్తగా వుండాలని డిజిపి కోరారు. కాగా వాసవి ఆసుపత్రి తరపున పలువురు వైద్యులు పాల్గొ ని 11 రకాల పరీక్షలు చేశారు. రెండు రోజుల పాటు ఈ శిబిరం వుండనుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో పోలీసు క్రీడలు, సంక్షేమ విభాగం అదనపు డిజిపి అభిలాష్ బిస్త్, డిఐజి రమేష్, వాసవి ఆసుపత్రి వైద్యులు నారాయణ, జానకీరాం, శిల్పి భాటియా, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎస్‌సి ప్రశ్నపత్రాలను తీసుకోవడాన్ని శ్రీరామనవమి నుంచి మార్చాలి

### ప్రభుత్వానికి టిపియుఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో.. వాటికి సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఈ నెల 30న తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. అయితే ఈ నెల 30న శ్రీరామనవమి పర్వదినం ఉన్నందున అదేరోజున ఎస్ఎస్‌సీ ప్రశ్నపత్రాలను తీసుకోవడాన్ని మరో రోజుకు మార్చాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శ్రీరామనవమి రోజున ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాలకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్స్(సీఎస్), డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్ (డీవో) ప్రశ్నపత్రాలను తీసుకోవాల్సి ఉందని.. కాబట్టి పండుగ రోజు కాకుండా ప్రశ్నాపత్రాలను తీసుకోవడానికి మరుసటిరోజు మార్చి 31(శుక్రవారం)కు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సిపిఎస్ సాధన కోసం ఆరు నెలల కార్యాచరణ

**జులై మొదటి వారంలో సంకల్ప బస్ యాత్ర**

**రాష్ట్ర కార్యవర్గంలో తీర్మానం**

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** పాత పెన్షన్ స్కీమ్(సీపీఎస్) సాధించే వరకు పోరాటం ఆపేది లేదని నేషనల్ మూవ్‌మెంట్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ స్పష్టం చేశారు. సీపీఎస్ సాధన కోసం 6 నెలల భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేసినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి తెలంగాణ సీపీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ తెలిపారు.
సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్‌తోపాటు 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ మీటింగ్ జరిగిందన్నారు. పెన్షన్ హామీలేని మార్కెట్ ఆధారిత పెట్టుబడిదారి పెన్షన్ విధానాన్ని రద్దు చేసే వరకు ఉద్యమం విశ్రమించలేదని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి సీపీఎస్‌పై కమిటీ ఏర్పాటు చేస్తామని పార్లమెంటులో చెప్పినదాన్ని బట్టి చూస్తే సీపీఎస్ విధానం లోప భూయిష్టమైన దనేది స్పష్టమవుతుందనానరు. సీపీఎస్ విధానంలో సవాలక్ష లోపాలున్నాయన్నారు.
ఉద్యోగులకు ఏమాత్రం పదవీ విరమణ అనంతరం భద్రత కల్పించదని ఆవేదన వ్యక్తం చేవారు. ఇవి కేవలం కార్పొరేట్లకు ద్రవ్య ప్రవాహం కొరకు ఏర్పాటు చేసిన పెన్షన్ వ్యవస్థ అని స్థితప్రజ్ఞ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల రూ. 20వేల కోట్ల పెన్షన్ ఫండ్ ఎన్ఎస్‌డీఎల్ ద్వారా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులుగా ఉందని.. సీపీఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తే ఖజానాకు పెన్షన్ ఫండ్ చేకూరుతుందని.. తద్వారా ప్రజా ప్రయోజనాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. పాత పెన్షన్ రాజ్యాంగ హక్కు అనే అంశంతో ఏప్రిల్ 16న 33 జిల్లా కేంద్రాల్లో పెన్షన్ కాన్సిట్యూషనల్ మార్చ్ పేరుతో ర్యాలీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మే నెలలో చలివేంద్రాలను ఏర్పాటుతో నిరసన తెలిపాలని నిర్ణయించారు. జూన్ రెండో వారంలో పాత పెన్షన్ సంకల్ప సాధన యాత్రకు డివిజన్‌ల వారీగా సదస్సులను నిర్వహించనున్నట్టు చెప్పారు. జులై మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా పాత పెన్షన్ సాధన బస్‌యాత్రను చేపటనున్నట్టు తెలిపారు. ఆగస్టు 23న హైదరాబాద్‌లో సీపీఎస్ సాధన కోసం పెన్షన్‌పై రాజకీయ పార్టీల నిర్ణయం కోసం రాజకీయ రణరంగ మహాసభను నిర్వహించాలని నిర్ణయించినట్టుతెలిపారు. అన్ని రాష్ట్రాల సీపీఎస్ ఉద్యోగులతో కలిపి అక్టోబర్ 1న న్యూఢిల్లీలో పెన్షన్ శంఖ్‌నాథ్‌ను నిర్వహించనున్నట్టు ఎన్ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ తెలిపారు.

# ఇరిగేషన్ జిఓ 112ను రద్దు చేసేదాకా పోరాటం

- సీనియారిటీ ప్రకారమే డిఇఇలుగా ప్రమోషన్ ఇవ్వాలి
- అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ డిమాండ్



జిఓ రద్దు చేయాలని నిరసన తెలుపుతున్న ఇంజినీర్లు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా రిక్రూట్ అయ్యి 15ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నా ప్రమోషన్ల ఇవ్వకుండా వారి స్థానంలో కారుణ్య నియామకాలు పొంది ఇప్పుడు ఏఈలుగా ఉన్నటువంటి వారిని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డిఈఈ)లుగాప్రమోషన్లు ఇచ్చేలా తెచ్చిన జీవో 112ను వెంటనే రద్దు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం కేంద్రకమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా సంబంధిత జిల్లా ప్రెసిడెంట్లు ,జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఆయ జిల్లా కేంద్రాల్లోని కార్యాలయాల వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా హైదరాబాద్ జలసౌధ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు బండి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎల్.నాగరాజు, ట్రెజరర్ వై.సంతోష్‌రెడ్డిలు మాట్లాడుతూ సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా ఏఈఈల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్న జీవో 112 వెంటనే రద్ద చేయాలన్నారు. అలాగే 15ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకుని సీనియార్టీ ప్రకారం అర్హులుగా ఉన్న 2008 బ్యాచ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకి డిపిసి కండక్ట్ చేసి డిఈఈలుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా ఇంజనీర్లకు రావల్సి న ఏహెచ్ఆర్ఏ, ఏజెన్సీ ఏరియా అలవెన్స్ ని అకారణంగా నిలిపివేశారని సంబంధిత శాఖాధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. గత కొన్నేళ్లుగా ఇంజనీర్లకు చెల్లించాల్సి న టి.ఏ బిల్లునుసైతం చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించిన ఇంజనీర్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని లేకుంటే భారీ నిరసన కార్యక్రమం చేపడాతమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్, తెలంగాణ ఇరిగేషన్ గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ అసోసియేషన్ల నాయకులు, చక్రధర్, టివి ప్రసాద్‌లు హాజరై ఎఇఇల నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.




బిసి కమిషన్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న నాయకులు

## ముదిరాజ్ కులస్తులను బిసి-ఎలో చేర్చాలి

### బిసి కమిషన్ ముందు ముదిరాజ్ సంక్షేమ సమితి నిరసన

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** ముదిరాజ్ కులస్తులను బిసి ఏకేటగిరిలో చేర్చాలని ముదిరాజ్ సంక్షేమ సమితి డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం ఖైరతాబాద్‌లోని బిసి కమిషన్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్, శివ ముదిరాజ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో 14శాతం ఉన్న ముదిరాజ్‌ల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. బిసిడి కేటగిరీలో ముదిరాజ్‌లు కొనసాగడం వల్ల ,ఉపాధి అవకాశాల్లో అన్యాయానికి గురవుతున్నామన్నారు. ఈసమస్యను రాష్ట్ర ప్రభుత్వం బిసి కమిషన్ పరిధిలోకి తీసుకువచ్చి ఆరునెలలు గడుస్తున్నా గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చేందుకు నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఈవిషయంలో జోక్యం చేసుకుని బిసిఏ గ్రూప్‌లో రిజర్వేషన్ల శాతాన్ని పెంచి ముదిరాజ్‌లను బిసిఏ గ్రూప్‌లో చేరుస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌లు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమసమితి నాయకులు గోనెల కుమార్, సినేటి శ్రీనివాస్, కిరణ్, పురానాపూల్ రమేష్, నర్సింహులు, వినోద్‌కుమార్, సంపత్, మధు, కోట్ల పుష్పలత,బండి కృష్ణ,కుంట నవీన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

### నగరంలో అగ్ని ప్రమాదాల నివారణకు

## జిహెచ్‌ఎంసి ప్రత్యేక చర్యలు

### చిన్న వ్యాపారస్తులు తప్పనిసరిగా మిటిగేషన్, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకోవాలి

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** నగరంలో అన్ని ప్రమాదాల నివారణకు జిహెచ్‌ఎంసి ప్రత్యేక చర్యలు ప్రారంభించింది. ముందుగా చిన్నచిన్న వ్యాపారస్తులు సుమారు 100 స్క్వైర్ మీటర్లు విస్తీర్ణం ఉన్న భవనాలు తప్పనిసరిగా ఫైర్ మిటిగేషన్, సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకోవడం సోమవారం ప్రారంభమైంది. చిన్న, చిన్న షాపులు, వ్యాపారం చేసుకునే ఇంటి యజమానులు గానీ అద్దెకు తీసుకుని 100 స్క్వైర్ మీటర్ల కంటే తక్కువ గానీ అంతకంటే ఎక్కువ ప్లింత్ ఏరియాలో వ్యాపారం చేసుకునే వారు అగ్నిప్రమాదాల నివారణకు ఎవరికి వారే స్వయంగా స్వయంగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని సర్టిఫికెట్ పొందే అవకాశం ఉంది. ఈ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్ ద్వారా జారీ అవుతుందన్నారు. ఈ విషయంలో ప్రతి వ్యాపారస్తుడు ముందుకు రావాలని కోరారు. మొదటగా వెబ్‌సైట్‌ను క్లిక్ చేసి సెలక్ట్ చేయాలని, లేదంటే లింక్‌ను క్లిక్ చేసి లాగిన్ కావాలి. మొబైల్ నెంబర్ ఎంటర్ చేస్తే ఓటిపి వస్తుంది, ఓటిపిని నమోదు చేయాలి.అగ్ని పరికరాలకు సంబందించిన ఏజెన్సీ జాబితా నుంచి తమకు నచ్చిన ఎంపానెల్ ఏజెన్సీ సెలక్ట్ చేసుకోవాలి. అర్జిదారుడు ఇంటినెంబర్ కలిగి ఉంటే ఇంటి టాక్స్ ఇండక్షన్‌ను నమోదు చేయాలి. ఒకవేల టిన్ నెంబర్ లేని పక్షంలో షాప్ ఎస్టాబ్లిష్‌మెంట్, అడ్రస్, సర్కిల్, జోన్‌ను ఎంపిక చేసుకున్న తరువాత ఎంపానల్ ఏజెన్సీని సెలక్ట్ చేసుకుని కన్ఫర్మ్ చేసుకోవాలి. ఎంపానల్ ఏజెన్సీ నీ సెలక్ట్ చేసుకున్న తరువాత ఏజెన్సీ తమ షాపు వద్దకు వచ్చి అగ్ని ఆర్పే పరికరాన్ని ఫిట్టింగ్ చేసుకున్న తరువాత ఆ ఏజెన్సీ ఫిట్టింగ్ చేసినట్లు వెబ్‌సైట్‌లో నమోదు చేస్తారు. తరువాత ఫైర్ మిటిగేషన్/సేఫ్టీ సర్టిఫికెట్ ఆన్‌లైన్‌లో జనరేట్ అవుతుంద న్నారు. ఆ తరువాత తమ అప్లికేషన్ స్టేటస్ రిపోర్టులో చూసుకోవచ్చు. జనరేట్ అయిన సేఫ్టీ సర్టిఫికేట్ డౌన్‌లోడ్ చేసుకుని షాప్‌లో డిస్‌ప్లే చేసుకోవాలి.

# వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి అండగా ప్రభుత్వం



**కంటోన్మెంట్‌తో కలిసి 143 పురపాలక సంస్థల్లో 1,77,503 స్వయం సహాయక సంఘాలు**

**ఈ సంఘాల్లో 18,02,284 మంది మహిళలు సభ్యులు**

**పట్టణ ప్రగతి కింద 618 వెండింగ్ జోన్లు అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం**

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** అన్ని వర్గాలు అక్కునచేర్చుకునే నిలయాలుగా తెలంగాణ నగరాలు, పట్టణాలు గుర్తింపు తెచ్చుకున్నాయి. వైవిధ్యమైన విశిష్టమై, సమ్మిళిత జీవన శైలికి కలిగిన అర్బన్ ఏరియాలలో జీవిస్తున్న పేద, కుటుంబాలు, వీధి వ్యాపారాలు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నది. వారందరినీ సంఘటితం చేసి ఆర్థికంగా ఎదిగేందుకు ఇతోధికంగా చేయూత నందిస్తుందన్నారు. లక్ష్యాలను మించి బ్యాంకు లింకేజీ కల్పిస్తుందన్నారు. కంటోన్మెంట్ ఏరియాతో కలిపి రాష్ట్రంలోని 143 పురపాలక సంస్థల్లో 1,77,503 స్వయం సహాయక సంఘాలలో 18,02,284 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. 2021-22లో నిర్దేశించబడిన రూ.1507కోట్ల బ్యాంకు లింకేజీకి మించి 33,324 సంఘాలను రూ.2429 కోట్ల బ్యాంకు లింకేజీ కల్పించారు. 2022-23లో పేర్కొన్న రూ.1745 కోట్ల లక్ష్యానికి మించి మొత్తం 26,016 అర్బన్ స్వయం సహాయక సంఘాలకు రూ.2083 కోట్ల బ్యాంక్ లింకేజీ కల్పించారు. పట్టణ ప్రగతి కింద వీధి వ్యాపారులను గుర్తించి ప్రభుత్వం రుణ సదుపాయం కల్పిస్తుంది. పట్టణ ప్రగతిలో 618 వెండింగ్ జోన్‌లు గురితనంచి 2676 షెడ్‌లను ప్రభుత్వం మంజూరు చేసింది, ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో అర్బన్ జనాభాలో 4,24 శాతం అంటే 6,22,476 మంది వీధి వ్యాపారున్నట్లు గుర్తించారు. వీధి వ్యాపారులు రుణాలు మంజూరులో తెలంగాణ రాష్ట్రం ముందుంది. మొదటి విడత రుణాల కింద రూ.10000, రుణాల పంపిణీ లక్ష్యం 3,40,000 వీధి వ్యాపారులకు మించి 3,51,467 అంటే 103శాతం రూ.351.46కోట్లు పంపిణీచేసి దేశంలో మొదటి విడత రుణాలు పంపిణీని 100శాతం సాధించిన రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది.
లక్ష కంటే తక్కువ జనాభా ఉన్న పట్టణాలు కేటగిరిలో మొదటి పది స్థానాల్లో సిరిసిల్ల, సిద్దిపేట, నిర్మల్, కామారెడ్డి, బోధన్, జహీరాబాద్, మంచిర్యాల, పాల్వంచ, సంగారెడ్డి, ఆర్మూర్‌లు నిలిచాయి. ప్రధాన పట్టణాలు, నగరాల విభాగంలో 10లక్షల వరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ దేశంలో మొదటి స్థానంలో ఉండగా, నిజామాబాద్ తొమ్మిది స్థానంలో ఉంది. 40లక్షల జనాభా ఉన్న మెగా సిటీ విభాగంలో జిహెచ్‌ఎంసి మూడవ స్థానంలో ఉంది. రెండవ విడత రుణాలు రూ.20వేల చొప్పున, 1,21, 672 వీధి వ్యాపారులకు రూ.242.62 కోట్లు మంజూరు చేసింది. వీధి వ్యాపారులను ఆర్థికంగా మరింత బలోపేతం చేయుటకు మూడవ విడత రుణాలు కింద రూ.50వేల చొప్పున 2214 మందికి రుణాలు ఇప్పించారు. రుణాల రికవరీ, డిజిటల్ చెల్లింపులలో కూడా వీధి వ్యాపారులు ముందున్నారు. డిజిటల్ లావాదేవీలు జరిపినందుకు దేశవ్యాప్తంగా ఉన్న వీధి వ్యాపారులకు లభించిన రూ.23కోట్ల నగదు ప్రోత్సాహకంలో తెలంగాణలోని వీధి వ్యాపారులు రూ.4.50 కోట్లు పొందారు. అదేవిధంగా లభించిన వడ్డీ రాయితీ రూ.66.56 కోట్ల తెలంగాణ రాష్ట్రంలోని వీధి వ్యాపారులు రూ.9.26కోట్లు పొందారు. స్థానిక వినియోగదారులకు, వీధి వ్యాపారులకు, వాహనాల రాకపోకలకు సౌకర్యంగా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రగతి కింద మౌలిక సదుపాయాలతో 618 స్ట్రీట్ వెండింగ జోన్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది.
స్వయం ఉపాధి కార్యక్రమం కింద సహాయక సంఘాలతో పురపాలికల్లో రూ.140కోట్లతో 15,674 సూక్ష్మ పరిశ్రమల యూనిట్లు ఏర్పాటు చేశారు. 2022-23లో రూ.16.20కోట్లతో 1584 యూనిట్లు నెలకొల్పారు. కోవిడ్ సమయంలో 66,265 స్వయం సహాయక సంఘాలకు రూ.37.23 కోట్లను క్రెడిట్ సపోర్టుగా అందించారు. స్కిల్ డెవలప్‌మెంట్, ప్లేస్‌మెంట్ ద్వారా ఉపాధి కింద 37,512 మంది అభ్యర్థులు శిక్షణ పొందగా, 17,233 మంది అభ్యర్థులు ప్లేస్‌మెంట్ పొందారు.

### విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లు, ఉద్యోగుల

## సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ



**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లు, ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కారం కోసం అనేక నెలలుగా ఆందోళన చేస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. దాదాపు 23వేల మందికిపైగా ఉన్న వీరి సమస్యల పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గర్హనీయం అన్నారు. ఆర్టిజన్లు, ఉద్యోగుల పట్ల విద్యుత్ శాఖ యాజమాన్యం, రాష్ట్ర సర్కార్ కనీసం శ్రద్ధ చూపకపోవడం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మీ ప్రభుత్వ వైఖరిని కనబరుస్తుందనన్నారు. జిపిఎస్, పిఆర్‌సి వంటి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తుందన్నారు. 1999 నుండి 2004 మధ్య కాలంలో విద్యుత్ సంస్థల్లో నియమితులైన వారికి జిపిఎస్ సౌకర్యం కల్పించాలని, ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌లు న్యాయబద్ధమైనవన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారు. అనేక సమస్యలు, ఇబ్బందులు ఉన్నా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాలనలో విద్యుత్ శాఖ అత్యంత కీలకమైనదన్నారు. ఆర్టిజన్లు, విద్యుత్ ఉద్యోగులు సమ్మెలోకి దిగితే మొత్తం రాష్ట్ర పాలన యంత్రాంగమే కుప్పకూలు తుందన్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సి న డిఏ బకాయిలు ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కొత్త పిఆర్‌సి గురించి ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు. దేశంలోనే మెరుగైనా వైద్య సదుపాయం అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకొనే మీ ప్రభుత్వం ఉద్యోగులు కొరుతున్న నగదు రహిత మెడికల్ పాలసీకి ఎందుకు వెనకాడుతుందన్నారు. పదవి విరమణ సహా ఉద్యోగులకు ఇవ్వాల్సి న ఇన్‌సెంటీవ్‌లు, పిఆర్‌సి, జిపిఎస్ వంటి సమస్యల విషయంలో ప్రభుత్వం వెంటనే ఉద్యోగులు, ఆర్టిజన్లతో చర్చలు జరపాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. తమ న్యాయమైన కోరికలు పరిష్కరించని పక్షంలో తెలంగాణ ఉద్యోగులు ఈ ప్రభుత్వం తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

# తెలుగు వర్సిటీలో ఏప్రిల్ 26 నుంచి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 27, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు, నటసార్వభౌమ పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలను 2023 ఏప్రిల్ 26, 27, 28 తేదీల్లో మూడురోజులపాటు నాంపల్లి, పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులతోపాటు గత 37 సంవత్సరాలుగా ఆయా శాఖల్లో చదువుకున్న విద్యార్థులతో కలిపి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు.
తెలుగుశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, కవితారచన; సంగీతశాఖ గాత్ర, వాద్యసంగీతం, లలితగీతాలు, సినిమా పాటలు; రంగస్థల కళలశాఖ ఏకపాత్రాభినయం, మిమిక్రీ, పద్యపఠనం, లఘుచిత్రాల నిర్మాణం, మైమ్; శిల్పం-చిత్రలేఖనశాఖ పెయింటింగ్, పోస్టర్, లోగో మేకింగ్, రంగవల్లులు; నృత్యశాఖ కూచిపూడి నృత్యం, ఆంధ్రనాట్యం; జానదపకళలశాఖ జానపద వాద్యం, ఇంద్రజాలం, జానపదగేయాలు, జానపద నృత్యం, జానపద వస్తుప్రదర్శన; యోగశాఖ యోగాసనాలు; జర్నలిజంశాఖ తారక రామారావు చలనచిత్రాలు-సామాజిక స్పృహ-చర్చాగోష్టి; జ్యోతిష్యశాఖ జ్యోతిషం-శాస్త్రీయాంశాలు చర్చాగోష్టి; భాషాశాస్త్ర శాఖ తెలుగుభాష ఔన్నత్యం చర్చాగోష్టి. ఈ అంశాలలో పోటీల్లో పాల్గొనడానికి విశ్వవిద్యాలయంలోని ప్రస్తుతం చదువుతున్న, పూర్వ విద్యార్థులు తాము పోటీల్లో పాల్గొనదలచిన అంశం, ఏశాఖ పరిధిలో ఉందో తెలుసుకొని ఆ ప్రకారం తమ పేర్లను ఆయా శాఖల్లో శాఖాధిపతి వద్ద తేదీ 15-04-2023లోగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ పోటీలు విశ్వవిద్యాలయం ఆవరణలో నిర్వహించబడతాయి.
ఆసక్తిగత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ, ప్రస్తుత విద్యార్థులు గడువు తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా రిజిస్ట్రార్ కోరారు.

# ఆర్ఎస్ఎస్ జెండానే బిజెపి అజెండా

- ఏప్రిల్ 5న ఢిల్లీలో కార్మిక, కర్షక సమస్యల పరిష్కారానికి భారీ ర్యాలీ
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు విజ్జు కృష్ణన్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** డబుల్ ఇంజిన్ సర్కార్ పేరిట బిజెపి అసత్య ప్రచారాలను తిప్పికొట్టి ఐక్య ఉద్యమాలతో హక్కులను సాధించుకుందామని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు విజ్జు కృష్ణనన్ అన్నారు. సీపీఎం చేపట్టిన జనచైతన్య యాత్ర సిద్దిపేటకు చేరుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని శివమ్స్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన జనచైతన్య బహిరంగ సభలో అయన పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 5న కార్మిక, కర్షక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. మోడీ సర్కారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. మోడీ పాలనలో లక్ష మంది వ్యవసాయ కార్మికులు, అత్మహత్యలకు పాల్పడరని తెలిపారు.
లాక్‌డౌన్ సమయంలో ప్రజలను లాక్‌చేసి కార్పొరేట్లకు అన్‌లాక్ చేసి దేశ సంపదను దోచి పెట్టారని అరోపించారు. బిజెపి పాలనలో గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయయన్నారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో మూడు జన చైతన్య యాత్రలను చేపట్టడం జరిగిందన్నారు. దేశంలో గోహత్యలు జరుగుతున్నాయని మతో న్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని అర్ఎస్ఎస్ జెండానే బిజెపి ఏజెండా అయిందన్నారు. రాష్ట్రంలో బిజెపి ఎంపిలు నాలుగు యేండ్ల కాలంలో చేసిందేమిలేదన్నారు. అరవిందు పసుపు బోర్డు ఏర్పాటు చేస్తాని చెప్పి ఇప్పటీ వరకు ఏర్పాటు చేయాలేదన్నారు.
సోయం బాపురావు తన నియోజకవర్గంలో ఉన్న సిమెంటు పరిశ్రమ మూత పడిన తెరిపించడం లేదన్నారు. పేపర్ లీకేజీలో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎర్రజెండా పుట్టిందే పేదల కోసం అన్నారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జన చైతన్య యాత్ర రథసారథి వీరయ్య తదితరులు మాట్లాడారు.
కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి, నక్కల యాదవరెడ్డి, అడివయ్య, దాసరి కళావతి, కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, జనచైతన్య యాత్ర సభ్యులు అశయ్య, స్కైలాబు బాబు,జగదీష్, బాలకృష్ణ, జయలక్ష్మీ, వెంకటేష్, వెంకట్, శోభన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు కృష్ణనన్

# పెండింగ్ బిల్లుల కేసు

## సుప్రీం విచారణ, వచ్చే నెల 10కి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 27:** తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన బిల్లులను రాష్ట్ర శాసనసభలో ఆమోదం లభించినప్పటికీ గవర్నర్ మాత్రం వాటికి ఆమోదం తెలపకుండా పెండింగ్‌లోనే ఉంచుతున్నారని రాష్ట్ర వేసిన పిటీషన్‌పై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. పిటీషన్‌పై స్పందనకు సమయం కోరిన కేంద్రం, కేంద్ర ప్రభుత్వ న్యాయవాదుల విజ్ఞప్తితో విచారణను ఏప్రిల్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఇది వరకే ఈ కేసును సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్,జస్టిస్ పి.శ్రీనరసింహ, జస్టిస్ జె.బి. పర్డీవాలాతో కూడిన ధర్మాసనం ఈనెల 22న విచారణ చేపట్టి... కేంద్రానికి లిఃత పూర్వక నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.గత కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం,గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మధ్య జరుగుతున్న విభేదాలు గురించి తెలిసిన విషయమే. ప్రభుత్వం శాసనసభలో ఆమోదం లభించిన బిల్లులను గవర్నర్ వద్దకు పంపిస్తే... పెండింగ్‌లో ఉంచుతున్నారని అధికార పార్టీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. సెప్టెంబర్ నెలలో జరిగిన రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వం 8 బిల్లులను తీసుకురాగా, అందులో రెండు కొత్త బిల్లులు.. ఆరు చట్ట సవరణలకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి. విశ్వవిద్యాలయంలో నియామకాలు చేపట్టేందుకు రాష్ట్రంలో ఉమ్మడి బోర్డును ఏర్పాటు చేసేలా చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం బిల్లును తీసుకొచ్చింది. సిద్దిపేట, ములుగు జిల్లాలో ఉన్న ఫారెస్ట్ కాలేజీ, రీసెర్చ్ సెంటర్‌ను తెలంగాణ అటవీ విశ్వవిద్యాలయంగా మారుస్తూ చట్టం రూపకల్పన చేసేందుకు మరో బిల్లు తీసుకొచ్చింది.

## 50 శాతం సబ్సిడీతో మేకలు, గొర్రెలు మంజూరు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** సబ్సిడీపై మేకలు, గొర్రెలను కేంద్రం మంజూరు చేస్తోంది. దేశంలో మాంసం ఉత్పత్తులను పెంచేందుకుగాను 50 శాతం సబ్సిడీనిపై గొర్రెలు, మేకలను పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర పశు సంవర్థక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా ఈ పథకాన్ని గొల్లలు, కురుమలతో పాటు, అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారికి సైతం అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ పథకం కింద యూనిట్ విలువ 12 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకూ మంజూరు చేయనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ మొత్తంలో 50 శాతం సబ్సిడీని కూడా అందిస్తోంది. ఈ మొత్తం యూనిట్లను 5 విభాగాలుగా కేటాయించినట్లు వివరించాయి.

## రాష్ట్రంలో భారీగా 1.53 కోట్లకు చేరిన వాహనాలు

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** తెలంగాణలో వాహనాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న కుటుంబాల కంటే దాదాపు ఏడు రెట్లు వాహనాలు ఉండటం విశేషం. రవాణా శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం రాష్ట్రం మొత్తం మీద 20 లక్షల కుటుంబాలు ఉండగా, వాహనాలు మాత్రం 1.53 కోట్లు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా బైక్‌లు 73.7 శాతం ఉండగా, కార్లు 13 శాతం ఉన్నాయి. వీటి తర్వాత ట్రాక్టర్లే ఎక్కువగా ఉన్నాయి. ఇక ఆర్టీసీ బస్సుల విషయానికి వస్తే 10,479 నుండి 9,164కు అంటే 12.5 శాతం తాగ్గాయి. రాష్ట్రం ఏర్పడే నాటికి 71.52 లక్షల వాహనాలు ఉండగా, ఈ తొమ్మిదేళ్లలో దాదాపు రెట్టింపు వాహనాలు పెరిగాయి.

## రైతులు తుఫానులో.. నిరుద్యోగులు ఉప్పెనలో

### సిఎం కెసిఆర్ మండిపడిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** తెలంగానలో రైతులు తుఫానులో, నిరుద్యోగులు ఉప్పెనలో, ఉద్యోగులు సుడిగాలో, విద్యార్థులు వరదల్లో కొట్టుకుపోయినా దొరగానికి సోయిలేదంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. రాష్ట్రాన్ని వదిలిపెట్టి పక్కరాష్ట్రంలో మాత్రం తుఫాను రాబోతుందని బొంకుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిది సంవత్సరాల తొమ్మిదివేల మంది తెలంగాణ రైతులు చనిపోతే పట్టింపులేదన్నారు.

## అమిత్‌షా కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** నిజాం వ్యతిరేక, హైదరాబాద్ విలీన పోరాటంలో పాల్గొన్న అమరవీరులను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందనడం, చరిత్రను వక్రీకరించడమే అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. హోంమంత్రిగా ఉండి అబద్దాలు చెప్పినందుకు, అమిత్ షా కాంగ్రెస్‌కు, తెలంగాణ ప్రజలకు, భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం



దీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**సభ్యత్వం రద్దుతో రాహుల్‌గాంధీ గొంతు నొక్కలేరు**
**ఎఐసిసి, పిసిసి పిలుపు మేరకు ప్రజాస్వామ్యయుతంగా నిరసన**
**బిజెపి నిరంకుశ పాలనపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం**
**దీక్ష శిబిరాన్ని ప్రారంభించి దీక్ష చేపట్టిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం సమంజసం కాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కేంద్రంపై మండిపడ్డారు.రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన దీక్షా చేపట్టారు.స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన దీక్షా చేపట్టారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ దీక్షా పరులకు పూలదండలు వేశారు.దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రారంభించారు.ప్రజాస్వామ్యంతో చెలగాటమా..అంటూ కేంద్ర ప్రభుత్వానికి,పిఎం మోడీకి వ్యతిరేకంగా నినాదాలు వేశారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ భారత్‌జోడో యాత్రకు అన్ని వర్గాల ప్రజల నుండి వచ్చిన ఆదరణను జీర్ణించుకోలేక రాహుల్‌గాంధీ సభ్యత్వం రద్దు చేశారు.ఆర్థిక నేరాల వారు మోడీ పేరున ఉన్నారని మాట్లాడితే రెండేళ్ల శిక్ష విధించి,చట్టపరంగా అనర్హత ప్రకటించడం దారుణం అన్నారు. ఏకపక్షంగా, అప్రజాస్వామికంగా రాహుల్‌గాందీ సభ్యత్వం రద్దు యావత్ ప్రజాస్వామ్యానికి తీరని మచ్చ అన్నారు.

**ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది..**

దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణత్యాగం చేస్తానని చెప్పి,ఖలిస్తాన్ ఉగ్రవాదాన్ని నిలువరించేందుకు ప్రాణత్యాగం చేసిన ఇందిరాగాంధీ అందరికీ ఆదర్శం.భారత దేశ ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకం అన్నారని వేటువేయడం నిరంకుశ పాలనకు నిదర్శనమని ఎమ్మెల్సీ అన్నారు.భారతీయులను ఏకం చేసేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన రాజకీయ తపస్వి రాహుల్‌గాంధీ అని అన్నారు.కాంగ్రెస్ పాలనలో ఓబిసిలకు న్యాయం జరిగిందని,దేశ స్వాతంత్ర్య పునాదికి రాహుల్‌గాంధీ కుటుంబ రక్తం దారపోసిందని గుర్తు చేశారు.రాహుల్ గాంధీ సభ్యత్వ రద్దు చేయడాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు.రైతులకు పంటలకు మద్దతు ధర ఇవ్వకుండా లక్షల కోట్లు బడా వ్యాపార వేత్తలకు మాఫీ చేయడం బిజెపి పెట్టుబడిదారీ విధానానికి నిదర్శనమన్నారు.బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని,కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.కాంగ్రెస్ సుపరిపాలనను వివరిస్తూ,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికా రంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఇటు కేంద్రంలో అటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక,పార్లమెంట్‌లో ప్రజల పక్షాన రాహుల్‌గాంధీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కక్ష్యపూరితంగా సభ్యత్వం రద్దు చేయించారని విమర్శించారు.పార్లమెంట్లో ప్రశ్నించే వారు ఉండోద్దని,ప్రజల పక్షం నిలుస్తున్న వారిని ఇబ్బంది పెట్టేందుకు బిజెపి కుట్ర పూరిత రాజకీయాలు చేస్తోంది. పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ రాకుండా సభ్యత్వాన్ని రద్దుచేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. డీజిల్,పెట్రోల్ ధరలు పెంచడం ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించారని విమర్శించారు.మీడియా సంస్థలపై దాడులు చేయడమా ప్రజాస్వామ్యం అంటే ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో నిరంకుశ పాలన సాగిస్తున్నారు.పిసిసి ఉపాధ్యక్షుడు తాహెర్బిన్ మాట్లాడుతూ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. సిలిండర్ ధర రూ.400 ను ఏకంగా రూ.1200లకు పెంచారని కేంద్రంపై మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే సిలిండర్ ఇస్తామని, ప్రజల ఐక్యంగా ఉండాలని,పాదయాత్ర చేపట్టారు.ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారు.జీవన్‌రెడ్డి కార్యకర్తగా మీ వెంట నడుస్తామని ముగించారు.

# సింగరేణి కొలువుల్లోనే అక్రమాలు

**టిఎస్‌పిఎస్‌సి లీకేజీపై త్వరలో అన్ని వర్సిటీల్లో పర్యటన**
**సిఎం కెసిఆర్ పాలనలో జరిగిన నియామకాలపైన అధ్యయనం**
**బిజెపి టాస్క్‌ఫోర్స్ కమిటీ నిర్ణయం**

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో జరిగిన అన్ని ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై అధ్యయనం చేయాలని బిజెపి టాస్క్‌ఫోర్స్ కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగా సింగరేణి కొలువుల్లో జరిగిన అక్రమా లపై పూర్తి స్థాయిలో సమాచారం సేకరించేందుకు సిద్ద మైంది. దీంతో పాటు అతి త్వరలో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పర్య టించి విద్యార్థుల అభిప్రాయాలను తెలుసు కోవడంతో టిఎస్‌పిఎస్‌సి పరీక్షలకు హాజరైన అభ్యర్థులు అభిప్రాయా లను సేకరించాలని నిర్ణయించింది. సోమ వారం టిఎస్‌పిఎస్‌సి కార్యాలయంలో టిఎస్‌పిఎస్‌సి మాజీ సభ్యులు సిహెచ్ విఠల్ అధ్యక్షతన పేప్ లీక్‌పై ఏర్పాటైన బిజెపి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ సభ్యులైన విఠల్‌తో పాటు మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్,మాజీ ఎమ్మెల్యే మర్రశశిదర్‌రెడ్డి, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి కృష్ణ ప్రసాద్, మహిళా మోర్చా జాతీయ నేత కరుణా గోపాల్‌తోపాటు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ వర్చువల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సమావేశంలో టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజీపై పూర్తిస్థాయిలో సమాచారం సేకరించి నివేదిక రూపొందించాలని నిర్ణయించారు. దీంతో పాటు కెసిఆర్ పాలనలో జరిగిన అవకతవకలపై దృష్టి సారించాలని, ముఖ్యంగా సింగరేణి నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ అంశంపై ప్రధానంగా దృష్టిసారించాలని నిర్ణయించారు. ఆయా అంవాలపై పూర్తిస్థాయిలో ఆధారాలు సేకరించి న్యాయపోరాటం చేయాలనే సమావేశం నిర్ణయించింది.

# నకిలీ పోలీసు అరెస్టు

### ఎస్ఐ టి.జి.నరేంద్రప్రసాద్ వెల్లడి



రాజవొమ్మంగి పోలీసులు పట్టుకున్న నకిలీ పోలీసు

**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త:** పోలీసు అంటూ నమ్మించి మోటార్ బైక్‌లు చోరీ చేస్తున్న నకిలీ పోలీసును అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పోలీసులు సోమవారం రాజవొమ్మంగి శివారున పట్టుకుని అరెస్టు చేసి రంపచోడవరం కోర్టు లో హాజరుపర్చగా రిమాం డ్ విధించారని ఎస్ఐ తోర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలి పిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 23 తేదీన రాజవొమ్మంగి పోలీసులకు కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన దూరి వేణుప్రసాద్ తన మోటార్‌బైక్ ను పోలీసు అంటూ ఈనెల 23 తేదీన చోరీ కాబడిందని పిర్యాదు చేసారన్నారు. 27తేదీ రాజవొమ్మంగి గ్రామశివారున మోటార్‌బైక్‌తో నకిలీపోలీసు అయిన కాకినాడ జిల్లా శంఖవరం మండలం వేళంగి గ్రామానికి చెందిన వెలుగుల వెంకటరమణను పట్టుకున్నామన్నారు, అరెస్టు కాబడిన ముద్ధాయి గతంలో కాకినాడ, నక్కపల్లి, శ్రీకాకుళం, ఏలూరు, సత్తెనపల్లి ప్రాంతాల్లో 20 మోటార్ బైక్‌లను పోలీసు అంటూ చోరీ చేసి పట్టుబడి జైలు శిక్షను అనుభవించడం జరిగిందని ఎస్ఐ గోపి నరేంద్రప్రసాద్ వెల్లడించారు.

# తనయుడు లంచం తీసుకున్న కేసులో.. కర్ణాటకలో బిజెపి ఎమ్మెల్యే విరూపాక్షప్ప అరెస్ట్

**బెంగళూర్, మార్చి 27:** కర్ణాటకలో బిజెపి ఎమ్మెల్యే మాదల్ విరూపాక్షప్పను లోకాయుక్త పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఓ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ తన కుమారుడు లోకాయుక్తకు చిక్కిన కేసులో విరూపాక్షప్ప ప్రధాన నిందితుడు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో ఆయణ్ని అరెస్ట్ చేశారు.

ఓ టెండర్ ఇప్పిస్తానంటూ కాంట్రాక్టర్ నుంచి ఎమ్మెల్యే తనయుడు ప్రశాంత్ రూ.40 లక్షలు లంచం తీసుకుంటుండగా లోకాయుక్త అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెంగళూర్ జలమండలిలో చీఫ్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న ప్రశాంత్.. ఓ టెండర్ విషయంలో రూ.80 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. అయితే, లంచం ఇచ్చేందుకు ఇష్టపడని కాంట్రాక్టర్ లోకాయుక్త అధికారులకు సమాచారమివ్వడంతో ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు. ఈ నెల తొలివారంలో ప్రశాంత్‌తోపాటు ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే ఇల్లు, కార్యాలయంలో సోదాలు జరపగా..భారీ మొత్తంలో భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు, బంగారం, వెండి పట్టుబడ్డాయి. ఈ కేసులో విరూపాక్షప్పను ప్రధాన నిందితుడిగా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.



అయితే, ఆయన రూ.5 లక్షల వ్యక్తిగత పూచీకత్తుపై హైకోర్టు నుంచి మధ్యంతర బెయిల్ తెచ్చుకొని రక్షణ పొందుతూ వచ్చారు. తాజాగా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో పోలీసులు ఆయణ్ని అరెస్ట్ చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల విజయోత్సాహం..

### హైదరాబాద్‌లో టిడిపి పొలిట్‌బ్యూరో సమావేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 27:** సుదీర్ఘ కాలం తర్వాత తెలుగుదేశం జెండా రెపరెప లాడించేందుకు యత్నాలు సాగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సమావేశాలకు హైదరాబాద్ వేదిక కానుంది. తెలుగు రాష్ట్రాల్లో తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలోఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వేదికగా సాగనున్న పోలిట్‌బ్యూరో సమావేశాలు కీలకం కానున్నాయి. తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణం, పూర్వవైభవం నినాదంతోనూ,ఎపీలో పార్టీ బలోపేతం సహా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలపై సమావేశంలో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరగనున్న సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎన్టీఆర్ ట్రస్ భవన్ వేదికగా మంగళవారం(28న) టిడిపి పోలిట్‌బ్యూరో సమావేశాలు జరగనున్నాయి. ముగ్గురు ఎక్స్‌ఆఫిషియో సభ్యులు,మరో ఐదుగురు ప్రత్యేక ఆహ్వానితులు కలిపి మొత్తం 32 మంది పాల్గొననున్నారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల విజయోత్సాహంతో**

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత విజయోత్సాహంతో ఉన్న పార్టీ వర్గాల్లో మరింత ఉత్సాహం నింపటం సహా.. తెలుగుదేశం 41 వసంతాల ప్రస్థానం,.ఏపీలో తాజా రాజకీయ పరిస్థితులు,. ఎన్నికల వేల ప్రజల్లోకి పార్టీని మరింతగా తీసుకురావడానికి ఏపికి సంబంధించి సుమారు 10 నుంచి 15 అంశాలను ఈ పోలిట్‌బ్యూరో సమావేశంలో చర్చించి పలు తీర్మానాలను చేయనున్నారు. ట్రస్ట్ భవన్ వేదికగా సాగనున్న ఈ పోలిట్‌బ్యూరో సమావేశంలో పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు.

# మహారాష్ట్రలో ఉన్నామా!

>> గ్రామపంచాయతీలు ఉండేవి అప్పటి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రెండు రాష్ట్రాలకు సంబంధించి పరందోలి, అంతాపూర్ అనే రెండు గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. దీంతో ఒకే గ్రామపంచాయతీకి ఇద్దరు సర్పంచ్‌లు అయ్యారు. ఒకరు ఆంధ్రప్రదేశ్ మరోకరు మహారాష్ట్ర ఇప్పుడు రెండు గ్రామపంచాయతీలు కాస్త నాలుగుగా మారాయి.

1.పరందోలి గ్రామపంచాయతీ: దీని పరిధిలో కోట, శంకర్ లోద్ది, లెండి గూడా, పరందోలి. 2.అంతాపూర్ గ్రామాపంచాయతీ: దీని పరిధిలో ఇంధిరానగర్ పద్మావతి, నారాయణగూడ, ఏసాపూర్. 3.బోలపటార్ గ్రామపంచాయతీ: దీని పరిధిలో లెండి గూ, గౌరీ, దేవి తండా, రామనగర్.4.ముఖద్దం గూడా గ్రామపంచాయతీ: దీని పరిధిలో మహారజ్ గూడా, ముఖద్దంగూడా గ్రామాలు ఉన్నాయి.

ఈ సరిహద్దు వివాదం ఇప్పటిది కాదు ఈ 12 గ్రామాల సరిహద్దు వివాదం ఏళ్ల తరబడి కొనసాగుతూనే ఉంది. 1987లో ఈ వివాదం ప్రారంభమైంది. అప్పటి ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర సరిహద్దులు నిర్ణయించేందుకు కేకే నాయుడు కమిటీని 15/12/1989లో నియమించారు. 17 డిసెంబర్ 1989లో మహారాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని రాజుర ఎమ్మెల్యే ప్రభాకర్ మాహోల్కర్ అప్పటి ఆంధ్రప్రదేశ్ అధికారులు కలిసి సరిహద్దు నిర్ణయించారు. మహారాష్ట్రకు చెందిన మరాఠీ భాష సాంస్కృతిక పరిరక్షణ ఉద్యమాన్ని మొదలుపెట్టారు. 1996లో వివాదస్పద 12 గ్రామాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిధిలోకి వస్తాయని అప్పటి ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది దీన్ని నిరసిస్తూ అప్పటి మహారాష్ట్ర ఎమ్మెల్యే వామన్ రావు, కలెక్టర్ ఆర్ముగం సుప్రీం కోర్టుకెళ్లారు 30/4/1996లో సుప్రీంకోర్టు స్టే విధించింది. అయితే 12 వివాదస్పద గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరగాలని అభివృద్ధి కూడా కొనసాగాలని ఆదేశించారు. 1996లో పార్లమెంట్ ఎన్నికలు ఒకేరోజు రావడంతో రెండు రాష్ట్రల పోలింగ్ అధికారులు రెండు వేరువేరు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. తొలి గ్రామపంచాయతీ పరంధోలిని 1990లోనే మహారాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసిందే ఇదే గ్రామాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గ్రామపంచాయతీగా తీర్చిదిద్దింది.

1992లోనే ఈ వివాదాస్పద గ్రామాలకు రేషన్ కార్డు ఇచ్చి ఎస్సీ కార్పొరేషన్ కింద రుణాలు ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇక్కడ రెండు ప్రభుత్వాలు అభివృద్ధి చేస్తున్నాయి. రెండు రాష్ట్రాలకు సంబంధించిన సంక్షేమ పథకాలన్ని అమలు జరుగుతున్నాయి. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాజ్యాంగానికి విరుద్ధంగా ఒకే ఇంట్లో రెండు ఆధార్ కార్డులు, రెండు ఓటరు కార్డులు, రెండు రాష్ట్రాలకు సంబంధించిన పింఛన్లు అందుతున్నాయి.

**2014 తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఏ సంక్షేమ పథకాలు అందలేదు**

తెలంగాణ ఏర్పడిన తర్వాత తమ గ్రామాలకు తెలంగాణ నుండి గాని మహారాష్ట్ర ప్రభుత్వం నుండి గాని ఎలాంటి లబ్ది చేకూరలేదని ఆయా గ్రామాస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు కూడా తమ గ్రామాలకు అందలేదని రెండు రాష్ట్రాల మధ్య ఉన్న వివాదాన్ని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం కోసం ముందుకు రావాలని మా ఈ సందిగ్ద పరిస్థితుల నుండి మమ్మల్ని ఆదుకోవాలని ఆ గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసరకులు ఇస్తున్నారు తప్ప అవి మాకు సరిపోవడం లేదని, మాకు భూహక్కు చట్టం ప్రకారం మా భూములపై హక్కులను కల్పించాలని మాకు న్యాయం చేయాలని ఇరు ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. ఈ వివాదాస్పద గ్రామాలు మహారాష్ట్రలోని రాజుల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి, తెలంగాణ రాష్ట్రంలోని ఆసిఫాబాద్ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. ఈ 12 గ్రామాల్లో దాదాపు 8500 మంది ప్రజలు నివసిస్తున్నారు. రెండు రాష్ట్రాల నిధులు వచ్చినప్పటికి ఈ గ్రామాలు కనీసం కనెక్టివిటి దారి లేక కుండల మధ్య నుండి నడుస్తున్న ప్రజలను చూస్తే కన్నీళ్లు పెట్టుకోక తప్పదు. ఆ ప్రాంత ప్రజలు మేము ఓటర్లుగా పుట్టడమే తప్ప మమ్మల్ని మనుషుల్లా గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓట్లప్పుడు మాత్రమే మా వద్దకు వస్తారు కానీ మా సమస్యలను పరిష్కరించరా అని సూటిగా ప్రశ్నిస్తున్నారు.

భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఒక మనిషి ఒకే ఓటు వేయాలి అయినప్పటికి మాతో అధికారులే రెండు ఓట్లు వేయిస్తున్నారని మీడియా ముందు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. భారత సంవిధానంలో మేము భాగస్వాములమైన అని మమ్మల్ని కూడా ప్రజలల చూడాలని ఆ ప్రాంత ప్రజలు బరువెక్కిన గుండెలతో విన్నవిస్తున్నారు.

అధికారులు నాయకులు మోసం చేస్తున్నారని ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలు డబ్బులు అక్రమంగా తప్పుతోవ పట్టిస్తున్నారని అది ప్రజల వరకు చేరటం లేదని వాళ్లు వాపోతున్నారు. ఒక రాష్ట్రం నిధులు ఇస్తే మరో రాష్ట్రం చేసిన పనులు చూపెట్టి ఆ నిధులను మా దరికి చేరన్విట్లేదని రెండు రాష్ట్రాల నిధులు వచ్చిన మా బతుకులు ఎందుకు మారకుండా ఇలానే ఉన్నాయని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాలు స్పందించి మా గ్రామాల వివాదాన్ని పరిష్కరించాలని కోరుతున్నారు. కొంతమంది మహారాష్ట్ర అధికారులు వచ్చి మీరు నివసించే ఇల్లు సగం తెలంగాణలో మరో సగం మహారాష్ట్రలో వచ్చిందని చాక్పీసుతో గీతలు ఇస్తున్నారు. ఇలా సరిహద్దు గ్రామాల్లో ఉన్న ప్రజలను ప్రభుత్వాలు వేధిస్తున్నాయని మాకు పరిష్కారాన్ని చూపాలని సరిహద్దు గ్రామల ప్రజలు వేడుకుంటున్నారు.

ఇప్పటికి కూడా మాకు అరచేతిలో వైకుంతం చూపిస్తున్నారు. రెండు రాష్ట్రాల నిధులు వస్తాయని మీ బతుకులు బాగుపడతాయని ఏదో లెక్కలు చెబుతున్నారు. కానీ ఆ గ్రామాలకు కనీసం అంబులెన్స్ వెళ్ళలేని పరిస్థితులు ఉన్నాయి వైద్యం, విద్యకు సంబంధించిన పక్కా బిల్డింగులు లేవు చదువు కోసం పిల్లలు చెట్ల కింద కూర్చోవలసి వస్తుందని, తెలంగాణ రాష్ట్ర అధికారులకు చెబితే మహారాష్ట్ర కిందకి వస్తుందని కల్లి బొల్లి కబుర్లు చెబుతారు. మహారాష్ట్ర అధికారులకు చెబితే తెలంగాణ కిందికి వస్తుందని మాట దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా సరిహద్దు గ్రామాల ప్రజలు రెండు ప్రభుత్వాలు ఇచ్చే నిధులు అయితే వస్తున్నాయి. కానీ అధికారులు, నాయకులు బకాసురుల్లా మింగిపోతున్నారు. కానీ ఆ గ్రామాల ప్రజలకు కనీస సౌకర్యాలు మార్గల కోసం ఎదురుచూస్తున్నారు.

ఏది ఏమైనప్పటికి ఇకనైనా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సరిహద్దు గ్రామాల సమస్యను పరిష్కరించి, మేము తెలంగాణ వారమా అని నిర్ణయించాల్సిన బాధ్యత ప్రభుత్వాలను, నాయకులను ప్రజలు అర్థిస్తున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఇక్కడ ప్రజల యొక్క జీవన విధానంలో వారి బ్రతుకుల్లో ఎలాంటి అభివృద్ధి కనిపంచదు అంతా శూన్యమే..ఇవే కాకుండా సరిహద్దును రాష్ట్రాల మధ్యన నలిగిపోతున్న గ్రామాలు ఇంకెన్నో? పాలకులకు కావలసింది ఎన్నికల సమయంలో గెలుపు కోసం వారి ఓట్లు మాత్రమే?

**పట్టాలేక ఇబ్బందులు**

అటవీ హక్కు పట్టా ఇప్పించండి మేము సాగు చేస్తున్న భూములకు పట్టా పుస్తకాలు లేక, తెలంగాణ ప్రభుత్వం నుండి ఎలాంటి లాభాలు పొందలేకపోతున్నాం పట్టాలు ఉంటే రైతుబంధు వస్తుంది. అటవీ హక్కు పట్టాలను ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం

**...వాగ్మారే సుబ్బాయి, పరంధోలి**

**త్రాగునీరు ఇబ్బందులు**

తమ గ్రామంలో తీవ్రమైన నీటి సమస్య ఉందని అధికారులకు ఎంత విన్నవించుకున్నా, పట్టించుకోవడం లేదని వేసవి కాలంలో కిలోమీటరు దూరం నుండి నీరు తెచుకోవాల్సి న పరిస్థితిని, భగీరథ మంచినీటి పథకం పని చేయడం లేదని, అధికారులు స్పందించి ఎలాగైనా నీటి సమస్య తీర్చాలన్నారు.

**...ఇంగ్లె గోవింద్, పరంధోలి గ్రామస్తుడు**

**త్రీ ఫేస్ విద్యుత్ లేక ఇబ్బందులు**

మా గ్రామ పంచాయతీలో సుమారు 1300 ఎకరాల పోడు భూమిని సాగు చేస్తున్నాము ఈ భూమిని వర్షాధారం పైన పంటలు పండిస్తున్నాము. మమ్మల్ని రెండు రాష్ట్రాలు పరిపాలిస్తున్నప్పటికీ త్రీ ఫేస్ విద్యుత్ లేకపోవడంతో వ్యవసాయ భూమిలో బోరు వేయలేకపోతున్నాం తెలంగాణ ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం.

**..పుండలిక్, పరంధోలి గ్రామస్తుడు**

**రోడ్డు సౌకర్యం లేక కష్టాలు**

పరందోలి గ్రామం నుండి కెరమెరి రావాలంటే చికిలి, ఐపాఠన్ గ్రామాల మీదుగా 60కి॥మి॥ ప్రయాణించాల్సి వస్తుంది. ఉమ్రి గ్రామం మీదుగా ప్రయాణిస్తే 21కి॥మిల ప్రయాణం మాత్రమే సరిపోతుంది. రోడ్డు అసౌకర్యం వలన ప్రయాణానికి తీవ్ర ఇబ్బందిగా ఉంటుంది. వర్షాకాలంలో రోడ్లు కొట్టుకుపోయి ఆస్పత్రికి వెళ్లాల్సిందంటే నరకయాతన పడాల్సిందే

**...సోన్ కాంబ్లే ధర్ము**

# వడ్డీకాసుల వాడికే జరిమానా!

### 1014 కోట్లు చెల్లించాలని కేంద్రం హుకుం జారీ

### విదేశీ అజ్ఞాతభక్తుల కానుకలపై ఆర్‌బిఐ కన్నెర్ర

**తిరుమల,మార్చి 27, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు కలియుగప్రత్యక్షదైవమ్ వడ్డీకాసుల వేంకటేశ్వరునికి మొక్కుబడుల రూపంలో ముడుపు కట్టి కానుకలు ,విరాళాలు చెల్లిస్తుంటారు. ఇలా విదేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ ఇష్టదైవాన్ని, కులదైవాన్ని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్నవారేగాక స్వయంగా రాలేని భక్తులు తమ ముడుపులను, కానుకలను విరాళాల రూపంలో వడ్డీకాసులవానికి పలు రకాలుగా చెల్లిస్తారు. ఇలా విదేశీభక్తులు ఆన్‌లైన్ ద్వారా (ఈ హుండీవిధానంలో)నగదు రూపంలో కానుకలు పంపుతారు. విరాళాల చెల్లింపుల్లో కొందరు భక్తులు తమ పేర్లను వెల్లడించడానికి ఇష్టపడరు. గోప్యత చూపుతారు. ఇలా వివరాలు వెల్లడించని సుమారు 26కోట్ల రూపాయలు అందాయి. ఆ మొత్తాన్ని ఎస్‌బిఐ టిటిడి ఖాతాలో జమచేయకుండా మూడేళ్ళుగా పక్కనపెట్టింది. దీనిపై నెలకొన్న సందిగ్ధత,సమస్యను పరిష్కరించాలని కోరుతూ టిటిడి కేంద్రానికి లేఖరాసింది. లేఖలను పరిశీలించిన కేంద్ర హోంమంత్రిత్వశాఖ టిటిడికి 2019 సంవత్సరానికి సంబంధించి 1.014కోట్లు జరిమానా చెల్లించాలని పేర్కొంది. ఇటీవల కేంద్ర ఎఫ్‌సిఆర్ఏ విభాగం వార్షిక రిటర్న్‌లో ఇ హుండీలోకానుకలు వేసిన వారి చిరునామాలు లేవని ఉన్నతాధికారులకు లేఖ రాసింది. దీనిపై ఆర్‌బిఐ టిటిడికి మొత్తం 3.19కోట్ల రూపాయలు జరిమానా విధించింది. ధార్మికసంస్థకు కేంద్రం జరిమానా విధించడంపై కాంగ్రెస్‌సీనియర్‌నేత జైరామ్‌రమేష్ ట్వీట్ చేయడం సంచలనంగా మారింది.



**-ఆర్‌బిఐ జరిమానా చెల్లిస్తాం: టిటిడి**

దీనిపై తాజాగా సోమవారం మధ్యాహ్నం తిరుమలలో మీడియా సమావేశంలో ఆర్‌బిఐ వేసిన జరిమానాను కట్టిస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. విదేశాల నుంచి త్వరలో ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్ కాలపరిమితి ముగియడంతో రెన్యూవల్ చేయమని కోరామన్నారు. వెంకన్న హుండీలో కానుకల ద్వారా టిటిడి ఖజానాలో 30కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ ఉందని చెప్పారు.

# 'మెగా పవర్' ఫస్ట్‌లుక్

రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా మెగాపవర్' ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్‌ఆశీస్సులతో సత్య ఆర్ట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా ఇటీవల ప్రారంభమైన మెగాపవర్ చిత్రం ఫస్ట్‌లుక్‌ను సోమవారం విడుదల చేశారు.. శ్రీకల్యాణ్, శశిజంటగా



నటిస్తున్నారు. ఈచిత్రానికి గేదెల రవిచంద్ర దర్శకుడు.. అడబాల నాగబాబు, సాయినిర్మల, ఇల్లా అభిషేక్, సత్యమూర్తి గేదెల నిర్మాతలు.. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు మెహర్ రమేష్, కెఎస్ రవీంద్ర(బాబీ) ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈసందర్భంగా



దర్శక,నిర్మాతలు మాట్లాడారు.. రామచరణ్ పుట్టినరోజు సందర్భంగా మాసినిమా ఫస్ట్‌లుక్ విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. అలాగే మెగా ఫ్యామిలీ హీరోల సపోర్ట్‌తో ముందుకెళ్తున్నామన్నారు.. ఉగాది రోజున పూజా కార్యక్రమాలతో మొదలైన ఈచిత్రం మొదటి షెడ్యూల్ షూటింగ్ జరుగుతోందన్నారు. మదర్ సెంటిమెంట్‌తో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్ అన్నారు.. మంచిసినిమా అవుతుందనే నమ్మకం ఉందన్నారు. మెగా హీరోల అభిమానులు అందరి సపోర్ట్‌మాకు ఉంటుందని ఆశిస్తున్నామన్నారు.

# శ్రీనివాస్ బెల్లంకొండ ' ఛత్రపతి'

ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్ ప్రభాస్,రాజమౌళిల బ్లాక్ బస్టర్ మూవీ ఛత్రపతి రీమేక్‌తో హాపెనింగ్ తెలుగు హీరో శ్రీనివాస్ బెల్లంకొండను బాలీవుడ్‌లో లాంచ్ చేస్తోంది.. ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన స్టార్ డైరెక్టర్ వివి వినాయక్ , శ్రీనివాస్ బాలీవుడ్ లాంచ్ ప్యాడ్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. సోమవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. రిలీజ్ డేట్‌ను కూడ అనౌన్స్ చేశారు.. ఈచిత్రానికి ఛత్రపతి అని పేరు పెట్టారు.. సమ్మర్ స్పెషల్‌గా మే12న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఫస్ట్‌లుక్ పోస్టర్ శ్రీనివాస్‌ను షర్ట్‌లేకుండా బీస్ట్ మోడ్‌లో ప్రజెంట్ చేసింది.. కండలు తిరిగిన దేహంతో శ్రీనివాస్



కన్పించారు.. ఒక చేతిలో రాగి చెంబుతో నీటిలో నిలబడి , వీపుపూ గాయాలతో కన్పించారు.. మెడ, చేతిపై పవిత్రమైన దారాలను ధరించారు.. పోస్టర్ భీకరమైన మేఘాలు శ్రీనివాస్ పాత్ర యొక్క అగ్రెసి వ్‌ను సూచిస్తున్నాయి.. ఈసినిమాలో పవర్ ప్యాక్‌తో కూడిన పాత్రను పోషించేందుకు శ్రీనివాస్ అద్భుతమైన ట్రాన్‌ఫర్మేషన్ అయ్యారు.. వివి వినాయక్, శ్రీనివాస్‌ని యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ప్రెజెంట్ చేశారు. బెల్లంకొండ శ్రీనివాస్ ఇప్పటికే డిజిలర్ వరల్డ్ వైడ్ బిగ్గెస్ట్ స్టార్లలో ఒకరిగా నిలిచారు.. శ్రీనివాస్ ఖూంబర్ (జయ జనకి నాయక హిందీ డబ్బింగ్) రికార్డు 700 మిలియన్ల వ్యూస్‌ను అధిగమించింది.. విమర్శకుల ప్రశంసలతో పాటు కమర్షియల్‌గా విజయవంతమైన చిత్రాలను రూపొందించటంలో పేరుగాంచిన పెన్ స్టూడియోస్ కు చెందిన డాక్టర్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. పెన్ మరుధర్ సినీ ఎంటర్‌టైన్‌మెంట్ ధవల్ జయంతిలాల్ గడా, అక్షయ్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మిస్తున్నారు.. ఒరిజినల్ కథను అందించిన రాజమౌళి తండ్రి కెవి విజయేంద్రప్రసాద్ రీమేక్ వెర్షన్‌కు కూడ రచయిత.. పలు తెలుగు, తమిళ చిత్రాలకు పనిచేసిన ఆలీ షఫీ కెమెరా మెన్‌గా వ్యవహరిస్తున్నారు. బాలీవుడ్ అప్ కమింగ్ కంపోజర్ తనిష్క్, బాగ్చి సంగీతం అందిస్తున్నారు.

# 'పరారీ' నుంచి ఎల్ల ఎల్ల సాంగ్

శ్రీ శంకర ఆర్ట్స్ బ్యానర్‌లో గాలి ప్రత్యూష సమర్పణలో యోగేశ్వర్ అతిధి జంటగా, సాయి శివాజీ దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం పరారీ.. జివివి గిరి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలోని



ఎల్లఎల్ల సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు నక్కిన త్రినాధరావు విడుదల చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ఎల్ల ఎల్ల సాంగ్‌నురిలీజ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఎపుడూ నా క్షేమం కోరే వ్యక్తుల్లో ఈ సినిమా నిర్మాత గిరి అన్న ఒకరు అన్నారు. వ్యాపారంలో రాజకీయాల్లో మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. ఇపుడు వారి అబ్బాయి యోగిని హీరోగా పరిచయం చేయటం ఆనందంగా ఉందన్నారు. యోగి సరస్వతి పుత్రుడు అన్నారు. ఈచిత్రంలోప్రొడక్షన్ వ్యాల్యూస్ చాలా బాగున్నాయన్నారు. పాటలుకూడ ఓ రేంజ్‌లో ఉన్నాయన్నారు. సినిమా మార్చి 30న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ అవుతుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత జివివి గిరి, సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్, హీరో యోగీశ్వర్ తదితరులు మాట్లాడారు




# రామ్‌చరణ్-శంకర్ మూవీ 'గేమ్ చేంజర్'

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ ఆర్‌సి15కి 'గేమ్ చేంజర్' అని టైటిల్‌ను ఖరారుచేశారు. ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో ఈమూవీ రూపొందుతోంది.. భారీబడ్జెట్‌తో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ అంచనాలకు



ధీటుగా గేమ్ చేంజర్‌ను నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు మార్చి 27 సందర్భంగా గేమ్ చేంజర్ టైటిల్ రివీల్ వీడియోను యూనిట్ విడుదల చేసింది. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ పాన్‌ఇండియా ఇమేజ్‌కు తగ్గ టైటిల్‌ను స్టార్ డైరెక్టర్ శంకర్ ఖరారుచేశారు.. టైటిల్ రివీల్ అయిన సదరు వీడియో చూస్తే హీరో క్యారెక్టరైజేషన్ లార్జర్ దాన్ లైఫ్‌గా ట్రాన్స్‌పర్మేటివ్‌గా ఉందని తెలుస్తోంది. రామ్‌చరణ్ ఫస్ట్‌లుక్‌ను కూడవిడుదల చేయనున్నారు.

# 'పొన్నియిన్ సెల్వన్ 2' ఆడియో

ఇండియన్ ఏస్ డైరెక్టర్ మణిరత్నం ఆవిష్కరిస్తున్న విజువల్ వండర్ పొన్నియిన్ సెల్వన్ 2.. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ , మద్రాస్ టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం ఈచిత్రాన్ని భారీస్థాయిలో భారీబడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.గత ఏడాది సెన్సేషనల్ హిట్ అయిన హిస్టారికల్ మూవీ పొన్నియిన్ సెల్వన్1కి కొనసాగింపుగా పొన్నియిన్ సెల్వన్2 తెరకెక్కు తోంది.. రెండో భాగంపై హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి.. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో పొన్నియిన్ సెల్వన్ 2 విడుదల కానుంది.. ప్రేమ, పగ, ప్రతీకారం, రాజకీయం, రాజ్యాధికారం, వీరత్వం వంటి అంశాల చుటూటన



తిరిగే హిస్టారికల్ మూవీ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన బిటిఎస్ వీడియో, ఆగనందే పాటకు మంచి స్పందన వచ్చింది.. ఈ మూవీ ట్రైలర్ ఆడియో లాంచ్‌ను చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియమ్లోఓ మార్చి 29న ఘనంగా నిర్వహించనున్నారు.. చిత్ర యూనిట్ సహా పలువురు స్టార్స్ ఈ వేడుకలో పాల్గొనున్నారు.. అత్యద్భుతమైన కోటలు, అంతకు మించిన కథ, కథనం, అందులో రాజతంత్రం, ఒకరికి ముగ్గురు హీరోలు, స్క్రీన్ నిండుగా హీరోయిన్లు అంటూ. వేరే లెవల్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కుతోంది.. పొన్నియిన్ సెల్వన్ 2. విక్రమ్, జయం రవి, కార్తి ఐశ్వర్యారాయ్, త్రిష, జయరామ్ తదితరులు కీలకపాత్రల్లో కన్పించనూన్నరు. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా ఈ పాన్‌ఇండియా మూవీ తమిళ, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



# ఇది నా ప్రామిస్: నాని

నాచురల్‌స్టార్ నాని మాసియస్ట్ పాన్‌ఇండియా మూవీ 'దసరా'.. ఈచిత్రం కోసం దేశవ్యాప్తంగా ప్రేక్షకులుఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. దసరా ట్రైలర్ జాతీయస్థాయిలో ట్రెండ్ అవుతోంది.. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్‌బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. ఈచిత్రం మార్చి 30నవిడుదల కానుంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో అనంతపురంలో ధూమ్‌ధామ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ప్రీరిలీజ్ వేడుకలో నాని మాట్లాడారు.. దసరాతో మీ గుండెల్ని హత్తుకునే మాస్ చూపిస్తాను ఇది నా ప్రామిస్ అన్నారు. కళ్లల్లో చిన్న గ్లిట్టర్‌తో విజిల్స్ వేసే ఆనందం దసరాతో ఎక్స్‌పీరియన్స్ చేస్తారన్నారు. దసరా చాలా మనసుకు దగ్గరైనా సినిమా అన్నారు. ఏడాది కాలంపాటు దుమ్ముధూళి చాలా కష్టాలుపడి టీం



అంతా హార్డ్ వర్క్‌చేసిందన్నారు. దసరా లాంటి సినిమాను నిర్మించిన నిర్మాతలకు కృతజ్ఞతలు అని అన్నారు.. ఈసినిమా మన కెరీర్‌లో స్పెషల్ మూవీగా నిలిచిపోతుందన్నారు.. మార్చి 30 ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామన్నారు. కీర్తి సురేష్ మాట్లాడుతూ, ధరణి కత్తిపట్టాడు మార్చి 30న అందరం చూద్దామన్నారు. నాని గొప్ప స్నేహితుడు, సహనటుడు అన్నారు.. ఈసినిమా తర్వాత మీ అందరికీ వెన్నెలగానే గుర్తుంటానని అన్నారు. దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ, దసరా లాంటి వండర్‌ఫుల్ ప్రాజెక్టులో నన్ను రిఫర్ చేసిన దసరా కోడైరెక్టర్ వినయ్‌గారికి కృతజ్ఞతలు అన్నారు. దీప్తి మేడమ్‌కు కృతజ్ఞతలు అన్నారు. శ్రీకాంత్‌గారు దేశంలోనే టాప్ డైరెక్టర్‌గా ఎదుగుతారని అన్నారు.

# ఉదయ్‌శంకర్, మేఘా ఆకాష్ కొత్త చిత్రం

ఉదయ్‌శంకర్ హీరోగా కొత్త సినిమా హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ టెంపుల్‌లో ప్రారంభ మైంది. మన్మోహన్ డైరెక్టు చేస్తున్న ఈచిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ బ్యానర్‌పై డాక్టర్ సౌజన్య అట్లూరి సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీరామ్ క్లాప్ ఇచ్చారు. దినేష్ చౌదరి కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈసందర్భంగా హీరో



ఉదయ్ శంకర్ మాట్లాడారు.. హీరోగా తనకు ఇది రెండో సినిమా అన్నారు.. ఈ బ్యానర్‌లో రెండో సినిమా అన్నారు. నిర్మాతతో మరోసారి అసోసియేట్ కావటం చాలా ఆనందంగా ఉంద˘న్నారు. ఓ రకంగా ఇది ఫ్యామిలీ మూవీ అన్నారు.. మధునందన్‌తో కలిసి నటించటం ఆనందంగా ఉందన్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా కూడ ఉంటుందన్నారు. అతిత్వరలో రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నటుడు మధునందన్, దర్శకుడు మన్మోహన్, నిర్మాత నారాయణరావు తదితరులు మాట్లాడారు .ఏప్రిల్ నుంచి రెగ్యులర్ జరుగుతుందన్నారు.

# 'సిఐ భారతి' షూటింగ్ స్టార్ట్

కింగ్‌డమ్ మూవీస్ పతాకంపై ఘర్షణ శ్రీనివాస్ సమర్పణలో రమణారెడ్డి గడ్డం దర్శకత్వంలో విశాల పసుపూరి నిర్మిస్తున్న చిత్రం సిఐ భారతి.. నరేంద్ర, గరిమా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఈచిత్రం ప్రారంభోత్సవం గ్రాండ్‌గా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ మంత్రి మల్లారెడ్డి స్క్రిప్టు అందజేశారు. నటుడు ఆలీ తొలిసన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. అనంతరం దర్శకుడు రమణారెడ్డి మీడియాతో మాట్లాడారు.. రొటీన్‌కు భిన్నంగా



ఈచిత్రాన్ని తెరకెక్కించామన్నారు. సిఐ భారతి ఒక పవర్‌ఫుల్ స్టోరీ అన్నారు. ప్రస్తుతం ఆవులు పశుగ్రాసం లేక చెత్తకుప్పల వద్ద పేపర్లు తినే పరిస్థితి చూస్తున్నామని, దీని గురించి మా చిత్రంలో ఒక ట్రాక్ పెట్టటం జరిగిందన్నారు. మా సినిమా ద్వారా వచ్చే రిటర్న్స్‌లోకొంత భాగం పశుగ్రాసం కోసం కేటాయిస్తామన్నారు.. గతంలో తాను రెండు సినిమాలు చేశానని, ఇక మీదట కూడ కంటిన్యూగా సినిమాలు చేయాలన్న ఆలోచనతో ఉన్నట్టు తెలిపారు. ఈచిత్రాన్ని ఏప్రిల్ 10 నుంచి సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తిచేస్తామన్నారు.. కార్యక్రమంలో సమర్పకుడు ఘర్షణ శ్రీనివాస్, హీరోనరేంద్ర, హీరోయిన్‌గరిమా తదితరులు మాట్లాడారు.

# వేసవిలో వ్యాయామం ఇబ్బందా?



**మామూలుగానే ఎండవేడికి చెమట చిరాకు పెడుతుంటుంది. ఇక వ్యాయామం చేస్తోంటే ఇంకా ఇబ్బంది పెట్టేయదు? అలాగని విరామం ప్రకటించేద్దాం అనుకుంటున్నారా? అదే వద్దంటున్నారు నిపుణులు.**

- ఈ కాలం త్వరగా పొద్దెక్కుతుంది. వేడీ వేగంగా ప్రారంభమవుతుంది. రోజూ చేసే సమయానికి గంట ముందుకి షెడ్యూల్ మార్చుకోండి. సూర్యోదయానికి ముందే వ్యాయామం ప్రారంభిస్తే. వాతావరణం చల్లగా ఉంటుంది. కాబట్టి, చెమట సమస్య ఉండదు. పోనీ.. చల్లటి నీటితో స్ప్రే బాటిల్ దగ్గర పెట్టుకోండి. వ్యాయామం తర్వాత ఒళ్లు వేడెక్కినట్టు అనిపించినా, చిరాగ్గా అనిపించినా ముఖాన ఈ నీటిని స్ప్రే చేసుకుంటే తాజాగా అనిపిస్తుంది.
- ఏకధాటిగా చేయడం కూడా ఒక సమస్యే! కాబట్టి ఉదయం లేదా సాయంత్రం ఒక గంట అన్న పక్కా నియమాలొద్దు. ఉదయం 10 నిమిషాలే చేయాలనిపించిందా అంతే చేయండి. సాయంత్రం కుదిరితే అప్పుడే చేయండి. ఆఫీసులో భోజనమయ్యాక నాలుగు అడుగులేసినా సరే! ఎప్పుడు చేశామన్న దానికంటే దాన్ని కొనసాగించామా లేదా అన్నదానికే ప్రాధాన్యం ఇవ్వాలి.
- వేడికి ఒంట్లో సత్తువ అంతా క్షీణిస్తున్నట్లు అనిపిస్తుంది. రోజూ చేసే వ్యాయామాలైనా ఈ కాలం త్వరగా అలసిపోతుంటాం. కాబట్టి, పక్కాగా అనుకున్నవన్నీ చేసేయాలన్న కఠిన నిబంధనలొద్దు. ఇంట్లో, జిమ్‌లో కుస్తీలు పట్టలేకపోతున్నా అనిపిస్తే స్విమ్మింగ్, షటిల్, సాయంత్ర చల్లగాలికి నడక.. ఇలా ఏవైనా కొత్తవి ప్రయత్నించినా ప్రయోజనకరమే!
- దుస్తుల ఎంపికనీ చూసుకోవాలి. వదులుగా, తక్కువ వేడిని గ్రహించే లేత రంగు వస్త్రాలకే ప్రాధాన్యం ఇవ్వండి. చెమటను త్వరగా పీల్చుకునేలానూ ఉండాలి. వెంట నీళ్లసీసా ఉంచుకోవడం తప్పనిసరి. ప్రతి 15 నిమిషాలకు నీరు తీసుకునేలా నియమం పెట్టుకుంటే డీ హైడ్రేషన్, అలసట వంటివి ఉండవు. అయితే ఒకేసారి ఎక్కువగా తీసుకోవద్దు. కొద్దికొద్దిగా తీసుకుంటే కడుపులో తిప్పడం, నొప్పి వంటివి ఉండవు. ❑

# ఒలింపిక్స్ పసిడే ముఖ్య లక్ష్యం

**సంవత్సరం మారినా.. వేదిక మారినా.. తలపడే విభాగం మారినా..నిఖత్ జరీన్ దూకుడు మాత్రం మారలేదు. వరుసగా రెండో ఏడాది ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఈ తెలంగాణ బాక్సర్. ఇక ఒలింపిక్స్ పసిడిని ముద్దాడడమే లక్ష్యమంటోంది. ఆ కలను అందుకునే దిశగా సాగుతానని చెప్పిప ఆమె విజయం గూర్చి తెలుసుకుందాం.**




దిగ్గజ బాక్సర్ మేరీకోమ్‌ను సవాల్ చేసినప్పుడు ఆ అమ్మాయికి ఎందుకంత పొగరు? అని అన్నారు. చిన్నతనం నుంచి కట్టుబాట్లను దాటి.. సామాజిక అడ్డంకులను అధిగమించి.. సమస్యలను వెనక్కునెట్టి.. పోరాటాన్నే నమ్ముకున్న ఆమెకు తన సత్తాపై ఉన్న నమ్మకమిచ్చిన పొగరది! సెలక్షన్ ట్రయల్స్‌లో మేరీ చేతిలో ఓడిపోగానే.. ఆ అమ్మాయిని తక్కువ అంచనా వేశారు. కానీ ఎన్నో ఆటుపోట్లను చూసిన ఆమె.. కసితో ఎదిగింది. ఇప్పుడు ఒక్కసారి కాదు రెండు సార్లు విశ్వ విజేతగా అవతరించింది. ప్రపంచంలో మరే బాక్సర్‌కు సాధ్యం కాని రీతిలో మేరీకోమ్ ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు ఆ దిగ్గజ బాటలోనే సాగుతున్న నిఖత్.. మేరీ తర్వాత ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో ఒకటి కంటే ఎక్కువ స్వర్ణాలు గెలిచిన భారత బాక్సర్‌గా చరిత్ర సృష్టించింది. 2021 అక్టోబర్ నుంచి నిఖత్ ఒక్క బౌట్ కూడా ఓడిపోలేదు. రెండు సార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. నిరుడు స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నీలో, ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో, కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాలు దక్కించు కుంది. అన్ని సెలక్షన్ ట్రయల్స్‌లోనూ పైచేయి సాధించింది.

నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. వరుసగా రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్ కావడం అద్భుతమైన అనుభూతినిస్తోంది. స్వదేశంలో జరిగిన ఈ పోటీల్లో మద్దతుగా నిలబడ్డ అభిమానులకు ధన్యవాదాలు. ఈ స్వర్ణం దేశానికి అంకితం. ఆటపై ప్రేమే నన్ను నడిపిస్తోంది. దేశం కోసం పతకాలు సాధించాలనే పట్టుదల, రింగ్‌లో దిగితే వంద శాతం పోరాడాలనే అంకిత భావంతో సాగుతున్నా. ప్రత్యర్థి ఎవరైనా గెలవాలనే ధైర్యం ప్రదర్శిస్తా. ఒలింఫిక్స్ ఆడాలి. అందులో స్వర్ణం గెలవాలి. ఇదే నిత్యం నన్ను ప్రేరేపిస్తోంది. ఇప్పటివరకూ నా కెరీర్‌లో అత్యంత కఠినమైన ఛాంపియన్‌షిప్స్ ఇదే. బరువు విభాగం మారడంతో సీడింగ్ దక్కలేదు. దీంతో ఆరు బౌట్లలో తలపడాల్సి వచ్చింది. పైగా ప్రతి ప్రత్యర్థి కూడా గట్టి సవాలు విసిరారు. రెండో రౌండో టాప్‌సీడ్, ఆఫ్రికా ఛాంపియన్ రొమేసా, సెమీస్‌లో రియో ఒలింపిక్స్ కాంస్య విజేత వాలెన్సియాతో తలపడి గెలిచా. హెరెరాతో ప్రిక్వార్టర్స్‌లో పెదవి గాయమైనా పై చేయి సాధించా. అప్పటికే మూడు బౌట్లు ఆడడంతో క్వార్టర్స్‌లో రక్సాత్‌తో పోరులో అలసిపోయినట్లు అనిపించింది. కానీ తిరిగి పుంజుకుని 5–2తో నెగ్గా. ఇక ఫైనల్ సమరం కూడా హోరాహోరీగానే సాగింది. స్వదేశంలో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లోపోటీపడడం ఎంతో ఆనందంగా ఉంది. తరచుగా ఈ అవకాశం రాదు. సొంత అభిమానుల మధ్యలో విజయాలు సాధించడం ప్రత్యేకంగా అనిపిస్తోంది. తల్లిదండ్రుల ముందు టైటిల్ నెగ్గడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఇక ఒత్తిడి అనేదే లేదు. నేను సవాళ్లను ఇష్టపడతా. ఒత్తిడిలోనే అత్యుత్తమ ప్రదర్శన చేస్తా. ఇక్కడి ప్రజల మద్దతు కారణంగా ప్రత్యర్థితో పోలిస్తే మనకే ప్రయాజనం కలుగుతుంది.



నిరుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆడిన తర్వాత.. పారిస్ ఒలింపిక్స్ దృష్టిలో పెట్టుకుని బరువు విభాగం మారాలనుకున్నా 54తో పోలిస్తే 50 కేజీలకు మారడమే సులువనిపించింది. బరువు పెరగడం కంటే తగ్గాలనే నిర్ణయించుకున్నా. అందుకోసం కష్టపడ్డా. ఆహార నియమాలు పాటించా. ఒలింపిక్స్‌కు ముందు ఈ విభాగంలో మన ప్రదర్శన ఎలా ఉంటుందో తెలుసుకోవాలనే నిరుడు కామన్వెల్త్ క్రీడల్లో 50 కేజీల విభాగంలో తలపడ్డా. అప్పుడు పసిడి నెగ్గా. ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో గెలిచా. ముందుగా ఈ విజయాన్ని ఆస్వాదిస్తా. ఆ తర్వాత ఆసియా క్రీడల కోసంసన్నద్ధమవ్వాలి. అందులో మెరుగైన ప్రదర్శనతో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలి. ఒలింపిక్స్ బాక్సింగ్‌లో భారత్‌కు తొలి స్వర్ణాన్ని అందించి నా కలతో పాటు దేశం స్వప్నాన్ని సాకారం చేయాలన్నదే లక్ష్యం. ❑

# నిరంతర సాధన అవసరం



**పనిచేసే చోట మీరు అనుకున్న లక్ష్యం సాధించా లంటే నిరంతర సాధన తప్పనిసరి. అందుకోసం మిమ్మల్ని మీరు ప్రతీ క్షణం ప్రోత్సహించుకోవాలి.**

- మీరు ఏయే లక్ష్యాలను పూర్తి చేయాలను కుంటున్నారో అనే విషయాన్ని ముందు నిర్ణయించుకోవాలి. పెద్ద లక్ష్యన్ని పెట్టుకోండి. అయితే ఒక్కరోజులో దాన్ని సాధించలేరనే విషయం గుర్తుంచుకోండి. దాన్ని చేరుకోవడానికి చిన్న చిన్న మెట్లను ఏర్పరుచుకోండి. రోజులో మీకు అతిముఖ్యమైన పనిని ముందు చేయడానికి సిద్ధం కండి.
- ఏ రంగంలో ఉన్నా నిరంతర శోధన తప్పనిసరి అప్పుడే ఆయా రంగాల్లో సత్తా చూపగలుగుతారు. ఇందుకోసం నిరంతర పర్యవేక్షణ, నేర్పు చాలా అవసరం. పనికి సంబంధించి రోజుతో మొదలుపెట్టి వారానికి సరిపడా ప్రణాళిక రూపొందించుకోవాలి. దానికి అనుగుణంగా ముందుకు సాగాలి.
- కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు చేస్తున్న పనిలో అర్థం కాని విషయాలను సహోద్యోగులు లేదా పై అధికారినో లేదా ఆ రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అడిగి నివృత్తి చేసుకోవాలి. అడిగితే ఏమనుకుంటారో అన్న మీమాంసవద్దు.
- లక్ష్యాన్ని ఓ చోట కనిపించేలా రాసి పెట్టుకోవాలి. నిరంతరం దాన్ని చూస్తే ఉంటే సాధించాలనే తపన పెరుగుతుంది. ఆ రోజుకు మీరు అనుకున్న పనులను పూర్తిచేస్తే మీకు మీరే శభాష్ అనుకోండి. వీలైతే ఓ కేకో, చాక్లెట్‌తోనో పండుగ చేసుకోండి.
- మీ చుట్టు స్ఫూర్తిమంతమైన వ్యక్తులు ఉండేలా చూసుకోవాలి. అలాగే వారి సూచనలు, సలహాలను తీసుకుంటూ ముందుకు నడవాలి. మీ లక్ష్యసాధన ఎంత వరకు వచ్చిందనే విషయాన్ని సమీక్షించుకోండి ఇది చాలా అవసరం.
- లక్ష్యానికి సంబంధించిన విషయాలపైనే దృష్టిపెట్టాలి. మిగతా వాటికి ప్రాముఖ్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ❑

## చెలి చిట్కా



కాకరకాయల్లో చేదు పోవాలంటే వాటిని ముక్కలుగా కోసి ఉప్పు నీళ్లలో అరగంట ఉంచితే సరి కూర రుచిగా ఉంటుంది. ముక్కలూ త్వరగా వేగు తాయి. ❑

# చర్మతత్వానికో లేపనం ..

సీజన్ మారుతున్నప్పుడల్లా చర్మం తీరు మారుతుంది. దానికి తగినట్లు వేసే లేపనాలు ముఖాన్ని మెరిసేలా చేస్తాయి. అందుకు నిపుణులు చెబుతున్న ఈ ఫేస్ మాస్క్‌ల గురించి తెలుసుకుందాం..

**పొడి చర్మానికి..** యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మెండుగా ఉండే తేనె పొడి చర్మానికి ఔషధంలా పనిచేస్తుంది. పేలవంగా మారినా చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. పొడిబారే చర్మ తత్వం ఉన్నప్పుడు తేనె చక్కటి ఉపశమనం అందిస్తుంది. పచ్చిపాలకు తేనె కలిపి ముఖానికి రాసి ఆరనిచ్చి కడిగితే చర్మం తేమగా మారుతుంది. చెంచా చొప్పున తేనె కలబంద పాలకు తేనె కలిపి ముఖానికి రాసి ఆరనిచ్చి కడిగితే చర్మం తేమగా మారుతుంది. చెంచా చొప్పున తేనె, కలబంద గుజ్జుకు రెండు చుక్కలు ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కలిపి. ముఖానికి పూత వేయాలి. పది నిమిషాలయ్యాక కడిగితే చాలు ఇది చర్మానికి మాయిశ్చరైజర్‌లా పనిచేసి మృదుత్వాన్ని అందిస్తుంది.

**జిడ్డుకు దూరంగా..** ముఖం తరచూ జిడ్డు కారుతుంటే.. రెండు చెంచాల నీటిలో కొద్దిగా వంటసోడా కలిపి ముఖానికి రాయండి. పది నిమిషాలాగి చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే సరి.



ఈ లేపనం చర్మ రంధ్రాల్లో మురికి, నూనెలను పోగొడుతుంది. అంతేకాదు నల్లని మచ్చలు, గీతలు కూడా దూరమవుతాయి.

**రెండు రకాల చర్మతత్వం...** కొన్నిసార్లు జిడ్డుగా, మరొకసారి పొడిబారినట్లుండే చర్మతత్వం కొందరిలో కనిపి స్తుంది. ఇలాంటప్పుడు మేను కాంతిమంతంగా మారా లంటే. ఒక గుడ్డు తెల్లసొనకు తేనె, చెంచా నారింజ రసం, పావుచెంచా పసుపు కలిపి ముఖం, మెడ, చేతులకు రాయాలి. ఆరాక చల్లటి నీటితో కడిగేస్తే చాలు. ముఖ చర్మమంతా ఒకేలా మెరుపు లీనుతుంది. ❑

# పరీక్షల సమయంలో పోషకాలు

**పిల్లలకు పరీక్షలు. చదివినవన్నీ జ్ఞాపకం ఉండాలి.. చదవడానికి ఓపిక ఉండాలంటే పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలంటున్నారు నిపుణులు.**

పరీక్షలప్పుడు పిల్లల్లో సాధారణంగానే ఆందోళన, ఒత్తిడి మొదలవుతుంది. ఇవి కూడా శరీరంలోని శక్తిని హరిస్తాయి. నిస్సత్తువగా మారుస్తాయి. ఆరోగ్యంతోపాటు జీవక్రియలు సమన్వయం చేయగల శక్తి పిల్లలకు ఉండాలంటే పోషక విలువలున్న బ్యాలెన్స్‌డ్ డైట్ ద్వారానే వీలవుతుంది. శరీరం డీహైడ్రేట్ కాకుండా మంచినీళ్లను తాగించాలి. శారీరకంతోపాటు శ్వాస సంబంధిత వ్యాయామాలను చేయిస్తే తగినంత ఆక్సిజన్ అంది, శరీరం శక్తిమంతమవుతుంది.

**సమన్వయంగా...** కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లుసహా పాల ఉత్పత్తులు, తాజా కూరగాయలు, పండ్లు వంటివి రోజువారీ ఆహారంలో ఉండాలి. కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని తీసుకుంటే నిద్ర వస్తుందని కొందరు భావిస్తారు. కానీ వీటిలో పీచు, చక్కెర స్థాయిలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచడమే కాకుండా శరీరాన్ని శక్తిమంతంగా మారుస్తాయి. అన్నం, గోధుమ, బీన్స్, అరటిపండ్లు వంటివి జీర్ణమవడానికి కొంత సమయం పడుతుంది. దీంతో కాస్తంత మందంగా అనిపించే అవకాశం మాత్రమే ఉంటుంది. అయితే వీటిని పిల్లలకు అందించడం తప్పనిసరి. అలాగే పండ్లు, పాల ఉత్పత్తులోని కార్బొహైడేటు కాల్షియం వంటివి పిల్లలను ఒత్తిడికి దూరంగా ఉంచుతాయి. పండ్లతో చేసే స్మూతీలు రుచికరంగానూ ఉంటాయి. చదువుపై ఏకాగ్రతను పెంచుతాయి.



అసమానతగా... మూడుపూట్ల కడుపునిండా తినిపించాలి అనుకోవద్దు. కాస్త వెలితిగానే పెట్టండి. అయితే అన్ని రకాల ప్రయోజనాలూ అందేలా చూడాలి. ఉదయం ఇడ్లీ, దోశ, ఉడికించిన గుడ్లు, పండ్లు, టోస్ట్, కూరగాయల ముక్కలు, మొలకలు ఉంచిన శాండ్‌విచ్ వంటివి కడుపు నిండేలా ఇవ్వాలి. మధ్యాహ్నభోజనం తేలికగా అరిగేలా ఉండాలి. ఇందులో తక్కువ మోతాదులో గింజధాన్యాలు, విత్తనాలు వంటివి మంచిది. ఇవి విటమిన్ ఈ, అసంతృప్త కొవ్వులు, ప్రొటీన్లను పుష్కలంగా శరీరానికి అందిస్తాయి. కార్బొహైడ్రేట్లను సమన్వయం చేస్తాయి. ఈ పోషకాలన్నీ మెదడు పనితీరును ఆరోగ్యంగా ఉంచి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. సాయంకాలం స్నాక్స్‌గా చేప లేదా చికెన్‌ను నూనెతోకాకుండా ఎయిర్‌ఫ్రై చేసి ఇస్తే మంచిది. అలాగే డిన్నర్ తక్కువగా తేలికగా జీర్ణమయ్యేలా క్రీంలేని వెజిటబుల్ లేదా ప్రొటీన్లుండేలా సూప్స్ ఇవ్వాలి. ❑



# రామనామము విశిష్టమైనది..

తల్లిదండ్రుల మాట జవదాటని తనయుడిగా, సత్యవాక్పరి పాలకుడిగా, ప్రజలను కంటికి రెప్పలా కాపాడే ధర్మ ప్రభువుగా అందరి మన్నలను పొందిన శ్రీరామచంద్రుడు ఎంతో మహోన్నతుడు. తమ్ముళ్ళ పట్ల ప్రేమానురాగాలు, భర్యాభార్తల మధ్య ఉండవలసిన అనురాగం, ఆప్యాయతలు, పిల్లల పట్ల తండ్రి బాధ్యత మొదలైనవన్నీ తాను ఆచరించి లోకానికి తెలియజెప్పిన ఆదర్శమూర్తి శ్రీరాముడు, రామాయణంలో పవిత్రతకు సీతాదేవి. సోదరమైత్రికి లక్ష్మణుడు, వినయానికి భరతుడు, విశ్వాసానికి గుహుడు, స్నేహానికి సుగ్రీవుడు, భక్తికి శబరి, ప్రభుసేవ, వాక్చాతుర్యానికి హనుమంతుడు ఇలా ప్రతి పాత్రామహోన్నత విలువలతో కూడుకుని ఆత్మీయత, అనుబంధం, అనురాగాలను గుర్తుచేస్తాయి.

కులమతాలకు అతీతంగా ధనిక బీద తారతమ్యాలు లేకుండా అందరినీ సమానంగా ప్రేమించడం, సమానధర్మాన్ని ఆచరించడం ఒక్క రాముడికి సాధ్యమైంది. అందుకే ఆయన ప్రజల మనసులలో శాశ్వతంగా నిలిచి పోయాడు. తండ్రి మాటను నిలబెట్టడానికి తన జీవితాన్ని, యౌవనాన్ని అడవిపాలు చేసుకున్న శ్రీరామచంద్రుడు ఎంతో మహోన్నతుడు. తల్లిదండ్రుల మాట జవదాటని తనయుడిగా, సత్యవాక్పరిపాలకుడిగా, ప్రజలను కంటికి రెప్పలా కాపాడే ధర్మ ప్రభువుగా జీవించి, అందరి మన్నలను పొందాడు. కోదండరాముని కథని ఎన్నిమార్లు విన్నా, చదివినా తనివి తీరదు.

రామ అనే శబ్ధం ఒకసారి పటిస్తే విష్ణు సహస్రనామాలు ఒకసారి పఠించిన దానితో సమానము అంటారు. శ్రీరామనవమి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించి, చైత్ర శుద్ధ నవమినాడు దేశమంతా శ్రీ సీతారామ కళ్యాణం జరుపుతారు. శ్రీరామనవమి నాడు శ్రీరామచంద్రుడిని రంగురంగుల పూలతో అలంకరించి, రుచికరమైన పానకం, వడపప్పు నైవేద్యంగా సమర్పించి, సీతాదేవిని మారేడు దళములతో, ఆంజనేయస్వామిని తమలపాకులతో ఆర్చిస్తే అనంత ఫలవతాలు కలుగుతాయంటారు. 'రామ' అనే శబ్ధం ఒకసారి పటిస్తే విష్ణుసహస్రనామాలు ఒకసారి పఠించిన దానితో సమానము అంటారు. కనుక రామనామము అంత విశిష్టమైనది. అన్ని నామములలో కెల్లా శ్రేష్టమైనది. సకల గుణాభిరాముడు, సద్గుణ సంపన్నుడు, సత్యధర్మ పరాయణుడు శ్రీరామచంద్రుడి జన్మదినం లోకానికంతటికీ పర్వదినం.

**- కాయల నాగేంద్ర**

ఆధ్యాత్మికం

# మరకలు పోగొట్టే పంచదార

**ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారంటే మెచ్చనిది ఎవరు?** కానీ, దీన్ని ఆహారంలో ఎంత తక్కువ వాడితే అంత మంచిదంటారు వైద్యులు. మరి దీన్ని కొంచెం వినియోగిస్తే చాలు.. మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే..



- పూలవాజుల్లో నీళ్ల మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి.
- బేక్ చేసిన బిస్కెట్లూ పఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి.
- గడ్డిజాతి మొక్కల్ని (పోర్ట్యులాకా, లెమన్‌గ్రాస్, వీట్‌గ్రాస్) వంటివి పెంచేటప్పుడు మొదట్లో కొద్దిగా పంచదారని వేయండి. చక్కగా ఏపుగా ఎదుగుతాయి.
- దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పందారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది.
- చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే.. కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది. ❑



# బెండకాయపచ్చడి

**కావాల్సినవి :** బెండకాయలు – పావుకిలో, పచ్చిమిర్చి–గుప్పెడు, చిన్న ఉల్లిపాయ–ఒకటి , చితపండు–కొద్దిగా నూనె–వేయించడానికి సరిపడా, ఉప్పు– తగినంత.

**తయారీ :** బెండకాయ, ఉల్లికాయ ముక్కలను కోసుకుని పక్కన పెట్టుకోవాలి. ముందుగా కడాయిలో బెండకాయ ముక్కలను వేసి నూనె లేకుండా వేయించాలి. ఇలా చేయడం వల్ల పచ్చడి జిగురు లేకుండా ఉంటుంది. తర్వాత కడాయిలో కొద్దిగా నూనె పోసి పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, బెండకాయ ముక్కలు వేసి వేయించాలి. చివరిగా కొద్ది చింతపండును కూడా వేసి చిన్న మంట మీద బాగా మగ్గనివ్వాలి. చల్లారిన తర్వాత వీటిని మిక్సీలో వేసి పచ్చడి చేయాలి. ❑



## నేను చేసిన పనికి మా నాన్న హెచ్‌ఐవి టెస్ట్ చేయించాడు - శిఖర్ ధావన్

**న్యూఢిల్లీ:** టీనేజ్ వయసులో తాను చేసిన ఓ తింగరి పనికి తన తండ్రి చితక్కొట్టాడని టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్ అన్నాడు. హెచ్‌ఐవి టెస్ట్ కూడా చేయించాడని గుర్తు చేసుకున్నాడు. పేలవ ఫామ్, యువ ఆటగాళ్లు సత్తా కనబరచడంతో టీమిండియాకు దూరమైన శిఖర్ ధావన్ ఐపిఎల్ 2023 సీజన్ పైనే నమ్మకం పెట్టుకున్నాడు. ఈ సీజన్‌లో సత్తా చాటి మళ్లీ టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇవ్వాలని, వన్డే ప్రపంచకప్ ఆడి ఆటకు వీడ్కోలు పలకాలని ప్రణాళికలు రచిస్తున్నాడు. తాజాగా ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శిఖర్ ధావన్ ఆటతో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తనకు టాటూస్ వేసుకోవడం చిన్నప్పటి నుంచి ఇష్టమని, ఓసారి తన తల్లిదండ్రులకు తెలియకుండా టాటూ వేసుకున్నందుకు తన తండ్రి చితక్కొట్టాడని తెలిపాడు. టాటూల వల్ల లేని పోని రోగాలు వస్తాయని, హెచ్‌ఐవి టెస్ట్ కూడా చేయించాడని గుర్తు చేసుకున్నాడు. నాకు 14,15 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మా కుటుంబ సభ్యులకు తెలియకుండా నా వీపు మీద టాటూ వేయించుకున్నాను. 3,4 నెలలు గడిచిన తర్వాత ఓ రోజు నా టాటూను మా నాన్న చూశాడు. తీవ్ర ఆగ్రహానికి గురైన ఆయన చితక్కొట్టాడు. టాటూల వల్ల లేని పోని రోగాలు వస్తాయని భయపెట్టాడు. ఆయన మాటలతో నేను కూడా చాలా భయపడ్డాను. నేను భయపడుతున్నది తెలుసుకున్న మా నాన్న హెచ్‌ఐవి టెస్ట్ చేయించారు. అదృష్టవశాత్తు నెగటివ్ వచ్చింది. ఇక నేను మొదటగా వేసుకున్న టాటూ తేలు బొమ్మ. అప్పుడు నా ఆలోచన అలాగే ఉండేది. ఆ తర్వాత దాని మీద డిజైన్ వేయించాను. నా చేతి మీద శివుడి టాటూ వేయించుకున్నాను. అలానే అర్జునుడి టాటూకూడా వేయించుకున్నానని తెలిపారు.


# భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్న కెకెఆర్

## కొత్త కెప్టెన్ పేరు ప్రకటన కూడా అప్పుడే



**ముంబయి:** అభిమానులతో ఐపిఎల్ ముందే ఇంటరాక్ట్ అవడం కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రత్యేకంగా ఈవెంట్ నిర్వహించింది. ఈ విషయం మరిచిపోయేలోపే మరో ఫ్రాంచైజీ కూడా భారీ ప్రోగ్రాం కోసం ఏర్పాట్లు చేస్తోందని తెలుస్తోంది. అదే కోల్‌కతా నైట్ రైడర్స్. ఈ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వెన్నునొప్పితో బాధ పడుతున్న సంగతి తెలిసిందే. ఈ నొప్పి కారణంగా అతను ఐపిఎల్‌కు కూడా దూరమయ్యేలా ఉంది పరిస్థితి. దీంతో ఆ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరం ఏర్పడింది. అయ్యర్ వెన్ను నొప్పికి సర్జరీ అవసరం అని వైద్యులు చెప్తున్నారట. దీంతో అతను కనుక సర్జరీ చేయించుకుంటే కనీసం ఆరేడు నెలలు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. అప్పుడు కేవలం ఐపిఎల్ మాత్రమే కాదు, డబ్ల్యూటిసి ఫైనల్ కూడా అతను ఆడటం జరగదు. ఈ ఏడాది చివర్లో జరిగే వన్డే వరల్డ్ కప్‌లో ఆడటం కూడా అనుమానమే. ఈ క్రమంలోనే అయ్యర్ సర్జరీకి దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఏదేమైనా అయ్యర్ ఈ ఏడాది ఐపిఎల్ మొత్తం ఆడటం మాత్రం జరిగేలా లేదు. సర్జరీ చేయించుకుంటే పూర్తిగా ఐపిఎల్‌కు దూరం అవుతాడు. లేదంటే తొలి సగం మ్యాచుల్లో ఆడటం కుదరదు. ఈ క్రమంలోనే కెకెఆర్ కొత్త కెప్టెన్‌గా ఎవర్ని నియమించాలని ఆ ఫ్రాంచైజీ తెగ ఆలోచిస్తోంది. టీమిండియా ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్, విండీస్ ప్లేయర్లు సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్ పేర్లను కెకెఆర్ యాజమాన్యం పరిగణనలోకి తీసుకుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తమ జట్టు కొత్త కెప్టెన్ ఎవరో ప్రకటించేందుకు కెకెఆర్ ఒక భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలోనే కెకెఆర్ కొత్త కెప్టెన్ పేరును ప్రకటిస్తారట. ఈ వేడుకలకు కెకెఆర్ యజమాని, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కూడా హాజరవుతారని వార్తలు వినిపిస్తున్నాయి. చాలాకాలం గ్యాప్‌తర్వాత మళ్లీ హోం, ఎవే ఫార్మాట్లో ఐపిఎల్ జరుగుతోంది. దీంతో అభిమానులు కూడా తమ ఫేవరెట్ టీమ్స్‌ను వాళ్ల హోం గ్రౌండ్‌లో చూసేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

## చేపాక్‌లో సీట్లకు పెయింట్ వేస్తున్న ధోనీ



**చెన్నై:** దాదాపు ఏడాది గ్యాప్ తర్వాత టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ మళ్లీ మైదానంలో అడుగు పెట్టేందుకు రెడీ అవుతున్నాడు. 2019 తర్వాత మళ్లీ ఈ సారి ఐపిఎల్‌ను హోం, ఎవే ఫార్మాట్‌లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో మళ్లీ తన అభిమాన చెపాక్ స్టేడియంలో బరిలో దిగేందుకు ధోనీ చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఈ క్రమంలో అతను చేస్తున్న చిన్న చిన్న తమాషా పనులను చెన్నై సూపర్ కింగ్స్ తమ ట్విటర్‌లో పంచుకుంటోంది. ఐపిఎల్ కోసం అందరికన్నా ముందు ప్రాక్టీస్ మొదలుపెట్టిన ప్లేయర్ ధోనీనే. ఈ క్రమంలోనే స్టేడియంలోని కొన్ని సీట్లకు ధోనీనే స్వయంగా ఎల్లో పెయింట్ వేశాడు. చిన్న పెయింట్ డబ్బా తీసుకుని, సీట్లకు స్ప్రే పెయింట్ వేస్తూ కనిపించాడు. ఈ వీడియోను తమ సోషల్ మీడియాలో పంచుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఇది కచ్చితంగా ఎల్లోవే ఏప్రిల్ మూడు కోసం వెయిట్ చేస్తున్నాం అని ట్వీట్ చేసింది. ఈ ఐపిఎల్ సీజన్‌లో తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు పోటీ పడనున్నాయి. అయితే ఈ మ్యాచ్ జరిగేది చెన్నైలో కాదు అహ్మదాబాద్‌లో. మార్చి 1న జరిగే ఈ మ్యాచ్‌లో ధోనీ బరిలోదిగినా కూడా అది తమ చెన్నై ఫ్యాన్స్ ముందుకాదు. ఆ తర్వాత అంటే ఏప్రిల్ 3న చెన్నై జట్టు లక్నో సూపర్ జెయింట్స్‌తో చెపాక్‌లో తలపడుతుంది. ఈ మ్యాచ్ కోసమే స్టేడియాన్ని ముస్తాబు చేస్తున్నారు. ధోనీ కూడా సీట్లకు పెయింట్ వేసి తనకు ఇచ్చిన స్ప్రే పెయింట్ డబ్బా పని చేస్తోందని చెప్పడం వీడియోలో కనిపిస్తుంది. ధోనీ గతేడాది చెన్నై తరఫున ఫర్వాలేదనిపించాడు. మొత్తం 14 మ్యాచ్‌లు ఆడిన అతను 123.40 స్ట్రైకరేటు, 33.14 సగటుతో 232 పరుగులు చేశాడు.



## మా ఇద్దరిలో విరాట్ డాన్స్ అదరగొడతాడు: అనుష్క

**న్యూఢిల్లీ:** స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి డ్యాన్స్ అదరగొడతాడని ఆయన సతీమణి అనుష్కశర్మ వెల్లడించింది. ఇటీవల ముంబయిలో జరిగిన ఇండియన్ స్పోర్ట్స్ ఆనర్స్ కార్యక్రమంలోపాల్గొన్నారు విరాట్, అనుష్క. ఆ కార్యక్రమంలో వారిద్దరు ఆసక్తికర రాపిడ్‌ఫైర్‌ను ఎదుర్కొన్నారు. డ్యాన్స్ ఫ్లోర్‌పై ఎవరి ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అని ప్రశ్నించగా విరాట్‌ను చూపించింది అనుష్క. ఆమె సమాధానానికి కోహ్లి ఆశ్చర్యపోయాడు. నేను డ్యాన్స్ బాగా చేస్తానా? అని అడిగాడు. దానికి ఆమె అవునని చెప్పింది. ఈ సందర్భంగా తన పాత రోజులను గుర్తుచేసుకున్నాడు విరాట్. ఏదైనా పార్టీకి వెళ్లాక మద్యం సేవిస్తే డ్యాన్స్ చేస్తాను. కానీ పార్టీకి హాజరైన వారు నేను అక్కడ ఉండాలని కోరుకోరు. దాన్ని నేను పట్టించుకోను. ఇకపై మాత్రం తాగను అని తెలిపాడు. నార్వేకు చెందిన అబ్బాయిల డ్యాన్స్ గ్రూప్ క్విక్‌స్టైల్‌తో ఇటీవల విరాట్ బ్యాట్ పట్టి చేసిన డ్యాన్స్ నెట్టింట వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.





## రాజస్థాన్ బౌలింగ్ దళంలో ప్రసిధ్ స్థానంలో సందీప్ శర్మ

**ముంబయి:** పదహారో సీజన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకుంది. స్టార్ పేసర్ ప్రసిధ్ కృష్ణ స్థానంలో అనుభవజ్ఞుడైన స్వింగ్ బౌలర్ సందీప్‌శర్మను తీసుకుంది. ప్రసిద్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దాంతో అతని ప్లేస్‌లో కుడి చేతివాటం ఫాస్ట్‌బౌలర్ అయిన సందీప్‌ను జట్టులోకి తీసుకుంది. సందీప్‌కు ఐపిఎల్‌లో పది సీజన్లు ఆడిన అనుభవం ఉంది. గతంలో అతను పంజాబ్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు ఆడాడు. పవర్ ప్లేలో తన స్వింగ్ బౌలింగ్‌తో బ్యాటర్లను ఇబ్బంది పెడతాడు. 2014లో సందీప్ మెరుగైన ప్రదర్శన చేశాడు. పంజాబ్ కింగ్స్‌కు ఆడిన అతను ఆ సీజన్‌లో 18 వికెట్లు నేలకూల్చాడు. 2016, 17 సీజన్లలోనూ ఈ పేసర్ 15,17 వికెట్లతో సత్తా చాటాడు. 2022 మినీ వేలంలో రూ.10 కోట్లకు ప్రసిద్‌ను కొనుగోలు చేసింది. గత సీజన్‌లో అతను రాజస్థాన్ తరఫున అత్యధిక వికెట్లు తీశాడు. 17 మ్యాచ్‌ల్లో ప్రసిధ్ 19 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ ఆరంభం నుంచే సత్తా చాలాలనుకుంటున్న రాజస్థాన్‌కు షాకింగ్ న్యూస్. బంగ్లాదేశ్ క్రికెటర్లు లిట్టన్‌దాస్, షకిబుల్ హసన్ ఈ సీజన్‌లో ఆడేది అనుమానమే. కారణం ఏమిటంటే వీళ్లకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇంకా ఇవ్వలేదు. ఏప్రిల్ 4,8 మధ్య ఐర్లాండ్‌తో టెస్టు మ్యాచ్ ఉన్నందున ఈ స్టార్ ప్లేయర్స్‌కు ఎన్‌వోసి ఇవ్వడం లేదని బిసిబి ప్రెసిడెంట్ నజ్ముల్ హసన్ తెలిపారు. దాంతో మ్యాచ్ విన్నర్ అయిన ఆల్‌రౌండర్ షకిబ్ సేవల్ని రాజస్థాన్ కోల్పోయే ఛాన్స్ ఉంది. పదిహేనో సీజన్‌లో సంజూశాంసన్ కెప్టెన్సీలో అదరగొట్టిన రాజస్థాన్ రాయల్స్ రన్నరప్‌గా నిలిచింది. హార్దిక్ పాండ్యా సారథ్యంలోని గుజరాత్ టైటన్స్ చేతిలో ఫైనల్లో అనూహ్యంగా ఓటమిపాలైంది. దాంతో ఈ సారి కప్పు కొట్టాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. పదహారో సిజన్ ఐపిఎల్ మార్చి 31న మొదలుకానుంది. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది.

## పసివాడిని కాపాడిన కెప్టెన్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో గాయాలు చాలా సహజం. కానీ ఒక్కోసారి ఆటగాళ్లు తప్పనిసరి పరిస్థితుల్లో గాయాలపాలు అవ్వాల్సి వస్తుంది. తాజాగా సౌతాఫ్రికా, వెస్టిండీస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు 20 ఓవర్లలో 258 పరుగుల భారీ స్కోరు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో బరిలో దిగిన సఫారీలకు కూడా అదిరిపోయే ఆరంభం లభించింది. క్వింటన్ డీకాక్ 43 బంతుల్లో సెంచరీతో చెలరేగాడు. ఈ క్రమంలో ఇన్నింగ్స్ మూడో ఓవర్లో అకీల్ హోస్సేన్ వేసిన బంతిని లాంగాఫ్ వైపుగా డీకాక్ బాదాడు. దీన్ని ఆపేందుకు విండీస్ కెప్టెన్ రావ్‌మెన్ పావెల్ వేగంగా పరుగు తీశాడు. డైవ్ చేస్తే బంతి బౌండరీ వెళ్లకుండా ఆపే అవకాశం కనిపించింది. కానీ పావెల్ డైవ్ చేయలేదు. ఎందుకంటే బంతిని పట్టుకోవడానికి ఐదేళ్ల పసివాడు బౌండరీ లైన్ దగ్గరకు వచ్చి ఉన్నాడు. తను డైవ్ చేస్తే ఆ పసివాడిని ఢీకొట్టడం ఖాయమని పావెల్‌కు అర్థమైంది. దీంతో డైవ్ చేయకుండా పరుగును ఆపే ప్రయత్నం చేశాడు. కానీ అప్పటికే చాలా వేగంగా వస్తుండటంతో అతను పూర్తిగా కంట్రోల్ చేసుకోలేకపోయాడు. అయితే పిల్లవాడికి తగలకుండా పసివాడి పైనుంచి ముందుకు దూకాడు. ఈ క్రమంలో వెనుక ఉన్న ఎల్‌ఇడిలను బలంగా తాకాడు. అక్కడితో ఆగకుండా వాటిపై నుంచి అవతలకు వెళ్లి, అక్కడ ఉన్న స్టీల్ పైపులకు కూడా ఢీకొట్టాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

## స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు



**ముంబై, మార్చి 27:** విపరీతంగా పెరుగుతున్న బంగారం ధరలు అప్పుడప్పుడు కాస్త తగ్గుముఖం కూడా పడుతున్నాయి. తాజాగా బంగారం ధరలలో సోమవారం కాస్త తగ్గుదల నమోదైంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.140తగ్గగా, 24క్యారెట్లకు రూ.150తగ్గింది. భారతదేశంలో బంగారం ధర 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.54,710 వద్ద ట్రేడవుతోంది. 10 గ్రాముల 24 క్యారెట్లకు రూ.59,690 వద్ద ట్రేడవుతోంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,900లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,880గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.59,780గా ఉంది. ఇక కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్లధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,350గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,400లుగా ఉంది. అదే విధంగా తమిళనాడులోని కోయంబత్తూరు, మధురై, సేలం, వేలూరు, తిరుచ్చి, ఈరోడ్ 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,400లుగా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.55,350గా ఉంది.

# ఫస్ట్ సిటిజన్స్ చేతికి సిలికాన్ వ్యాలీ బ్యాంకు!

**వాషింగ్టన్, మార్చి 27:** యావత్ ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆందోళనలోకి నెట్టింది అమెరికాకు చెందిన సిలికాన్ వ్యాలీ బ్యాంకు. అయితే దీనిని కాపాడేందుకు అమెరికా సెంట్రల్ బ్యాంకు అనేక చర్యలు చేపట్టిన విషయం విదితమే. డిపాజిటర్ల సొమ్ముకు కూడా గ్యారెంటీ ఇచ్చింది అక్కడి ప్రభుత్వం. ఈ క్రమంలో కంపెనీ చేతులు మారుతోంది. స్టార్టప్‌కంపెనీలతో ఎక్కువగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న అమెరికాలో 16వ అతిపెద్ద సిలికాన్ వ్యాలీ చేతులు మారిపోయింది. నిధుల కొరతతో కుప్పకూలిన ఈ బ్యాంకును ఫస్ట్ సిటిజన్స్ చేజిక్కించుకుంది. దీనికి ముందు రెండు సంస్థల మధ్య చర్చలు తారా స్థాయికి చేరాయని, త్వరలోనే డీల్ జరగవచ్చని కూడా తెలిసింది. తాజా డీల్ సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఖాతాదారుల్లో కొత్త ఆనందాన్ని కలిగిస్తోంది. ఫస్ట్ సిటిజన్, సిలికాన్ వ్యాలీ బ్యాంకుల మధ్య జరిగిన డీల్ ప్రకారం కుప్పకూలిన ఎస్‌విబి డిపాజిట్లు, రుణాలను చేతులు మారాయి. సిలికాన్ వ్యాలీ బ్యాంకు దివాలా తీసిన తర్వాత దానిని సొంతం చేసుకునేందుకు ఫస్ట్ సిటిజన్స్ బ్యాంకు తన బిడ్‌ను సమర్పించింది. తాజా చర్చల తర్వాత సమస్యాత్మక సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఫైనాన్షియల్ గ్రూప్‌కు చెందిన అన్ని డిపాజిట్లు, రుణాలను పొందేందుకు ఫస్ట్ సిటిజన్స్ బ్యాంకు అండ్ ట్రస్ట్ అంగీకరించిందని కూడా ఒక నివేదిక వెల్లడించింది. సిలికాన్ వ్యాలీ బ్యాంకుకు చెందిన సుమారు 72 బిలియన్ డాలర్ల ఆస్తులను 16.5 బిలియన్ల తగ్గింపుతో కొనుగోలు ఒప్పందం జరిగిందని సమాచారం. మార్చి 10 నాటికి సిలికాన్ వ్యాలీ బ్యాంకు, నేషనల్ అసోసియేషన్ దాదాపుగా 167 బిలియన్ డాలర్ల విలువైన ఆస్తులతో పాటు 119 బిలియన్ డాలర్ల డిపాజిట్లకు కలిగి ఉన్నాయి. ప్రస్తుతం సిలికాన్ వ్యాలీ బ్యాంకును సొంతం చేసుకున్న అమెరికా బ్యాంకు ఫస్ట్ సిటిజన్స్ దేశంలో 30వ అతిపెద్ద బ్యాంకుగా తెలుస్తోంది. దీనికి అమెరికాలోని 22 రాష్ట్రాల్లో మొత్తంగా 500 కంటే ఎక్కువ బ్యాంకు శాఖలున్నాయి.




# దూసుకెళ్తున్న ఆకాశ ఎయిర్‌లైన్స్

**ముంబై, మార్చి 27:** దివంగత భారత స్టాక్ మార్కెట్ బిగ్ బుల్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా డ్రీమ్ ప్రాజెక్ట్ ఆకాశ ఎయిర్. తక్కువ ఖర్చులో విమానాయానం చేయాలనుకునే బడ్జెట్ ప్రయాణికుల కోసం దీనిని ప్రారంభించిన విషయం విదితమే. భారత విమానయాన రంగంలో అడుగుపెట్టిన యేడాదిలోనే సంస్థ తనదైన గుర్తింపును తెచ్చుకుంటోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విడుదల చేసిన ఫిబ్రవరి నెలవారీ గణాంకాల ప్రకారం, ఆకాశ ఎయిర్ మార్కెట్ వాటా 3 శాతానికి చేరుకుంది. మార్చి చివరి నాటికి 18 ఎయిర్‌క్రాఫ్ట్‌లను చేర్చాలని భావించిన ఎయిర్‌లైన్ సంస్థ ప్రస్తుతం 19వ విమానాలను కలిగి ఉంది. ప్రస్తుతం దేశీయ విమానయానంలో అగ్రగామిగా ఉన్న ఇండిగో ఆగస్టు 4, 2006లో ప్రారంభం కాగా, ఆకాశ ఆగస్టు 7, 2022లో కార్యకలాపాలను ప్రారంభించాయి. అప్పట్లో ఇండిగోలో స్టార్టప్ టీమ్‌లో భాగమై ఆదిత్య ఘోష్ ఇప్పుడు ఆకాశలో పనిచేస్తున్నారు. కార్యకలాపాలు ప్రారంభించిన కొత్తలో తొలి యేడాది ఇండిగో కేవలం 2.6 శాతం మార్కెట్ వాటాను సంపాదించుకోగలిగింది. తాజాగా ఆకాశ దానిని అధిగమించి మొదటి యేడాదిలోనే కష్టమర్లకు మరింతగా చేరువైందని గణాంకాలు చెబుతున్నాయి. ఇండిగో ప్రస్తుతం 75 కంటే ఎక్కువ దేశీయ గమ్యస్థానాలకు, ప్రపంచవ్యాప్తంగా మొత్తం 100 గమ్యస్థానాలకు తన విమానాలను నడుపుతోంది. భారత విమానయాన రంగాన్ని మార్చి 2007 నుంచి ఒక్కసారి వెనక్కి తిరిగి గమనిస్తే, ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఇండియాతో విలీనం చేయబడింది. ప్రస్తుతం ఆ సంస్థ తిరిగి తమ ఒరిజినల్ ఓనర్ అయిన టాటాల చేతికి తిరిగి చేరుకుంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్‌ను ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే కొనుగోళ్ల అండతో లాభాల్లోకి మళ్లాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు సూచీలపై ప్రభావం చూపాయి. ఐరోపా మార్కెట్లు మధ్యాహ్నం లాభాలతో ప్రారంభమయ్యాయి. మరోవైపు సిలికాన్ వ్యాలీ బ్యాంకును ఫస్ట్ సిటిజన్ బ్యాంకు కొనుగోలుచేయనుందన్న వార్తలు కూడా మార్కెట్‌కు ఊతమిచ్చింది. చివరికి సెన్సెక్స్ 126.76 పాయింట్లు లాభపడి 57,653.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40.65 పాయింట్లు లాభపడి 16,985.70 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, కోటాక్ మహీంద్రా



బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. విద్యుత్ సరఫరా, పంపిణీకి సంబంధించి ఎల్‌అండ్‌టికి రూ.2,500 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులు లభించాయి. దీంతో ఆరంభంలో షేరు భారీగా పెరిగింది. చివరికి లాభాల స్వీకరణతో షేరు విలువ రూ.15.25 నష్టపోయి రూ.2,150 వద్ద నిలిచింది.

# సగానికి పడిపోయిన ట్విట్టర్ విలువ

**వాషింగ్టన్, మార్చి 27:** టెస్లా అధినేత, ప్రపంచకుబేరుల్లో ఒకడైన ఎలాన్ మస్క్ ఐదు నెలల క్రితం సామాజిక మాధ్యమ వేదిక అయిన ట్విట్టర్‌లో మెజారిటీ వాటా కొనుగోలు చేశారు. నాడు ట్విట్టర్‌కు 44 బిలియన్ డాలర్లు అంటే రూ.3.6 లక్షల కోట్లు విలువ కట్టారు. ఒక్కో షేరుకు 54.20 డాలర్లు ఆఫర్ చేశారు. టెస్లా మాదిరే ట్విట్టర్ దశ తిరిగిపోతుందని కొందరు భావిస్తే, మస్క్ మనస్తత్వానికి ట్విట్టర్ తగదని కొందరు నిపుణులు నాడు అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్విట్టర్ కొనుగోలు చేసిన మొదటి రోజు నుంచే మస్క్ దాన్ని పూర్తి ప్రక్షాళనపై దృష్టిపెట్టారు. సగానికి పైగా ఉద్యోగులను గెంటేశారు. ఒక్కరితోనే రెండింతల పని చేయించుకోవడం మొదలుపెట్టారు. భారత్‌లో ఒకటి మినహా, మిగిలిన కార్యాలయాలను మూసివేశారు. మొత్తంగా నష్టాలను తగ్గించే చర్యలు తీసుకున్నారు. దీంతో కీలకమైన మానవ వనరులు కూడా దూరమయ్యాయి. ఐదు నెలలు తిరిగేసరికి ట్విట్టర్ విలువ ప్రస్తుతం 20 బిలియన్ డాలర్లు అని స్వయంగా ఎలాన్ మస్క్ ప్రకటించారంటే ఆసక్తి కలగకమానదు. అంటే నాడు మస్క్ చెల్లించిన దానితోపోలిస్తే సగానికిపైగా విలువ హరించుకుపోయింది. నిపుణుడైన సిఇఒను నియమించకుండా ట్విట్టర్ బాధ్యతలన్నీ తన నెత్తినే వేసుకుని, ఒంటెత్తు పోకడలు పోతున్న మస్క్‌కు మార్కెట్ సరైన సమాధానం చెప్పిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ట్విట్టర్ ప్రస్తుత విలువ 20 బిలియన్ డాలర్లు అంటూ ఉద్యోగులకు పంపిన మెయిల్‌లో మస్క్ పేర్కొన్నట్లు పేర్కొంది. స్టాక్ ఆప్షన్ కార్యక్రమాన్ని ప్రకటిస్తూ, సంస్థ విలువ గురించి మస్క్ ప్రస్తావించారు. మస్క్ ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న తర్వాత పెద్ద పెద్ద ప్రకటనదారులు దూరమయ్యారు. దీంతో సంస్థకు భారీ ఆదాయం రాకుండా గండిపడింది. కష్టమే అయినా, ట్విట్టర్‌ను 250 బిలియన్ డాలర్ల విలువకు తీసుకెళ్లే మార్గంలోనే ఉన్నట్లు మస్క్ ప్రకటించారు. అంటే ఇక్కడి నుంచి ట్విట్టర్ షేరు పది రెట్లకుపైగా పెరగాల్సి ఉంటుంది.




## వాణిజ్యం

## బ్యాంకులకు సుప్రీం ఝలక్

**న్యూఢిల్లీ, మార్చి 27:** బ్యాంకులు ఏదైనా ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించడానికి ముందు రుణగ్రహీతకు తన వాదనలు వినిపించే హక్కు ఉందని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ విషయంలో సహజ న్యాయ సూత్రాలను బ్యాంకులు తప్పక పాటించాలని, మోసానికి సంబంధించి ఇప్పటికే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా జారీ చేసిన మాస్టర్ సర్క్యులర్ చదవాలని ఈ సందర్భంగా పేర్కొంది. బ్యాంకులు ఎవరి ఖాతానైనా ఫ్రాడ్‌గా వర్గీకరించినట్లయితే, అది వారిపై క్రిమినల్ చర్యలకు దారితీస్తుందని, తద్వారా ఆ రుణగ్రహీత ఎక్కడా లోన్స్ పొందేందుకు వీలులేకుండా 'బ్లాక్‌లిస్ట్' కావడానికి దారితీస్తుందని కోర్టు పేర్కొంది. అందువల్ల రుణగ్రహీతలకు ప్రధాన



ఆదేశాల ప్రకారం విచారణ అవకాశం ఇవ్వాలని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. అయితే నమోదు చేయడానికి ముందు అవకాశం ఇవ్వవలసిన అవసరం లేదన్న కోర్టు అకౌంట్‌ను మోసపూరితమైనదిగా వర్గీకరించడానికి, ఏకపక్షంగా వ్యవహరించకుండా ఉండేందుకు బ్యాంకులు తమ నిర్ణయంపై సహేతుకమైన ఉత్తర్వులను తప్పనిసరిగా జారీచేయాలని తన తీర్పులో పేర్కొంది. బ్యాంకింగ్ రెగ్యులేటర్ ఆర్‌బిఐ దీనికి సంబంధించి 2016లో ఒక మాస్టర్ సర్క్యులర్ జారీచేసింది. ఉద్దేశపూర్వక ఎగవేతదారుల ఖాతాలను మోసపూరితమైనదిగా ఏకపక్షంగా వర్గీకరించడానికి బ్యాంకులను అనుమతించడంతో దీనిని వివిధ హైకోర్టుల్లో సవాలు చేశారు. అయితే 2021లో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పుపై సుప్రీంకు అప్పీలుకు వెళ్లగా తాజా చర్య వచ్చింది. బ్యాంకింగ్ రంగంలో మోసాలను గుర్తించేందుకు జారీచేసిన రిజర్వ్ బ్యాంకు సర్క్యులర్‌లోని క్లాజుల్లో సహజ న్యాయసూత్రాలు ఉండేలా చూడాలని తెలంగాణ హైకోర్టు ఆర్‌బిఐని ఆదేశించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.